జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 09, సెప్టెంబర్ 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## పవన్ విరాళం కోటి

- బాబుకు చెక్కు ఇచ్చిన పవన్





విజయవాడ,మహానాడు: వరద బాధితులకు ఇటీవల జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించిన రూ.1 కోటి విరాళం నేడు సీఎం చంద్రబాబు నాయుడుకి అందించారు. విజయవాడ కలెక్టరేట్‌లో సీఎం చంద్రబాబుని కలిసి రూ.1 కోటి చెక్కును పవన్ కళ్యాణ్ అందజేశారు.




## పల్లె పక్కలో 'షిర్డిసాయి' బాంబు

- పల్లెగుండె పగులుతోంది
- క్వార్ట్‌జైట్ గనుల పేలుళ్ల భయంతో బీతిల్లుతున్న ఓర్వకల్లు
- 2022లో 150 ఎకరాల లీజు తీసుకున్న షిర్డిసాయి ఎలక్ట్రికల్స్
- పేరుకు గ్రామానికి దూరంగా గనుల పేరుతో అనుమతి
- కానీ పల్లెజనం మధ్యలోనే షిర్డిసాయి గనుల బాంబు
- 200 మీటర్లలోపు తవ్వకాలకు ఎలా అనుమతిస్తారన్న జనం
- వ్యతిరేకిస్తున్న ఓర్లకల్లు గ్రామం
- జగన్ జమానాలో ఇచ్చిన లీజును ఎందుకు రద్దు చేయరు?
- పీసీబీ ప్రజాభిప్రాయసేకరణలో వెల్లువెత్తిన నిరసన
- మొక్కుబడిగా పీసీబీ ప్రజాభిప్రాయసేకరణ
- తవ్వకాలు అంగీకరించేది లేదంటూ రోడ్డెక్కిన మహిళలు
- గతంలో షిర్డిసాయి కంపెనీపై టీడీపీ నేతల ఆరోపణలు, ఫిర్యాదులూ
- కూటమి వస్తే చర్యలు తీసుకుంటామని టీడీపీ హామీ
- ఇప్పటికే షిర్డిసాయి కంపెనీ ఉల్లంఘనలపై కోర్టులో కేసు వేసిన సోమిరెడ్డి
- అధికారంలోకి వచ్చినా షిర్డిసాయికి ఇంకా 'రెడ్డి'కార్పెట్‌పై విస్మయం
- ఉల్లం'గనుల'పై ఉక్కుపాదం మోపరా?

(మార్తి సుబ్రహ్మణ్యం)


పర్యావరణ నిబంధనల ప్రకారం ఇళ్లకు 200 మీటర్లలోపు గనుల తవ్వకాలు అనుమతించ కూడదు. 33 శాతం పచ్చదం ఉండాలి. గని ప్రాంతం చుట్టూ రక్షణ కంచె వేసి, అక్కడ కాలుష్యం వ్యాప్తి చెందకుండా చెట్లు పెంచాలి. ఎందుకంటే దాని ప్రభావం అక్కడి ఇళ్లపై పడుతుంది కాబట్టి. ఇవన్నీ తవ్వకాలు జరిపే కంపెనీలు పాటించాల్సిన నిబంధన. అవి ఉంటేగానీ అనుమతులు ఇవ్వకూడదన్న ప్రభుత్వ నిబంధనలు!

కానీ ఆ కంపెనీకి ఇలాంటి నిబంధన లకు మినహాయింపు. కారణం ఆయన గత పాలకుడు జగనన్నకు ఆప్తుడు. కడప వైసీపీ ఎంపి అవినాష్‌రెడ్డికి వ్యాపార భాగస్వామి అని, గతంలో టీడీపీ చేసిన ఆరోపణ. ఇంకా ముసుగుతీసి మొహమాటం లేకుండా చెప్పాలంటే.. టీడీపీ ఆరోపణ ప్రకారం, ఆ కంపెనీ జగనన్న బినామీ. పేరుకే విశ్వేశ్వరెడ్డి. పెత్తనమంతా అవినాష్‌రెడ్డి అన్నది టీడీపీ సూత్రీకరణ. మరి అలాంటప్పుడు నిబంధనలు ఎలా అమలవుతాయి? మన పిచ్చికాకపోతే! సదరు కంపెనీ మన ఇంటి మనిషిదే కాబట్టి, జగనన్న సర్కారు దానికి 150 ఎకరాల భూమి లీజుగా ఇచ్చేసింది. అది ఎక్కడంటే... సరిగ్గా పల్లెజనం పక్కలో. పర్యావరణశాఖ

మిగతా.. 2లో

## వరద నష్టంపై కేంద్రానికి ప్రాథమిక నివేదిక

- తొలుత కేంద్రాన్ని రూ. 6,880 కోట్లు అడిగాం
- బుడమేరు గండ్లను విజయవంతంగా పూడ్చాం
- ప్రభుత్వ చర్యలపై ఆర్మీ ఇంజనీరింగ్ విభాగం ప్రశంసలు
- బుడమేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం
- నేటి నుంచి నష్ట గణన
- గత ప్రభుత్వం విధ్వంసాలు సృష్టించింది
- వారి పాపాలే నేటి శాపాలు
- విద్వేష చర్యలకు పాల్పడితే ప్రజా జీవితంలో, రాజకీయాల్లో ఉండకూడదు
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



విజయవాడ, మహానాడు: వినాయక చవితి రోజు ఓ చారిత్రక దినం. మనవారి పరితీరును ఆర్మీ ఇంజనీరింగ్ విభాగం కూడా ప్రశంసించింది. నాలుగు రోజులుగా మంత్రులు నిమ్మల రామానాయుడు, నారా లోకేష్ అక్కడే ఉండి.. ప్రత్యేకంగా దృష్టిసారించి బుడమేరు గండ్లను పూడ్చే పనిని పూర్తిచేయగలిగారు. దీనివల్ల నీరు రావడం ఆగింది. ఇన్‌ఫ్లో పూర్తిగా ఆగింది. గత ప్రభుత్వం విధ్వంసం సృష్టించింది. ఒక్క డ్రెయిన్ రిపేర్ చేయలేదు. ఒక్క ప్రాజెక్టులోనూ గేట్లను కూడా సరిగా నిర్వహించలేదు. వ్యవస్థలను నాశనం చేశారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకొనిపోయినా, రెండుసార్లు గుండ్లకమ్మ గేట్లు పోయినా, పులిచింతల గేట్లు పోయినా మెయింటెనెన్స్‌కు ఒక్క పైసా కూడా పెట్టలేదు. బుడమేరుకైతే అయిదు వర్క్‌లు మంజూరు చేస్తే వాటిని కూడా వదిలేశారు. మరోవైపు బుడమేరు మొత్తం ఎక్కడ చూసినా కబ్జాల మయమైంది. ఇష్టానుసారం ఇళ్ళను కట్టేశారు. ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయింది.

గతంలో భారత ప్రభుత్వం స్టార్మ్ వాటర్ డ్రెయిన్ కోసం ఇచ్చిన రూ. 500 కోట్లలో దాదాపు రూ. 100 కోట్లు ఖర్చుపెట్టాం. మిగిలిన డబ్బులున్నాయి. వాటిని ఖర్చు చేయకుండా నిర్లక్ష్యం చేశారు. అన్ని పాపాలూ కలిసి ఈరోజు ప్రజలకు శాపాలుగా మారాయి.

మిగతా.. 11లో

## కుట్ర కోణం ఉంటే ఎవరిని ఉపేక్షించం

- 66 వేల మందికి సరకులు పంపిణీ
- పారిశుధ్య పనులు 78 శాతం పూర్తి
- వరద ప్రాంతాల్లో కొన్ని చోట్ల ఇంకా నాలుగు అడుగుల నీరు : సీఎం చంద్రబాబు

విజయవాడ,మహానాడు: ప్రకాశం బ్యారేజ్ వద్ద బోట్లు ఎలా వచ్చాయో విచారణ చేస్తున్నామని, కుట్ర కోణం ఉంటే ఎవరిని ఉపేక్షించమని హెచ్చరించారు బుడమేరును ఐదేళ్లుగా అన్యాయంగా కబ్జా చేశారని, పులిచింతల, గుండ్లకమ్మ గేట్లను పట్టించుకోకపోవడంతో సమస్యలు వచ్చాయని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద

మిగతా.. 2లో



ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై గవర్నర్ సంతృప్తి

12లో




వరద బాధిత ప్రాంతాల్లో వ్యాధులపై నేటి నుండి ఇంటింటి సర్వే

12లో



ఛీఛీ - జగన్!

9లో




ఆపన్నులకు దాతల అండ

7లో

## జర్నలిజం కూడా వ్యవస్థల్లో ఒక భాగమే

- వృత్తిపరమైన గౌరవాన్ని మనకు మనమే పెంచుకోవాలి
- కొంతమంది జర్నలిస్టు పదం అర్థాన్నే మార్చేస్తున్నారు
- అలాంటి వారిని నియంత్రించే బాధ్యత మీపైనే ఉంది
- భాష విషయంలోనూ కొన్ని పత్రికలు గీత దాటుతున్నాయి
- రవీంద్ర భారతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మహానాడు: జర్నలిస్టులు సమాజానికి చికిత్స చేసే డాక్టర్లు.వారి సంక్షేమం కోరుతూ ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆనాడు వైఎస్ఆర్ నిర్ణయం తీసుకున్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి ఎలాంటి శషభిషలు లేవు. మీ సమస్యకు మా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిస్తోంది.

వృత్తిపరమైన గౌరవాన్ని ఎవరూ పెంచరు.. అది మనకు మనమే పెంచుకోవాలి. ప్రజాభిప్రాయం, జర్నలిస్టుల సూచనలతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. వ్యవస్థలపై నమ్మకం పెంచాలన్నదే మా ప్రభుత్వ విధానం. జర్నలిజం కూడా వ్యవస్థల్లో

మిగతా.. 2లో





## విజయవాడపై వైసీపీ కుట్ర?

- ప్రకాశం బ్యారేజీని ఢీ కొట్టిన మూడు భారీ ఇనుప పడవలు
- బ్యారేజీకి స్వల్పంగా పగుళ్లు, అందులో ఒకటి ఇరుక్కుపోయిన పడవ
- భీతిల్లుతున్న బెజవాడ
- బెజవాడను ముంచేయడమే లక్ష్యమా?
- అవి ఎమ్మెల్సీ తలశిల, నందిగం అనుచరులవేనా?
- వైసీపీ రంగులతో బ్యారేజీని ఢీకొట్టిన ఆ బోట్లు
- అవి ఇసుక మోసుకువచ్చే భారీపడవలు
- ఆ మూడిటికి అనుతులే లేవు
- పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు
- కూటమి కష్టాన్ని నీరుగార్చే కుట్ర



(సుబ్బు)

నిండా మునిగిన బె'జల'వాడ జనజీవ నాన్ని మళ్లీ గాడిలోకి పెట్టేందుకు వృద్ధాప్యం కూడా లెక్కచేయకుండా, సీఎం చంద్రబాబునాయుడు నవ యువకుడిలా సహాయ కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా నీళ్లలోకి దిగితే.. వైసీపీ మాత్రం బెజవాడ జనాలపై కుట్రకు ఊపిరిపోసిన ఘటనవెలుగుచూడటం కలకలం సృష్టిస్తోంది. తమను మళ్లీ నీటముంచేందుకు వైసీపీ కుట్ర తెలిసిన బెజవాడ జనం ఆగ్రహంతో రగిలి పోతున్నారు.

గత ఎనిమిది రోజుల నుంచి బె'జల'వాడ జనం నీళ్లలోనే

మిగతా.. 2లో

## 'సామాజిక బాధ్యత'ను చట్టబద్ధం చేయాలి

(భోగాది వేంకట రాయుడు)

మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించినంత వరకు .... 'సమాజం 'అంటే ....ప్రస్తుతం ఉన్న 26 జిల్లాల్లో నివసిస్తున్న జనం. వారు- తమ పనులు తాము చేసుకుంటూ ...బతికినంత కాలం సుఖంగా జీవనం గడపడానికి చేయగలిగినదంతా చేయడమే ప్రభుత్వ బాధ్యత . అందుకే , ఐదేళ్ళ కోసారి వారు ప్రభుత్వ నిర్వాహకులను ఎంపిక చేసుకునేది .

వారికి తగిన ఉపాధి వనరులు కల్పించాలి .వారికి తగిన ఆవాసాలు కల్పించాలి . వారి భూముల్లో అనువైన పంటలు పండించుకోడానికి తగిన వసతులు కల్పించాలి . వారి ఉత్పత్తులు అన్యాక్రాంతం కాకుండా రక్షణ కల్పించాలి . వారి పొలాలకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయించాలి . వారికి అత్యంత విశ్వసనీయమైన వైద్యసేవలు అందుబాటులో ఉండే విధమైన చర్యలు తీసుకోవాలి . వారి గ్రామాలు .....పట్టణాల మధ్య రాకపోకలకు అనువైన రహదారులు ఏర్పాటు చేయాలి . రవాణా సదుపాయాలు వారికి అందుబాటు లో వుండాలి . వారి పిల్లలకు అత్యుత్తమ విద్యావ్యవస్థలను అందుబాటులో ఉంచాలి .



ఇవన్నీ "ప్రభుత్వం" చేయాలి . ఇదే.....ప్రభుత్వ సామాజిక బాధ్యత . ఇందుకోసమే " ప్రభుత్వం" అనే అదృశ్య వ్యవస్థ ఉండేది.దాని పేరు మీద అధికారం చెలాయించేవారిని ఎన్ను్నుకునేది.

మరి, ఈ "సామాజిక" బాధ్యతను ప్రభుత్వం నిర్వర్తించ గలుగుతుందా? చేయలేకపోతే చేయించగల ప్రత్యామ్నాయం పై దృష్టి పెట్టడం ప్రభుత్వ బాధ్యత.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటినా, ప్రజల (సమాజ) సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అనేది చేయవలసినంతగా చేయలేకపోతోంది.

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 09, సెప్టెంబర్ 2024

# కుట్ర కోణం ఉంటే ఎవరిని ఉపేక్షించం

(మొదటిపేజీ తరువాయి..)

మళ్లీ ప్రవాహం పెరుగుతుందని, విజయవాడలో వర్షాలు పడటంతో వరద పరిస్థితి విషమించిందన్నారు.

వరద ప్రాంతాల్లో కొన్ని చోట్ల ఇంకా నాలుగు అడుగుల నీరు ఉన్నట్లు తెలిపారు. బుడమేరు కు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ, కేంద్రం నుంచి రూ.6,880 కోట్లు సహాయం కోరినట్టు చెప్పారు.

వరద బాధితుల కోసం నిత్యావసరాలు, ఆహారం, మంచినీరు అందిస్తున్నామని, 66 వేల మందికి సరకులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.ఈ ప్రాంతాల్లో పారిశుధ్య పనులు 78 శాతం పూర్తయ్యాయని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో మాత్రం విద్యుత్ ఇవ్వడం లేదన్నారు. క్యాంపులు, హోటళ్లు, కమ్యూనిటీ హాళ్లలో తాత్కాలికంగా బాధితులను ఆశ్రయిస్తామని, ఉపాధి అవకాశాల కోసం కొన్ని కంపెనీలతో చర్చిస్తున్నామని చెప్పారు.ఖ

# జర్నలిజం కూడా వ్యవస్థల్లో ఒక భాగమే

(మొదటిపేజీ తరువాయి..)

ఒక భాగమే.

ఆనాడు రాజాకీయ పార్టీలు సిద్ధాంత భావజాల వ్యాప్తి కోసమే పత్రికలు ఏర్పాటు చేసుకునేవి. కానీ ఈరోజుల్లో ఉన్మాద ధోరణితో వ్యవహరించే పరిస్థితులు దాపురించాయి. కొందరు



చేసే పనులతో జర్నలిస్టులందరికీ చెడ్డపేరు వస్తోంది. కొంతమంది జర్నలిస్టు పదం అర్ధాన్నే మార్చేస్తున్నారు. అలాంటి వారిని నియంత్రించే బాధ్యత మీపైనే ఉంది. నిజమైన జర్నలిస్టులకు ఎలాంటి నష్టం జరగకుండా చూసుకునే బాధ్యత మా ప్రభుత్వానిది.

భాష విషయంలోనూ కొన్ని పత్రికలు గీత దాటుతున్నాయి. ముఖ్యమంత్రి హోదానూ అవమానపరిచేలా వ్యవహరిస్తున్నారు. కేవలం రాజకీయ పార్టీల యజమానులను రక్షించేందుకే వారు ప్రాధాన్యతనిస్తున్నారు. అలాంటి వారిపై తీసుకునే చర్యలను నిజమైన జర్నలిస్టులు ఆపాదించుకోవద్దు. నిజమైన జర్నలిస్టులను కాపాడుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉంది.

ఆరోగ్య భద్రత కార్డులు, అక్రిడేషన్ ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం మీడియా అకాడమీ కొత్త విధి విధానాలు తయారు చేయాలని ఆదేశిస్తున్నా. వాటికి కేబినెట్ ఆమోదం తెలిపే బాధ్యత మేం తీసుకుంటాం. తెలంగాణకు టూరిజం, ఎనర్జీ, స్పోర్ట్స్ పాలసీలు లేవు. గత పదేళ్లుగా తెలంగాణకు అసలు పాలసీలే లేవు. మేం మీలో ఒకరమే... మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత మాదే.

మీడియా అకాడమీకి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నుంచి రూ.10కోట్లు ఇస్తున్నా. ఇళ్ల స్థలాల విషయంలో ఎవరూ ఆందోళన చెందొద్దు. అర్హులైన వారిని ఫ్యూచర్ సిటీలో భాగస్వాములను చేస్తాం. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో మనందరం భాగస్వాములమవుదాం.

# 'సామాజిక బాధ్యత'ను చట్టబద్ధం చేయాలి

(మొదటిపేజీ తరువాయి..)



భోగాది వేంకట రాయుడు

ఇంకో దెబ్బై ఏళ్లు గడిచినా , చేయలేదు .

ఎందుకని అంటే ఇన్ని వనరులు ప్రభుత్వం వద్ద ఉండవు.

అసలు "సామాజిక బాధ్యత "అనేది ప్రభుత్వానిది మాత్రమే కాదు .

ఈ సమాజమే పెట్టుబడిగా ...'చట్టబద్ధమైన ఆదాయం' కలిగిన ప్రతి పౌరుడుకీ ఈ "సామాజిక బాధ్యత" ఉంది .

గ్రామ స్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు గల ప్రజాప్రతినిధులకు, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికీ, ప్రతి వ్యాపార... పారిశ్రామిక సంస్థకు, ఆదాయపన్ను చెల్లించే ప్రతి ఒక్కరికీ ఈ సామాజిక బాధ్యత ఉన్నదనే భావనను, సమాజం లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వ నిర్వాహకులపై ఉంది.

ఇప్పుడు విజయవాడ కు వరదలు వచ్చాయి. ఇళ్ళు వాకిళ్ళు మునిగిపోయాయి . తింటానికే కాదు , బాత్ రూమ్ కి వెళ్ళడానికి కూడా జనానికి దిక్కులేక హాహాకారాలు చేస్తున్నారు . ఆ దృశ్యాలు టీవీల్లో చూడలేకపోతున్నాం .ఆ వార్తలు పత్రికల్లో చదవలేక పోతున్నాం .

తెలుగువారి అదృష్టం కొద్దీ , ఇప్పుడు ముఖ్యమంత్రి పదవి లో ఉన్న నారా చంద్రబాబు నాయుడు, తన "సామాజిక బాధ్యత"గా క్షణాల్లో రంగం లోకి దిగారు . బెజవాడ రోడ్లపై అర్ధరాత్రుళ్ళు కూడా తిరిగారు.పునరావాస పనులను ప్రత్యక్షం గా పరిశీలించారు . సమీక్షించారు . బాధితులతో మాట్లాడారు . వరద లేని జిల్లాల నుంచి మనుషులను ,వనరులను భారీ స్థాయిలో సమీకరించారు. ఆయన్ను చూసి , మంత్రులూ రంగం లోకి దిగారు. అధికారులూ కొంచెం వళ్ళు వంచారు . ముఖ్యమంత్రి తీసుకున్న చర్యల వల్ల , బాధితులు నేడో ....రేపో సొంత ఇళ్లకు వెడతారు .

"శభాష్! చంద్రబాబు ..!!" అని తెలుగు సమాజం ఎలుగెత్తి కీర్తించింది .

చంద్రబాబు సరే ! తెలుగు సమాజమే పెట్టుబడిగా చేసుకుని లక్షలు , లక్షల కోట్లు సంపాదించిన ...., సంపాదిస్తున్న వారి "సామాజిక బాధ్యత " పరిస్థితి ఏమిటి ? వ్యాపార , పారిశ్రామిక వర్గాల పరిస్థితి ఏమిటి ? వంటికి చమట పట్టకుండా ...నెల నెలా జీతాల రూపం లో వేలు , లక్షలు ఆర్జిస్తున్న వారి పరిస్థితి ఏమిటి ? ప్రజా ప్రతినిధుల పరిస్థితి ఏమిటి ? వీరందరికీ మార్కెట్ – తెలుగు సమాజమే కదా !

ఆపదలు , వరదలు ,ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ...పక్కవారు ఏమనుకుంటారో అన్న గిల్టీ ఫీలింగ్స్ తో కోటో... అరకోటో.... పావుకోటో విదిలించి , దానికి సరిపడా ఫ్రీ పబ్లిసిటీ సంపాదిస్తే బీ వారి "సామాజిక బాధ్యత " తీరినట్టేనా ?

కాదు .

సోషల్ సెక్యూరిటీ కౌన్సిల్" ఏర్పాటు చేయాలి!

రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షులుగా , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సభ్య కార్యదర్శి/చీఫ్ ఎగ్జిక్యూటివ్ గా " సోషల్ సెక్యూరిటీ కౌన్సిల్ " ను చట్టబద్ధం గా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఇన్ కమ్ టాక్స్ చీఫ్ కమిషనర్ , జీ ఎస్ టీ చీఫ్ కమిషనర్ , పంచాయతీ రాజ్ , మున్సిపల్ , విద్యా , వైద్య –ఆరోగ్య ,రోడ్లు , రోడ్లు – భవనాల శాఖ ,ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శులు సభ్యులుగా ఈ కౌన్సిల్ ఏర్పాటు కావాలి.

రాష్టం లో ఆదాయపన్ను చెల్లించే ప్రతి సంస్థ , ప్రతి వ్యక్తి కూడా నెల నెలా ఈ కౌన్సిల్ కు ప్రభుత్వం నిర్ణయించిన శాతం మొత్తాన్ని ఈ సంస్థకు చెల్లించే విధంగా నిబంధనలు రూపొందించాలి . ఈ సంస్థ జారీ చేసే ఎన్ ఓ సీ ఆధారంగానే ఆయా వ్యక్తుల , సంస్థల ఆదాయపన్ను , జీ ఎస్ టీ క్లెయిమ్స్ ను క్లియర్ చేసే విధంగా నిబంధనలు రూపొందించాలి .

ఉదాహరణకు , ప్రజాప్రతినిధులు (ఏ కేటగిరీ అయినా) ,సినిమా పరిశ్రమకు చెందిన వారు ....తమ చట్టబద్ధ సంపాదనలో 5 శాతం , పారిశ్రామిక వేత్తలు తమ లాభాలలో 4 శాతం, వ్యాపారులు 3శాతం , సేవల వ్యాపారులు ,ప్రభుత్వ గెజిటెడ్ ఉద్యోగులు 2 శాతం ,నాన్ గెజిటెడ్ .... లక్ష లోపు జీతాల వారు 1 శాతం ఈ "సోషల్ సెక్యూరిటీ కౌన్సిల్ " కు చెల్లించే విధంగా నిబంధనలు రూపొందించాలి .

విపత్తులు , ప్రకృతి వైపరీత్యాల సమయాల్లోనే గాక బీ సమాజానికి అవసరమైన ప్రతి రంగం మెరుగుదలకూ ....ఏడాది పొడవునా ఈ నిధులు వాడవచ్చు .

గ్రామాలలో మంచి రోడ్లు వేయడానికి , గ్రామాల మధ్య రోడ్లు వేయడానికి , విద్యుత్ సరఫరా మెరుగుదల చర్యలకు , మురుగు కాలువల్లో గుర్రపు డెక్క కు తొలగింపుకు , అన్నా క్యాంటీన్ లను ఏడాది పొడవునా నిరంతరాయంగా నిర్వహించడానికి , అన్ని స్థాయిలలో విద్యా వసతుల పెంపుదలకు , వైద్య – ఆరోగ్య వసతుల మెరుగుదలకు, వీరందరి సేవలకు అవసరమైన భవనాలు, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు .... "సోషల్ సెక్యూరిటీ కౌన్సిల్ "కు జమయ్యే నిధుల నుంచి పారదర్శకం గా నిధులు కేటాయించవచ్చు .

ఈ సామాజిక వసతులు మెరుగు పడితే జనం కూడా నిశ్చింతగా , గౌరవం గా , తృప్తిగా జీవనం సాగిస్తారు .

దీని అవసరం ఏమిటి ?

సమాజం లో ప్రజలకు కనీసావసరాలు కల్పించగల ఆర్థిక వనరులు ప్రభుత్వం వద్ద ఉండవు. దానికి జన్మతః ఉండే అవలక్షణాలు సరిదిద్దగలిగినవి కావు. ప్రభుత్వానికి నెల వారి పన్నుల రూపం లో వచ్చే రాబడి ఉద్యోగుల, పింఛనుదారుల జీతభత్యాలకు, పాత అప్పుల వడ్డీలకు సరిపోతుంది . పావలా బేడా మిగిలితే ...., ప్రభుత్వ వ్యవస్థల నిర్వహణకు సరిపోతుంది. ఇక, దేనికీ ప్రభుత్వం వద్ద నిధులు ఉండవనేది బహిరంగ రహస్యమే . అప్పులకు బయలు దేరాలి.

"సోషల్ సెక్యూరిటీ కౌన్సిల్ " ను చట్టబద్ధం గా ఏర్పాటు చేస్తే ....

ప్రకృతి విపత్తుల సమయం లోనే గాక బీ ఏడాది పొడవునా ప్రణాళికాబద్ధమైన వసతుల మెరుగుదల చేయవచ్చు .

సామాజికా బాధ్యత భావాన్ని ప్రతి ఒక్కరిలో ప్రోది చేయవచ్చు .

ప్రణాళికా బద్ధమైన వసతుల మెరుగుదల వల్ల ,వరదలు రావు . వర్షాలు వచ్చినా నీరు ఇళ్లల్లోకి జొరబడదు .

గ్రామాలలో కూడా ప్రభుత్వసాయం కొరకు ఎదురు చూపులు ఉండవు .

గ్రామాలలో ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడడం వల్ల ...."అమ్మ ఒడి...నాన్న బుడ్డి..."వంటి చిల్లర పథకాలకు ప్రభుత్వ నిధులు వృధా కావు .

తెలుగు సమాజం సగౌరవంగా తలెత్తుకుని,ఆరోగ్యంగా జీవనం సాగిస్తుంది . పిల్లలకు మంచి , నాణ్యమైన చదువులకు అవకాశం కలుగుతుంది .

సమాజం లో ఆవారాగాళ్ళ సంఖ్య బాగా తగ్గిపోతుంది . నిజానికి ఇదేమీ కొత్త ఆలోచన కాదు . 2013 లోనే మన్మోహన్ సింగ్ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం "కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ "(సీ ఎస్ ఆర్)చట్టం తీసుకొచ్చింది . అంటే కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతగా విరాళాలు ఇవ్వడానికి ....వాటిని మోటివేట్ చేసే ప్రయత్నం అన్న మాట . ఈ ఆలోచనను వ్యవస్థీకరణ చేసి,ఆదాయ పన్ను చెల్లింపు వర్గాలకు దీనిని అనుసంధానించడమే ఇప్పుడు చెయ్యాల్సిన పని . ఆదాయపు పన్ను చెల్లింపు వర్గాలను సామాజిక బాధ్యత వైపు మళ్లించి , వారి విరాళాలతో సమాజం లో మొత్తం మౌలిక సదుపాయాల కల్పన/ మెరుగుదలకు నడుం బిగించక పోతేబీ ఎన్ని సంవత్సరాలైనా ... మన సమాజ జీవన స్థితిగతులు ఇలాగే....విషాద సంగీతం ఆలపించుకుంటూ ఉంటాయి.

చేస్తే ....చంద్రబాబే చేయాలి ...!

"సామాజిక బాధ్యత " ను ఒక చట్టబద్ధమైన వ్యాపకం గా చేయడానికి చంద్రబాబే పూనుకోవాలి. సమాజం కష్ట సుఖాలపట్ల తగిన రీతిలో స్పందించే తత్వం ఆయన స్వంతం . ఒక ముక్కలో చెప్పాలంటే – పేటెంట్ హోల్డర్.

రాష్ట్రానికి మేలుచేసే చిరస్మరణీయ మైన అపూర్వ అవకాశం ఆయనకు 73 ఏళ్ల వయసులో లభించింది . అయినప్పటికీ 37 ఏళ్లవారు సైతం పని లో ఆయనతో పోటీ పడలేరు అనేది వేరే విషయం. రాజకీయాసురుల విషకౌగిలి నుంచి రాష్ట్రాన్ని , ప్రజలను విముక్తి చేసిన నేతగా కీర్తి గడించిన చంద్రబాబు , "సోషల్ సెక్యూరిటీ " కి పటిష్టమైన , లూప్ హోల్స్ లేని పకడ్బందీ చట్ట బద్ధత కల్పించి, దేశం లోనూ, రాష్ట్రం లోనూ చిరస్థాయిగా నిలిచిపోవాలి అనేది సామాజిక కార్యకర్తల భావన .

ఇందుకోసం, ఈ కౌన్సిల్ ఏర్పాటుకు సంబంధించిన సాధ్యాసాధ్యాలపై పౌర సమాజం లో విస్తృతమైన చర్చలు జరగాలి . అన్ని రాజకీయ పక్షాల నేతలతో ప్రభుత్వ బాధ్యులు సమావేశాలు నిర్వహించాలి. ఆదాయపన్ను చెల్లింపుదారులతో సెమినార్లు నిర్వహించాలి. పౌరులనుంచి అభిప్రాయాలు ఆహ్వానించాలి. ఈ మొత్తం కసరత్తు అంతా చేయడానికి మంత్రుల ఉపసంఘం ఒకటి ఏర్పాటు కావాలి. వీటిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి పెట్టాలి.

"సోషల్ సెక్యూరిటీ కౌన్సిల్ "ను ఎంత పకడ్బందీగా రూపొందించి, మొత్తం సమాజానికి ఏ విధం గా ఉపయోగపడాలి అనే ఆలోచనకు సమయం కేటాయిస్తే ఆయన జన్మ ధన్యం అవుతుంది . ఆయనను తన అల్లుడిగా చేసుకున్న ఎన్ టీ రామారావు ఆత్మ సంతోషిస్తుంది . తెలుగు సమాజం ఎప్పటికీ ఆయనకు రుణపడి ఉంటుంది.

# పల్లె పక్కలో 'షిర్డిసాయి' బాంబు

(మొదటిపేజీ తరువాయి..)

గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేస్తే, ఇక రేపో మాపో ఒక ఫైన్ మార్నింగ్ పేలుళ్లు షురువవుతాయి. తర్వాత పల్లె గుండె పగులుతుంది. అందుకే జనం తిరగబడ్డారు. మా పక్కలో బాంబులు పేలుస్తారా? అని, ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన పీసీబీ అధికారులను నిలదీశారు.

మరిప్పుడు కూటమి సర్కారు ఏం చేస్తుంది? గతంలో ఇచ్చిన మాట ప్రకారం, జగనన్న సర్కారు ఇచ్చిన లీజు రద్దు చేస్తుందా? లేదా ప్రజావ్యరేకతను పక్కనబెట్టి, పాత పాలకుల మాదిరిగానే ఆ 'షిర్డిసాయి'కి దణ్ణం పెడుతుందా? అన్నదే ఇప్పుడు ఆ పల్లెజనం ఉత్కంఠ. ఎందుకంటే అది ది గ్రేట్ బిజినెస్‌మెన్, జగనన్నకు దేవుడిచ్చిన తమ్ముడు విశ్వేశ్వరరెడ్డికి చెందిన, షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కాబట్టి. అందుకే పల్లెజనంలో ఇలాంటి అనుమానాలు!

కర్నూలు జిల్లా ఓర్వకల్లు గ్రామం ఇప్పుడు నివురుగప్పిన నిప్పులా ఉంది. పల్లెజనం గుండెలు ఏ క్షణమైనా పగిలిపోయే ప్రమాదం కనిపిస్తోంది. కారణ ం వైసీపీ అధినేత జగన్–కడప ఎంపి అవినాష్‌రెడ్డి జమిలిగా ప్రేమించే, షిర్డిసాయి ఎలక్ట్రికల్ కంపెనీ ఆ గ్రామంలో క్వార్ట్‌జైట్ గనుల తవ్వకాలకు





సిద్ధమవడటమే.

నిజానికి జగన్ సర్కారు షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీకి 2022లో 150 ఎకరాల లీజును కేటాయించింది. తవ్వకాలకు అవసరమైన క్వార్ట్‌జైట్ గనుల భూములను, వైసీపీ సర్కారు ఆ కంపెనీకి లీజుకు ఇచ్చింది. ఆ సందర్భంలో.. తాము గ్రామానికి దూరంగా తవ్వకాలు చేసుకుంటామని, గనులు కూడా అక్కడే ఉన్నాయంటూ పర్యావరణ ప్రభావ మదింపు నివేదికలో అందమైన అబద్ధాన్ని లిఖితపూర్వకంగా షిర్డిసాయి కంపెనీ రాసిచ్చింది. వారయు కాలుష్యం సున్నా స్థాయిలోనే ఉంటుందని, సదరు రాసిచ్చిన మరో అందమైన అబద్ధం.

కానీ అది దేవతావస్త్రాల కథేనని, ఇప్పుడు ఓర్వకల్లు గ్రామస్తుల ఆందోళనతో బయట ప్రపంచానికి వెలుగు చూసింది. నిజానికి పర్యావరణ నిబంధనల ప్రకారం ఇళ్లకు 200 మీటర్లలోపు గనుల తవ్వకాలు అనుమతించకూడదు. కానీ షిర్డిసాయి కంపెనీ తవ్వకాలు జరిపే ప్రాంతానికి 200 మీటర్లలోపే తమ ఇళ్లు ఉన్నాయని, పల్లెజనం అధికారులకు ఫిర్యాదు చేసింది. షిర్డిసాయి కంపెనీకి తవ్వకాలకు అనుమతి ఇస్తే, తమ ఇళ్లు నాశనమవుతాయని పల్లెజనం ఘొల్లుమంటోంది.

'మాగుండెల్లో బాంబులు పెడుతున్న షిర్డిసాయి కంపెనీకి ఎలా అనుమతిస్తార'ంటూ ఓర్వకల్లు గ్రామంలో, ప్రజాభిప్రాయసేకరణకు వచ్చిన కాలుష్యనియంత్రణ మండలి అధికారులపై గళమెత్తింది. షిర్డిసాయి ఎలక్ట్రికల్స్‌కు ఇచ్చిన అనుమతులపై ఉవ్వెత్తున నిరసన ఎగసిపడుతున్నా, వారి గోసను పట్టించుకోని పీసీబీ గణం, కేవలం 2 గంటల్లోనే అభిప్రాయ సేకరణ తంతును ముగించడం బట్టి.. పీసీబీ పెద్దలు కూడా 'కంట్రోల్ బ్లాస్టింగ్' ముసుగులో.. షిర్డిసాయికి భక్తితో ప్రణమిల్లుతోందన్న అనుమానాలు పల్లెజనంలో తొంగిచూస్తున్నాయి.

సహజంగా మైనింగ్ చేసే ఏ కంపెనీ అయినా.. ఇలాంటి వ్యతిరేకత వస్తుందన్న ముందుచూపుతో, 'కంట్రోల్ బ్లాస్టింగ్' నిర్వహిస్తామని పీసీబీకి చెబుతుంటుంది. తర్వాత దానిని ఎవరూ పట్టించుకోరు. దాని గురించి పీసీబీకి పట్టదు. 'ఎవరి వ్యాపారం వారికి సాగిపోతు'ంటుంది. జగనన్నకు మేళ్లు చేసిన షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ కూడా సరిగ్గా అదే పనిచేసిందని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు.

నిజానికి షిర్డిసాయి కంపెనీ జరపతలపెట్టిన తవ్వకాలకు సమీపంలోనే.. 50 హెక్టార్ల వరకూ పంటభూములున్నందున, తవ్వకాలు జరిపితే అవి నాశనమవుతాయన్నది రైతుల ఆందోళన. భూమిపై ఆధారపడి బతికే త మ నోటికాడ కూడును దూరం చేసే అధికారం షిర్డిసాయి కంపెనీకి ఎవరిచ్చారన్నది రైతన్నలు సంధిస్తున్న ప్రశ్న.



గతానుభవాలు గుర్తించని సర్కార్

గతంలో ఇదేవిధంగా నివాస ప్రాంతాలు, పంటపొలాల్లో తవ్వకాలకు అనుమతులు ఇచ్చిన సందర్భంలో, జరిగిన విషాదాలను పాలకులు మర్చిపోవడమే ఆశ్చర్యం. గుట్టపాడులో ఇలాగే బ్లాస్టింగ్ నిర్వహించినప్పుడు, భారీ సంఖ్యలో ఇళ్లు దెబ్బతిన్నాయి. గతంలో ఇదేమాదిరి షాద్‌నగర్ మండలంలోని ఒక కంపెనీ నుంచి వెలువడిన వాయు కాలుష్యం కారణంగా, సిలికోసిస్ వ్యాధిలో చాలామంది మృతి చెందిన విషాదాన్ని గుర్తించకుండానే.. నాటి జగనన్న సర్కారు ఓర్వకల్లు గ్రామంలో, తన మేలు కోరే షిర్డిసాయి ఎలక్ట్రికల్స్‌కు 150 ఎకరాలను తవ్వకాలకు లీజు ఇవ్వడం దారుణం. ఇంకో విచిత్రమేమిటంటే.. జగనన్న సర్కారు షిర్డిసాయి కంపెనీ తవ్వకాలకు అనుమతించిన 200 మీటర్లలోపే, ఆయన పేరుతో నిర్మించిన జగనన్న కాలనీలు ఉండటం!

సిలికోసిస్‌తో మృత్యువు ఒడిలోకి..

సహజంగా ఇలాంటి కంపెనీలు జరిగే తవ్వకాలు, ఇతర మైనింగ్ ప్రాంతాల్లో జరిగే తవ్వకాల సమీప ప్రాంతాల్లో నివసించే జనాలను.. సిలికోసిస్ వ్యాధి మింగేస్తుంటుంది. ఆ బ్లాస్టింగ్, కంపెనీ నుంచి వెలవడే కాలుష్యం పీల్చిన జనం, త్వరగా మృత్యువు ఒడిలో ఒరిగిపోతారు. ఇది ఒక్క ఓర్వకల్లుకు మాత్రమే పరిమితమైన విషాదం కాదు. ఎక్కడైనా జరిగిదే ఇదే. ఇక షిర్డిసాయిపై కొరడా ఝుళిపించాల్సింది కూటమి సర్కారే!

ఈ నేపథ్యంలో కూటమి సర్కారు.. షిర్డిసాయి ఎలక్ట్రికల్స్‌కు క్వార్ట్‌జైట్ గనుల తవ్వకాలపె,ట్ల ఏవిధంగా స్పందిస్తుందోనన్న ఆసక్తి సర్వత్రా వ్యక్తమవుతోంది. నిజానికి ఈ కంపెనీ జగన్–అవినాష్‌రెడ్డి బినామీ అని, నిబంధనలకు విరుద్ధంగా వేల కోట్ల రూపాయల ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలు జరిపారంటూ.. అప్పట్లో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి పట్టాభి విరుచుకుపడ్డారు.

ఐదేళ్ల ముందు షిర్డిసాయి కంపెనీ టర్నోవర్, ఇప్పటి టర్నోవర్ల డాక్యుమెంట్లను బయటపెట్టారు. ఆ కంపెనీకి అక్రమంగా భూములు కేటాయించారని, వాటిని రద్దు చేయాలని ఎలుగెత్తారు. అసలు ఎన్నికల ముందు వరకూ షిర్డిసాయి కంపెనీ అక్రమాలపై టీడీపీ పెద్ద యుద్ధమే చేసింది. మాజీమంత్రి సోమిరెడ్డి అయితే.. షిర్డిసాయి కంపెనీ అక్రమాలపై, కోర్టులో వేసిన కేసు ప్రస్తుతం విచారణలో ఉండటం ప్రస్తావనార్హం.

ఇప్పుడు షిర్డిసాయి కంపెనీని అమితంగా ప్రేమించి, దానికి చేతికి ఎముక లేకుండా వేల కోట్ల మేళ్లు చేసిన జగన్ సర్కారు కూలిపోయి, కూటమి సర్కారే అధికారంలోకి వచ్చింది. అయినా ఓర్వకల్లులో ప్రజాభిప్రాయసేకరణ చేసిన పీసీబీ అధికారులు.. కేవలం రెండు గంటల్లో ఆ తంతును ముగించడంతో, 'షిర్డిసాయి కంపెనీ లౌక్యం'పై సహజంగానే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో గతంలో ఇచ్చిన హామీ ప్రకారం.. షిర్డిసాయి కంపెనీకి ఇచ్చిన 150 ఎకరాల లీజును కూటమి సర్కరు రద్దు చేస్తుందా? లేదా? అన్న ఉత్కంఠ నెలకొంది.

# 8వ రోజూ ముంపు ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటన

- **జక్కంపూడి కాలనీలో ఇళ్ల వద్దకు వెళ్లి బాధితులతో మాట్లాడిన సీఎం**

అమరావతి,మహానాడు:

విజయవాడలోని వరద బాధిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 8వ రోజు కూడా పర్యటించారు. విజయవాడ కలెక్టర్ కార్యాలయం నుంచి బయలు దేరిన సిఎం ముందుగా ప్రకాశం బ్యారేజ్ వద్దకు వెళ్లారు. పడవలు ఢీ కొనడం వల్ల దెబ్బతిన్న బ్యారేజ్‌కు జరుగుతున్న మరమ్మతులను పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులు, నిపుణులతో మాట్లాడి కౌంటర్ వెయిట్ ఏర్పాటు గురించి తెలుసుకున్నారు. అనంతరం కుమ్మరిపాలెం జంక్షన్, సితార సర్కిల్, చిట్టినగర్, మిల్క్ ప్రాజెక్టు మీదుగా జక్కంపూడి వెళ్లారు. ఆయా ప్రాంతాలలో జరుగుతున్న పారిశుధ్య పనులను చంద్రబాబు పరిశీలించారు. కుమ్మరిపాలెం సెంటర్ లో ఫైర్ ఇంజన్ల ద్వారా రోడ్లు క్లీన్ చేయడాన్ని పరిశీలించారు.

అక్కడి నుంచి జక్కంపూడి కాలనీకి వెళ్లారు. జక్కంపూడి కాలనీ లోపలికి కారులో వెళ్లే అవకాశం లేకపోవడంతో ప్రొక్లెయినర్ ఎక్కి కాలనీలో పర్యటించారు. ఈ ప్రాంతంలో ఇప్పటికీ మోకాలు లోతు నీళ్లు ఉన్నాయి. ప్రొక్లెయినర్ మీదనే



ఇళ్ల వద్దకు వెళ్లిన సిఎం బాధిత ప్రజలతో మాట్లాడారు. వారి బాధలు విని ధైర్యం చెప్పారు. ఆహారం అందుతున్న విషయంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మహిళలు తమ సమస్యలు చెప్పుకున్నారు. తాము సర్వం కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. బీమా క్లెయిమ్స్ త్వరగా పూర్తి అయ్యేలా చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం చిట్టినగర్ సెంటర్, పైపుల రోడ్డు, బిఆర్టిఎస్ రోడ్డు మీదుగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అనంతరం అధికారులతో రివ్యూ చేసి...తన దృష్టికి వచ్చిన సమస్యలపై అధికారులతో చర్చించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 09, సెప్టెంబర్ 2024





# ఇది టీడీపీ స్కూల్.. ఇక్కడ ఇంతే!

స్కూల్‌కి లేటుగా వచ్చిన పిల్లాడిని క్లాస్ అయ్యే దాకా బయట నిల్చున్నట్టు, నీటి పారుదల శాఖ మంత్రి బుడమేరు గండి దగ్గరే ఉన్నాడు. 3 రోజులు నుంచి కట్టమీదే





తింటున్నాడు, అక్కడే ఉంటున్నాడు. కారణం గండి పూడ్చే దాకా కదలొద్దు అని నాయుడి ఆర్డర్.

90 మార్క్స్ వస్తాయనుకున్న స్టూడెంట్ 70 మార్క్స్ తెచ్చుకుంటే ఎక్స్ట్రా టైం చదివినట్లు, లోకేష్ వరద ప్రాంతాల్లో పర్యటిస్తూ, కంట్రోల్ రూమ్ లోనే ఉంటున్నాడు. కారణం RTGS శాఖ మంత్రి ఆయనే కాబట్టి.

వరద ఉధృతంగా ఉన్న 3 రోజులు తన నియోజకవర్గంలో కరకట్టకి కాపలా కాసిన పౌర సరఫరాల శాఖ మంత్రి, వరద తగ్గిన వెంటనే రంగంలోకి దిగి రాష్ట్ర నలుమూలల నుంచీ సరుకులు తెప్పించి, బాధితులకు అందించే పనిలో ఉన్నాడు.

రెవెన్యూ శాఖ మంత్రి 2 రోజులు తన నియోజక వర్గంలో కట్టకి కాపలా కాసి, తర్వాత నుంచీ వెళ్లి గండి పూడ్చే పనిలో ఉన్నాడు.

విద్యుత్ శాఖ మంత్రి తన జిల్లాలో కట్టకి గండి పడకుండా, అప్పటికప్పుడు చర్యలు తీసుకుని, వరద నీళ్ల పోయిన వెంటనే ఒక్కో ఏరియాకి కరెంట్ సప్లై వచ్చేలా చూస్తున్నాడు.

మున్సిపల్ శాఖ మంత్రి అయితే వరద ప్రాంతాల్లోనే తిరుగుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీల నుంచి పారిశుధ్య సిబ్బందిని తీసుకుని వచ్చి క్లీనింగ్ చేయిస్తున్నారు.

విపత్తుల శాఖ కూడా చూసే హోమ్ మంత్రి వరద నీటిలోనే తిరుగుతున్నారు.

వీళ్ళందరి శాఖలు పని చేయడానికి డబ్బులు సర్దాల్సిన ఆర్థిక శాఖ మంత్రి ఒకపక్క వరద ప్రాంతాల్లో తిరుగుతూనే, నష్టం వివరాలు తీస్తూ, కేంద్రంతో సంప్రదింపులు చేస్తున్నారు.

దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో దుర్గగుడి కిచెన్‌లో లక్షల ఆహార పొట్లాలు తయారు అవుతున్నాయి.

వండిన ఆహారం అయితే త్వరగా చెడిపోతుంది అని మార్కెటింగ్, వ్యవసాయ శాఖల ద్వారా లక్షల సంఖ్యలో యాపిల్స్ సేకరించారు.

ఇక కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి మొదటి 2 రోజులు కంట్రోల్ రూమ్లోనే ఉన్నాడు. (ఇండియాలో డ్రోన్స్ ఎగరాలంటే ఏవియేషన్ మినిస్ట్రీ పర్మిషన్ ఉండాలి).

మరో కేంద్ర మంత్రి తన నియోజకవర్గంలో వరద ప్రాంతాల్లో పర్యటించి, వరద సాయం చేయడం ఆ పనుల్లో ఉన్నారు, నెక్స్ట్ కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ని రాష్ట్రానికి తీసుకుని వచ్చారు.

ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలు ఎంత మంది ట్రాక్టర్ నడుపుతూ ఆహార ప్యాకెట్లు ఇస్తున్నారో లెక్క తెలీదు.

ఎక్కడి ఎమ్మిగనూరు? అక్కడి నుంచీ పారిశుధ్య సిబ్బంది వచ్చారు.

ఎక్కడి దాచేపల్లి? అక్కడి నుంచీ ట్యాంకర్లు వచ్చాయి.

ఎక్కడి వైజాగ్ డైరీ? అక్కడి నుంచీ పాల ప్యాకెట్లు వచ్చాయి.

ఎక్కడి చిత్తూరు? అక్కడి నుంచీ కూరగాయలు వచ్చాయి.

వామ్మో వాయ్యో మంత్రులు అంతా ఇటు ఉంటే,



సాధారణ పరిపాలన వదిలేశారు అని ఏడ్చే వారి కోసం.. 2 రోజుల క్రితం వరదల్లో ఉన్న విజయవాడలోనే వేదాంత కంపెనీ, రాష్ట్రంలో 83వేల కోట్ల పెట్టుబడులకు రెడీ అనింది, ఆ కార్యక్రమం పెట్టుబడుల శాఖ మంత్రి హాజరు అయ్యారు. మరో మంత్రి ఢిల్లీలో మంత్రుల సదస్సులో ఉన్నాడు. రోజువారీ జరగాల్సిన పనులు జరుగుతూనే ఉన్నాయి.

రాజకీయ నిర్ణయాలు తీసుకోవడం ఆలస్యం చేస్తున్నారని తిట్టుకుంటాం, అడ్మినిస్ట్రేషన్ విషయంలో తప్పులు చేస్తున్నారని ఒప్పుకుంటాం, అయితే డిజార్డర్ మేనేజ్మెంట్, క్రైసిస్ హ్యాండ్లింగ్ లో మాత్రం.....

ఇదీ ప్రభుత్వాన్ని నడిపించడం అంటే.

ఇదీ ప్రజల విషయంలో బాధ్యతగా ఉండడం అంటే.

ఇదీ ప్రజల కోసం పని చేయడం అంటే.

ఇది టీడీపీ స్కూల్.. ఇక్కడ ఇంతే!

# వరద పరిస్థితులను గవర్నర్‌కు వివరించిన చంద్రబాబు

**విజయవాడ,మహానాడు:**

రాష్ట్రంలో భారీ వర్షాలు, ముఖ్యంగా విజయవాడ నగరంలో బుడమేరు వల్ల సంభవించిన వరద పరిస్థితులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం రాజ్ భవన్ కు వెళ్లి రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వరద పరిస్థితులు, ప్రభుత్వం చేపట్టిన సహాయ పునరావాస చర్యలను వివరించారు.

వరద బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ అధికార యంత్రాంగమంతా రేయింబవళ్లు నిరంతరం పనిచేసి పెద్దఎత్తున సహాయ పునరావాస చర్యలు చేపట్టడం జరిగిందని సీఎం గవర్నర్ వివరించారు. వరద బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సహాయ, పునరావాస చర్యలను ముఖ్యమంత్రే స్వయంగా పర్యవేక్షించడం పట్ల గవర్నర్ అబ్దుల్ నజీర్ సీఎంను ప్రత్యేకంగా




అభినందించారు.

త్వరలో సాధారణ పరిస్థితులు నెలకొంటాయని గవర్నర్ అబ్దుల్ నజీర్ ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

# అయ్యో.. జేసీ!

(సుబ్బు)

మాజీ మంత్రి, రాజకీయ భీష్ముడైన జెసి దివాకర్‌రెడ్డి గురించి తెలియని వారుండరు. ఆయన ఏం మాట్లాడినా సంచలనమే. ఏది మాట్లాడినా చర్చనీయాంశమే. తాడిపత్రి కేంద్రంగా దశాబ్దాల పాటు రాజకీయాలు చేసిన జెసి దివాకర్‌రెడ్డంటే అందరికీ గౌరవమే. ఒకప్పుడు.. "జగన్ అసలు ఒరిజినల్ రెడ్డి కాదు. మీరంతా మావాడిని రెడ్డి అనుకుంటున్నారు. మా రెడ్లు వీడి లెక్క చేయర"ంటూ వ్యాఖ్యానించిన అదే జెసి.. టీడీపీ అధినేత చంద్రబాబునుద్దేశించి "ఇక మీరు మారాలి సార్. శాంతంగా ఉండాలంటే కుదరద"ంటూ ఆయన ముందే వ్యాఖ్యానించిన







సీనియర్ నేత.

ముఖ్యంగా ఏపీ–తెలంగాణ ఉద్యమ సమయంలో జెసి కామెంట్స్ హాట్‌హాట్‌గా ఉండేవి. 'మేం ఆంధ్రా వాళ్ల రాజకీయాలతో వేగలేం. కాబట్టి మాకు రాయల్ తెలంగాణ ఇవ్వండి. మేం తెలంగాణ వాళ్లతో కలసి బతుకుతాం' అని ప్రకటించారు. జెసి ఎక్కడుంటే అక్కడ జర్నలిస్టులు మూగిపోయేవారు. ఆయనను కదిలించడం ద్వారా, అనేక సంచలనాలకు కారణమయ్యారు.

హైదరాబాద్ సీఎల్పీ కార్యాలయంలో జెసి ఉన్నారంటే బోలెడంత సందడి. అయితే సోనియా సహా ఎవరినయినా సులభంగా కలవగలిగేంత స్థాయి ఉన్న జెసి.. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో, ప్రగతిభవన్‌కు వెళ్లేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. పాపం ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకుని, తర్వాత పంపించేశారు.

మనసులోని మాటను నిర్మొహమాటంగా కుండబద్దలు కొట్టే అలాంటి జెసి. ఈమధ్య తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన బాగా తెలిసిన వారు సైతం గుర్తుపట్టలేనంతగా మారిపోయారు. గుండుతో కనిపిస్తున్న జెసిని, ఆయన తనయుడైన తాడిపత్రి ఎమ్మెల్యే పవన్ చేయిపట్టుకుని నడిపిస్తున్న ఫొటో ఒకటి సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఆ ఫొటోను చూసిన ఆయన మిత్రులు, అభిమానులు ఈయన మా జేసీయేనా? అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ జర్నలిస్టు శ్రావణి తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేసిన జెసి ఫొటోలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయింది.

# రహదారుల విస్తరణ, మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

- **జాతీయ రహదారి వాహనాల ట్రాఫిక్ మోరంపూడిపై వంతెన అనుమతిస్తున్నాం**
- **మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి**

**రాజమహేంద్రవరం,మహానాడు:**

రహదారిపై ఉన్న రద్దీని తగ్గించే విధంగా జాతీయ రహదారిపై ఉన్న మోరంపూడి ఫ్లై ఓవర్‌పై ట్రాఫిక్‌ను అనుమతిస్తూ నేడు ప్రారంభించు కుంటున్నామని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కందులు దుర్గేష్, పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు.

ఆదివారం రాజమండ్రి మోరంపూడి వద్ద జాతీయ రహదారిపై నూతనంగా నిర్మించిన ఫ్లై ఓవర్‌ను మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, శాసన సభ్యులు గోరంట్లబుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్‌లు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి గట్కారి, స్థానిక ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి,ఆదిరెడ్డి వాసు కృషి వల్ల నేడు ఫ్లైఓవర్ పై సాధారణ ట్రాఫిక్ ను ప్రారంభించు కుంటున్న మన్నారు. రహదారిపై ఉన్న ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించి, ప్రమాదాలు నివారించే విధంగా నేడు ఫ్లైఓవర్ ను ప్రారంభించుకోవడం చాలా ఆనందించ వలసిన విషయం అన్నారు. ఇటువంటి ఫ్లైఓవర్ లను ఏర్పాటు చేయవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని, ఆ మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.

పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ.. ఏ దేశమైనా ఆ దేశంలో ఆ ప్రాంతంలో మౌలిక సదుపాయాలని ఏర్పాటు చేసినప్పుడే అభివృద్ధి చెందుతుందన్నారు. మోరంపూడి జంక్షన్ వద్దపై వంతెన గతంలో ఎప్పుడో ప్రారంభించు కున్నప్పటికీ త్వరితిగతిన పూర్తి కాలేదని నేడు పనులను పూర్తి చేసి ఈరోజు సాధారణ ట్రాఫిక్ ను ఫ్లై ఓవర్‌పై వాహనాలు రాకపోకలు ప్రారంభించిన అనంతరం సర్వీసు రోడ్డును కూడా అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎంపీ పేర్కొన్నారు.

ఈ జాతీయ రహదారిపై ఉన్న దివాన్ చెరువు, బొమ్మూరు, ఐటిసి, వేమగిరి ఫ్లై ఓవర్లను కూడా వేగవంతముగా చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియను కూడా ప్రారంభిస్తామన్నారు. ఈ ఫ్లైఓవర్లు నిర్మాణంలో కొద్దిపాటి మార్పులను కేంద్రమంత్రి గడ్కరి సూచనలు పరిగణన లోకి తీసుకుని డిజైన్ చేశారన్నారు.

త్వరలో ఆ ఫ్లైఓవర్ నిర్మాణం కూడా చేపట్టడం జరుగు



తుందన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి గడ్కరి ఆంధ్ర ప్రదేశ్ కావలసిన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారని ఈ సందర్భముగా వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ.. గతంలో రాజమండ్రి ఎంపీగా మురళీ మోహన్ ఉన్న సమయంలో వేమగిరి నుంచి దివాన్ చెరువు వరకు ఐదు ఫ్లై ఓవర్లు మంజూరు అయ్యాయన్నారు. గత ప్రభుత్వంలో ఈ ప్రాజెక్టులు నిర్మాణ ప్రక్రియ లేకుండా నిర్వీర్యం చేశారన్నారు. నగరంలో ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా జాతీయ రహదారి దివాన్ చెరువు పొట్టిలంక వరకు సర్వీసు రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదించిన లక్ష్యం నెరవేరలేదు అన్నారు. త్వరలోనే వాటి సాకారం దిశగా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా రహదారులు, బ్రిడ్జిలు వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తూ అభివృద్ధి చేస్తుందన్నారు. ఇందులో ప్రజా ప్రతినిధులు పాత్ర వాటిని పర్యవేక్షిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో అనుసంధానం చేసుకుంటూ అభివృద్ధి దిశగా అయ్యో ప్రాంతాలను తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. గత పాలకుల అవగాహన రాహిత్యంతో నాలుగు ఫ్లై ఓవర్లను కోల్పోయి ఉన్నామన్నారు.

## పులిహోర ప్యాకెట్లు కూడా పంచని జగన్..
# పులిహోర కబుర్లు చెబుతున్నారు

- **రేపటి నుంచి భారీ వర్షాలు, వరద నష్టాన్ని అంచనా వేసే ప్రక్రియ ప్రారంభమవుతుంది**
- **వరద బాధితులకు 8 రోజులుగా ముమ్మరంగా సహాయక చర్యలు అందిస్తున్నాం..**
- **పగలు, రాత్రి తేడా లేకుండా ప్రజల రక్షణ కోసం సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు**
- **ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తూ దిశా నిర్దేశం చేస్తున్నారు**
- **ధరల నియంత్రణపై దృష్టి పెట్టి రాయితీపై కూరగాయల విక్రయాలు**
- **గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విజయవాడలో ప్రస్తుత పరిస్థితులు**
- **పాస్‌పోర్ట్ వచ్చి ఉంటే గత ప్రభుత్వ నాయకుడు ఈపాటికి లండన్ వెళ్లిపోయేవారు**
- **ప్రకాశం బ్యారేజీ బోట్ల ఘటనపై విచారణ జరుగుతోంది**
- **గణేష్ మండపాలకు సంబంధించి ఎలాంటి డబ్బులు వసూలు చేయడం లేదు**
- **వంగలపూడి అనిత, రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి**

**విజయవాడ,మహానాడు:**

వరద ముంపు ప్రాంతాల్లో ఎనిమిది రోజులుగా ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలను ప్రపంచవ్యాప్తంగా అందరూ చూస్తున్నారు. అందరికీ సహాయం అందాలని సీఎం చంద్రబాబు 8 రోజులుగా కలెక్టరేట్లోనే ఉండి సమీక్షిస్తున్నారు.

ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి దిశానిర్దేశం చేస్తున్నారు.

ఏ ముఖ్యమంత్రి కూడా వరద ప్రాంతాల్లో ఇంతలా పర్యటించలేదు. సీఎం ఆదేశాలతో అందరికీ మూడు పూటలా ఆహారం అందించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాం. ఈ రోజు 3 లక్షలకు పైగా ఫుడ్ ప్యాకెట్లు, పాలు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ జరుగుతోంది. ధరలు నియంత్రణపై కూడా దృష్టి సారించి సీఎం ఆదేశాలతో రాయితీపై కూరగాయల విక్రయం జరుగుతోంది. 163 స్టోర్స్‌లో 5 లక్షల కేజీలకు పైగా కూరగాయల విక్రయాలు జరిగాయి.

తాగునీటి సరఫరా కోసం 236 ట్యాంకర్లు పనిచేస్తున్నాయి. వాటర్ ట్యాంకర్లు ఈరోజు ఈ సమయానికి 177 ట్రిప్పులు వేశాయి. నిన్న వాటర్ ట్యాంకర్లు 2090 ట్రిప్పులు వేశాయి. ఈ మూడు రోజుల్లో 60 వేల మందికి పైగా రేషన్ పంపిణీ జరిగింది. ఫైర్ ఇంజన్ల ద్వారా యుద్ధ ప్రాతిపదికన ఇళ్లను శుభ్రం చేసే కార్యక్రమం జరుగుతోంది.

ఇప్పటికే 20 వేల ఇళ్లకు పైగా శుభ్రం చేయడం జరిగింది. 42 డ్రోన్ల సహాయంతో క్లోరినేషన్ చేస్తున్నాం. వీటి సాయంతో లక్ష మందికి పైగా ఫుడ్ ప్యాకెట్లు పంపిణీ చేశాం. గత



ముఖ్యమంత్రులు వరద ప్రాంతాల్లో ఒక్కరోజు మాత్రమే పర్యటించి వెళ్ళిపోయేవారు. సీఎం చంద్రబాబు హ్యూమానిటీ యాంగిల్ లో కూడా ఆలోచించి పరిస్థితులన్నింటినీ పర్యవేక్షిస్తున్నారు.

కుటుంబాన్ని, పండుగలను కూడా పక్కనపెట్టి సీఎం చంద్రబాబు ప్రజల కోసమే ఆలోచన చేస్తున్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారులు సైతం క్షేత్రస్థాయిలో ఉండి అంతా పర్యవేక్షిస్తున్నారు.వరద బాధితులకు పులిహోర ప్యాకెట్లు కూడా పంచని గత ప్రభుత్వ నాయకుడు పులిహోర కబుర్లు చెప్తున్నారు.

చిన్నపిల్లలు కూడా వారి కిడ్డీ బ్యాంకుల్లో డబ్బులు తీసి విరాళాలు ఇస్తున్నారు. కానీ గత ప్రభుత్వ నాయకులు బెంగళూరులో కూర్చుని ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. విజయవాడలో 8 రోజులుగా వరద ప్రభావం ఉంటే గత ప్రభుత్వ నాయకుడు వచ్చి ఇక్కడ 20 నిమిషాలు మాత్రమే ఉన్నారు.

మంత్రి నిమ్మల రామానాయుడు నిద్రాహారాలు మాని 3 రోజులుగా బుడమేరు దగ్గరే ఉండి అంతా సమీక్షించారు.ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వం వైపే ఉన్నారు. రేపటి నుంచి నష్టాన్ని అంచనా వేసే ప్రక్రియ కూడా ప్రారంభమవుతుంది. ప్రకాశం బ్యారేజీ బోట్ల ఘటనపై అనుమానాలు ఉన్నాయి. ప్రకాశం బ్యారేజీ గేట్లను ఢీకొన్న బోట్లకు సంబంధించి సమగ్ర విచారణ జరుగుతోంది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
4
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 09, సెప్టెంబర్ 2024

## అసెంబ్లీ కమిటీలపై ఆలస్యమెందుకు?

- రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం పట్టుకుని తిరుగుగుతున్నారు
- ఆ రాజ్యాంగం తెలంగాణ కు వర్తించదా ?
- మీడియా చిట్ చాట్ లో మాజీ మంత్రి,ఎమ్మెల్యే టి.హరీష్ రావు



హైదరాబాద్,మహానాడు:
గత అసెంబ్లీ సమావేశాల్లో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ,పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ, ఎస్టిమేట్ కమిటీల ఏర్పాటుకు ప్రక్రియ పూర్తయ్యింది. సమావేశాలు ముగిసి 38 రోజులు అవుతున్నా వాటిపై ఈ ప్రభుత్వం ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదు?

ఢిల్లీలో కాంగ్రెస్ నేత వేణుగోపాల్ పీఏసీ చైర్మన్గా భాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.అక్కడ ఒక రూల్ ..తెలంగాణంలో మరో రూలా ? రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం పట్టుకుని తిరుగుగుతున్నారు..ఆ రాజ్యాంగం తెలంగాణకు వర్తించదా ?

మండలి లో ప్రతిపక్ష నేతగా మధుసూధనా చారి పేరు ఇచ్చి 40 రోజులు అవుతోందిదానిపై కూడా నిర్ణయం లేదు.ఈ ఆలస్యానికి కారణం ఏమిటీ ?శాసన సభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు విద్యావంతుడు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ,పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ ,ఎస్టిమేట్ కమిటీ ,మండలిలో ప్రతిపక్ష నేత నియామకాల పై వెంటనే నిర్ణయం తీసుకోవాలని శ్రీధర్ బాబును కోరుతున్నా.రాహుల్ గాంధీకి ఈ విషయమై ట్వీట్ కూడా చేస్తా.

## పతక రాణికి మరిన్ని కీర్తి పతకాలు...వినేష్ ఫొగాట్



వెంట్రుక వాసిలో ... మిల్లీగ్రాముల బరువుతో నిన్ను ఎవరో కాలు పెట్టి...పతకం రాకుండా ఆపారని కార్టూన్లు పంచిన ప్రకాష్ రాజ్ ల నోరు మూయించినందుకు...నీకో పతకం.

రెజ్లింగ్ కమిటీ లైంగిక వేధింపులు....అంతా ఉత్తుత్తిదే అని చాటి చెప్పినందుకు నీకో పతకం.

రైతుల ఉద్యమం సుదీర్ఘ నాటక పరంపర అని... అందులో నీలాంటి అన్నిరంగాల సెలబ్రిటీలు కూడా నటించగలరని ఇలా చేతిలో చెయ్యేసి చెప్పినందుకు నీకో పతకం.

రాజకీయాల్లోకి రాకముందే...ఇంత మంచి వ్యూహం తో...పరిణతితో...దేశ ప్రతిష్ఠను కూడా లెక్కచెయ్యని...నీ దూరదృష్టికి మరో పతకం.

ఆ రోజు రాత్రంతా అన్ని కిలోలు బరువు తగ్గడానికి నువ్వు పడిన శ్రమ బూడిదలో పోసిన పన్నీరు కాకుండా... రాహుల్ రెండు చేతులూ పెట్టి ఆపిన తీరు చూసి...ఇంకో పతకం ఇద్దరికీ.

నీకు కాంగ్రెస్ ఒక గొప్ప సరైన వేదిక...దాన్ని ఎప్పుడో ఎంచుకుని కూడా మధ్యలో పతకాలు సాధించావు చూడు....దానికి మరో పతకం...

ఇప్పుడు నీ కీర్తి బావుటా పతాక స్థాయికి చేరింది.. నిజానికి ఇంక ఏ పతకాలు..పథకాలు అక్కర్లేదు.

నువ్వో గూటి చిలుకవు..ఆ గూటికే చేరావు.

ఇప్పటివరకూ గుబులు పడ్డ క్రీడా ప్రేమికులే నీ క్రీడలో బుడం కాయలు...

శృంగార క్రీడలో కట్టు జారకుండా పట్టు సాధించినంత తేలిగ్గా హర్యానా జులానా నుంచి చులాగ్గా... సీటు కొట్టేసావు చూడు...దానికి కూడా ఒక పతకం.

ఏదేమైనా.. నువ్వీ దేశపు ఆడబిడ్డవు...నువ్వు పతకం తెచ్చుకోక...కన్నీరు పెట్టావేమో అనుకుని...పాపం మన ప్రధాని కూడా తల్లడిల్లారు చూడు...అదొక్కటే కొంచెం గిల్టీగా ఉంది.

ఆయన కూడా మాలాగే కొంచెం ఎమోషనల్... మేమంతా ఇంతే.

ఇంతకీ..మీరు కలిసిన రోజు... రాహుల్ నీ చేతిలో చెయ్యేసి చెప్పిన బాసలు ఒకసారి చెప్పవా?

గెలిచాక చెబుతావా...దేశం మళ్ళీ మరోసారి ఓడాకా చెబుతావా?

- శ్రీహరి మంగళంపల్లి

## శవాల కోసం జగన్ వెతుకులాట

- అబద్ధాన్ని నిర్భయంగా చెప్పే వ్యక్తి జగన్
- ఆ తర్వాత స్థానం కాకాణిదే
- సాయం చేయకుండా సిగ్గులేని మాటలు
- జగన్‌పై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర ఫైర్



నెల్లూరు,మహానాడు:
వైసీపీ హయాంలో ఐదేళ్లలో ఏ నీటి ప్రాజెక్టుల గేట్లనైనా జగన్, వైసీపీ నేతలు పరిశీలించారా? ఎక్కడ ఎవరు చనిపోతారో అని శవం కోసం జగన్ వెతుక్కుంటున్నారు. అబద్ధాన్ని నిర్భయంగా చెప్పగలిగే వ్యక్తి జగన్ ఆయన తర్వాత స్థానం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిదని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర ఎద్దేవా చేశారు.

వరదలకు విజయవాడ, కృష్ణా జిల్లాల్లో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, కూటమి నేతలు అందరూ నిరంతరం ప్రజల కష్టాలు తీర్చేందుకు అక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారని, బాధితులకు అండగా నిలుస్తున్నారని చెప్పారు.

72 గంటల పాటు సీఎం చంద్రబాబు ప్రజల్లో ఉండి ఎప్పటికప్పుడు సహాయసహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ప్రజల కష్టాలు, కన్నీళ్లు తుడిచే ప్రయత్నం చేయాలి కానీ మాజీ ముఖ్యమంత్రి జగన్ తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మండి పడ్డారు.

రిటైనింగ్ వాల్ టీడీపీ ప్రభుత్వం కట్టిందని సిగ్గు లేకుండా జగన్, వైసీపీ నేతలు చెబుతున్నారని, ఫేజ్ 1 టీడీపీ హయాంలో పూర్తి చేశామని తెలిపారు. ఐదేళ్లలో ఒక్క మీటర్ దూరం కూడా వాల్?ని వైసీపీ కట్టలేదని చెప్పారు. వరదల్లో ప్రజలకి సహాయం చేయకుండా సిగ్గులేని మాటలు జగన్, వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని విమర్శించారు.

బుడమేరుపై విచ్చలవిడిగా ఆక్రమణలు చేసిన వైసీపీ నేతలు వరదలకు కారకులు అయ్యారని, జగన్ సొంత జిల్లాలో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోతే అక్కడ ఒకరోజు ఉన్నావా అని ప్రశ్నించారు. పరదాలు కట్టుకుని, ప్రజలకి కనిపించకుండా వరదలు అయిపోయాక జగన్ తిరిగారని ఆరోపించారు.

గోదావరి వరదలు వస్తే 19 రోజుల తర్వాత జగన్ వెళ్లారని గుర్తుచేశారు. టీడీపీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధించేందుకు, ఐదేళ్లు పోలీసులను వాడారని విమర్శలు చేశారు. ఈ ప్రభుత్వంలో పోలీసులను ప్రజల కోసం, వారి భద్రత కోసం ఉపయోగిస్తున్నామని తెలిపారు.



## ఏసీఏ అధ్యక్షుడిగా ఎంపీ కేశినేని ఏకగ్రీవ ఎన్నిక

విజయవాడ, మహానాడు: ఏసీఏ అధ్యక్షుడిగా ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు కేశినేని శివనాథ్ ప్యానల్ ఎన్నికైనట్లు ఆర్వో నిమ్మగడ్డ రమేష్ ప్రకటించారు. ఈ సందర్భంగా కేశినేని ఏమన్నారంటే.. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం శుభపరిమామం.. తొలి నిర్ణయంగా సీఎం సహాయనిధికి రూ.కోటి విరాళం అందజేస్తా... రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో క్రికెట్ కు వసతులు కల్పిస్తాం... ఇప్పటివరకు విశాఖ ఒక్కటే అంతర్జాతీయ మ్యాచ్ లకు వేదికగా ఉంది. మంగళగిరి, కడపలోను అంతర్జాతీయ మ్యాచులకు కృషి చేస్తాం..

## గృహ నిర్మాణ 100 రోజుల లక్ష్యాల పూర్తిపై దృష్టి పెట్టండి

- మౌలిక వసతుల పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సమన్వయ శాఖల అధికారులు కృషి చేయాలి
- వరద ప్రభావిత ప్రాంతాల్లో గృహ నిర్మాణ అధికారులు సిబ్బంది సేవలు భేష్
- రాష్ట్ర గృహ నిర్మాణంబీ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

విజయవాడ,మహానాడు:
పేదల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి నిర్దేశించిన వందరోజుల ప్రణాళిక లక్ష్యాలను సాధించేందుకు అధికారులు కృషిచేయాలని రాష్ట్ర గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు.

గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఆదివారం మంత్రి కొలుసు పార్థసారథి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల ప్రాజెక్టు డైరెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన ప్రగతిపై సమీక్షించారు. వందరోజుల ప్రణాళిక కింద నిర్దేశించిన లక్ష్యాలు, వాటి సాధనలో పురోగతిని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (గృహ నిర్మాణం) అజయ్ జైన్ వివరించారు.

అదేవిధంగా మొత్తం మంజూరైన ఇళ్లు, పూర్తయిన ఇళ్లు, వివిధ దశల్లో ఉన్న ఇళ్ల వివరాలను ఏపీ ఎస్ హెచ్ సి ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ రాజాబాబు వివరించగా.. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన వివరాలను ప్రత్యేక కార్యదర్శి మహమ్మద్ దివాన్ వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ....



ముఖ్యమంత్రి పేదలకు ఇళ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్య మిస్తున్నారని ఈ నేపథ్యంలో అధికారులు చొరవ చూపాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా దాదాపు ఏడు లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని.. మిగిలిన ఇళ్లను 2025, మార్చినాటికి పూర్తి చేసేందుకు కృషిచేయాలన్నారు.

ఎప్పటికప్పుడు అధికారులకు క్షేత్రస్థాయిలో సందర్శించి పనులను వేగవంతం చేసేందుకు కృషి చేయాలి అన్నారు.


## కొత్త నిర్మాణాలను మాత్రమే కూలుస్తున్నాం

- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ



హైదరాబాద్,మహానాడు:
నగరంలో అక్రమకట్టడాల కూల్చివేతపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ ఇచ్చారు. ఎన్టీఎల్, బఫర్లోజోన్లో వచ్చే కొత్త నిర్మాణాలను మాత్రమే కూలుస్తున్నామన్నారు. "ఎన్టీఎల్, బఫరోజోన్లో ఇప్పటికే నిర్మించి ఉన్న ఇళ్లను కూల్చివేయం. మల్లంపేట చెరువులో కూల్చివేస్తున్న భవనాలు నిర్మాణదశలో ఉన్నాయి. బఫర్ జోన్లో అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారు. సున్నం చెరువులో నిర్మించిన కొన్ని షెడ్లు వాణిజ్య పరంగా వినియోగిస్తున్నారు. అందుకే వాటిని కూల్చివేస్తున్నాం" అని రంగనాథ్ తెలిపారు

## నేడు అక్షరాస్యత దినోత్సవం - అవలోకనం




అక్షరాలు దేనికోసం నేర్చుకోవాలి?

కంప్యూటర్ కొనుక్కున్న మాత్రాన కంప్యూటర్ ఇంజనీరు కాడు – అక్షరాలు నేర్చుకున్న ప్రతివాడు విద్యావంతుడు కాడు మనకు కావలసింది 'విద్య':

అక్షరాలు నేర్చుకున్నంత మాత్రానే విద్యావంతుడిగా పరిగణిస్తూ లెక్కిస్తున్న నేటి కొలమానం సరైనది కాదు.

అక్షర జ్ఞానం అనేది విద్యకోసం. ఆ విద్య ద్వారా మనం ఏమి కోరుకుంటాం ఏమి సాధిస్తాం..?

పూర్వకాలంలో నారాయణ పండితుడు సంస్కృత భాషలో రచించిన హితోపదేశము లోని 'మిత్రలాభము' అనే సందర్భంలో చెప్పిన సుభాషితము ప్రకారం...

**విద్యా దదాతి వినయం, వినయాద్యాతి పాత్రతాం |**
**పాత్రత్వాత్ ధనమాప్నోతి ధనాద్ధర్మం,తతః సుఖం ||**

సరియైన విద్య వినయాన్ని ఇస్తుంది, ఆ వినయం పాత్రతని (eligibility) కలగజేస్తుంది, అట్టి పాత్రత ద్వారా ధనం సమ కూరుతుంది, వినయమూ పాత్రత ద్వారా సంపాదించిన ధనం ధర్మకార్యాలకి వినియోగింపబడుతుంది, అట్టి ధర్మ కార్యా చరణలు మాత్రమే సుఖాన్ని కలుగజేస్తాయి.

ఈ విధముగా ధర్మమార్గం ద్వారా సంపాదించిన ధనముతో సుఖ జీవనముతో పాటుగా, తమ సంతానానికి మంచి విద్యా సౌభాగ్యాలని అందించడానికి, తమ విశ్రాంత జీవితంలో సౌఖ్యముగా జీవించడానికీ వీలు కలుగుతుంది.

### అసలైన విద్య డిగ్రీలు సంపాదించడం కాదు:

అసలైన విద్య యొక్క గమ్యం సత్యశోధన, ధర్మాచరణ, జీవిత పరమార్థం యొక్క అన్వేషణ. ఈ గమ్యాన్ని చేరుకోడానికి అనేక మార్గాలున్నాయి. విద్య గురించి మాట్లాడుతున్నాం కనుక ఈ గమ్యాన్ని చేరుకోడానికి విజ్ఞానశాస్త్రాలు Sciences, మానవీయ శాస్త్రాలు Humanities, సంగీతం, సాహిత్యం, 64 కళలు మొదలైనవన్నీ మార్గాలే.!

ఇంకా చెప్పాలంటే మానవ జీవనానికి ధర్మ అర్థ కామ మోక్షాలు ఆదర్శాలని అనుభవంతో మన పూర్వీకులు చెప్పారు. చెప్పారు అనడం కన్నా తాము ఆచరించి మనకు నిర్దేశించారు అనడం సరైనది. ధర్మబద్ధమైన పనులు చేసి అర్థాన్ని సంపాదించి ధర్మబద్ధంగా తమ కోరికలను తీర్చుకొంటేనే మోక్షానికి అర్హులు అని స్పష్టం చేశారు .

ఎవరెవరు తమ వృత్తుల ద్వారా, ప్రవృత్తుల ద్వారా ధర్మాచరణ లేదా ధర్మాన్ని ఎలా నిర్వర్తించాలో కూడా స్పష్టం చేశారు.. దేశ రక్షణ కోసం పాటుపడే వ్యక్తి తన వ్యక్తిగత, కౌటుంబిక ధర్మాచరణ ఎలా ఉండాలి..? సమాజానికి ధర్మ మార్గాన్ని ప్రబోధించే వర్గప్రజలు ఎలా ఉండాలి.? సమాజానికి సేవ చేసే వ్యక్తుల కార్యాచరణ ఎలా ఉండాలి..? ప్రజలు మరియు సృష్టిలోని జీవుల ఆకలిని తీర్చే వ్యవహారాన్ని నడిపే వర్గపు ప్రజల ధర్మాచరణ ఎలా ఉండాలి అనే విషయాలు కూడా మన పూర్వీకులు తమ జీవితాల్లో ఆచరించి తర్వాత తరాల వారికి ఏనాడో స్పష్టపరిచారు.

జీవన విధానాన్ని, నియమాలను, ధర్మాచరణను కలగాపులగం చేసి "సమాజ శ్రేయస్సు" అనే ప్రధానమైన అంశాన్ని పక్కనపెట్టి తమ కుటుంబం కోసం ఆ తర్వాత క్రమంగా దిగజారిపోయి కుటుంబాన్ని కూడా పట్టించుకోకుండా వ్యక్తిగత సుఖం అనే పశుప్రాయమైన భావనకు.., "శరీరము మనస్సు బుద్ధి ఆత్మలు కలిగిన మానవుడికి కేవలం భౌతిక సుఖం మాత్రమే చాలు అనే దుష్ట ప్రచారానికి లోనై వ్యవహరిస్తున్న విధానం అధర్మమైనది..., మన సమాజ నియమాలకు ఆత్మహత్య లాంటిది".

జ్ఞానము knowledge విజ్ఞానము science ద్వారా విద్యను పొందడం నుండి అక్షరాస్యుడైతే చాలు అనే ఈ దిగజారుడు ప్రక్రియ ఎలా జరిగిపోయింది..?

**తత్కర్మ యన్న బంధాయ సావిద్యా య విముక్తయే |**
**ఆయాసాయాపరం కర్మ విద్యాన్యా శిల్పనైపుణ్యం. ||**

ఏ పనివలన అయితే మనం బంధింపబడ కుండా విముక్తం పొందుతామో అది మంచి కర్మ . దేని వలన అయితే మనకు ముక్తి లభిస్తుందో దానికి తోడ్పడే జ్ఞానం మాత్రమే మనకు ముఖ్యం. మిగిలిన అన్ని పనులు వృధా ప్రయాసలే ... మిగిలిన విజ్ఞానమంతా నైపుణ్యం (skill) మాత్రమే.

స్వాతంత్ర్య అనంతరం మనం మన పద్ధతిలో విద్యారంగాన్ని మలుచుకోవడానికి ప్రయత్నించకపోవడం, మన పూర్వులు ఇంత స్పష్టంగా తమ అనుభవాన్ని రంగరించి మనకు నిర్దేశించినప్పటికీ మనం అనవసరమైన అంశాలకు ప్రాధాన్య తనిచ్చి ఇప్పటికీ అక్షరం వస్తే చాలు అనే మాయలో పడిపోయి అసలైన విద్యను సమాజానికి దూరం చేశాము.

ఇప్పటికైనా సమాజ శ్రేయస్సును కోరే నిశ్శ్రేయస సిద్ధి అనగా సమాజానికి అత్యున్నతమైన లాభం, మోక్షసిద్ధి చేకూర్చే విధంగా ఆలోచించగలిగిన వ్యక్తులను రూపొదిద్దుకోవడానికి కావలసిన విద్యను నిర్మాణం చేసుకొని అందించాలి.

- ఆకారపు కేశవరాజు

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 09, సెప్టెంబర్ 2024



## చెరువుల గండ్లను పూడ్చివేసేందుకు
# యుద్ధప్రాతిపదికన చర్యలు

- వర్షాలు పడుతున్నప్పటికీ గండ్ల పూడ్చివేత పనులు నిర్విరామంగా కొనసాగాలని ఎమ్మెల్యే వసంత విజ్ఞప్తి

**మైలవరం,మహానాడు:**

మైలవరం నియోజకవర్గ పరిధిలో చెరువుల గండ్లు పూడ్చివేతకు యుద్ధప్రాతిపదికన విస్తృతంగా చర్యలు చేపట్టినట్లు స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ వెల్లడించారు.

ఈ మేరకు గుత్తేదారులు ఎస్.ఈ పి.ఎల్ కృష్ణమోహన్ గారు, మరో కాంట్రాక్టర్ శివశంకర్‌కి ప్రభుత్వం ప్రత్యేకంగా బాధ్యతలను అప్పగించిన్నట్లు పేర్కొన్నారు.

కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఆకువాని చెరువుకు పూడ్చివేత పనులను దగ్గరుండి పర్యవేక్షించిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఇప్పటికే గండిని పూడ్చివేయించారు. మైలవరం నియోజకవర్గంలో హవేలి ముత్యాలంపాడుతో పాటు వివిధ గ్రామాల్లో ఆయన ఆదివారం పర్యటించారు. చెరువుల గండ్లు



పూడ్చివేత పనులను స్వయంగా పర్యవేక్షించారు.

ప్రజలతో పాటు, రైతు సోదరులు, ఎన్డీఏ మహాకూటమి నాయకులందరూ చెరువులకు పడిన గండ్లను పూడ్చివేతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రకృతి విపత్తులను ఎదుర్కొనే క్రమంలో అందరూ బాధ్యతయుతంగా ఉండాలన్నారు.

# గణేష్ మండపాలకు ఎలాంటి ఫీజులు లేవు

- హోంమంత్రి వంగలపూడి అనిత
- వైసీపీ సోషల్‌మీడియా దుష్ప్రచారంపై ఆగ్రహం

**విజయవాడ,మహానాడు:**

రాష్ట్రంలో గణేష్ మండపాల అనుమతులకు సంబంధించి ఎలాంటి రుసుములు లేవని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. దీనిపై వైసీపీ సోషల్‌మీడియా చేస్తున్న దుష్ప్రచారంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో విధించిన రుసుమును కూడా తమ ప్రభుత్వం ఎత్తివేసిందని వెల్లడించారు.

2022లోనే గత ప్రభుత్వం గణేష్ మండపాలకు సంబంధించి జీవో ఇచ్చింది. మేము ఆ జీవోలో ఉన్న దానిని చెప్పామంతే. కానీ, సింగిల్ విండో విధానంలోనే గణేష్ మండపాలకు అనుమతి ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వ జీవోలో ఉన్న అంశాలను సీఎం దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. ఎలాంటి డబ్బులు వసూలు చేయకూడదని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సీఎం ఆదేశాలను మేము 10 రోజుల క్రితమే



అధికారికంగా ప్రకటించాం. గణేష్ మండపాలకు సంబంధించి ఎక్కడ ఎలాంటి డబ్బులు వసూలు చేయడం లేదు. మైక్ పర్మిషన్ కు కూడా డబ్బులు తీసుకోవడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.

# పూర్తయిన బుడమేరు గండి పూడ్చివేత

- మంత్రి నిమ్మల రామానాయుడు పర్యవేక్షణ

**విజయవాడ,మహానాడు:**

జలవనరుల శాఖ అధికారులు బుడమేరు గండ్లను పూర్తిగా పూడ్చివేశారు. ఇప్పటికే రెండు గండ్లు పూడ్చివేశారు. తాజాగా



శనివారం మూడో గండిని పూడ్చివేశారు. దీంతో దిగువ ప్రాంతాలకు వరద ప్రవాహం ఆగిపోయింది. అంతకుముందు మంత్రి నారా లోకేశ్ అక్కడి చేరుకుని పరిశీలించారు. మంత్రి నిమ్మల రామానాయుడు పర్యవేక్షణలో పనులు సాగాయి.

బుడమేరుకు పడ్డ గండ్లను పూడ్చే పనులను యుద్ధప్రాతిపదికన చేశారు. ఉద్ధఅతంగా వరద ఉన్నప్పుడే రెండు గండ్లను పూడ్చారు. గత శనివారం కురిసిన భారీ వర్షాలకు ఒక్కసారిగా 60వేల క్యూసెక్కుల వరద రావడంతో బుడమేరు డైవర్షన్ ఛానల్‌కు (బీడీసీకి) గండ్లు పడ్డాయి.

మూడో గండి వద్ద పూడ్చివేతను ఒకవైపు ఏజెన్సీలు చేయగా.. మరోవైపు ఆర్మీ జవాన్లు రంగంలోకి దిగి పూర్తి చేశారు. చెన్నైకు చెందిన 6వ బెటాలియన్, సికింద్రాబాద్‌కు చెందిన రెజిమెంటల్ బెటాలియన్ జవాన్లు దాదాపు 120 మంది ఇక్కడికి వచ్చారు.

# అతనిదో యజ్ఞం!

అతనిదో యజ్ఞం!

ఆయన పార్టీ అధ్యక్షుడిగా కంటే.. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో మొనగాడు. పాలనంటే ఆయనకో యజ్ఞం. సంక్షోభాలను సవాలుగా కాదు. అవకాశంగా మార్చుకునే కార్యదక్షుడు. ఏం చేసినా అందులో కసి ఉంటుంది. పట్టుదల కనిపిస్తుంది. అందుకే ఆయనది గ్రేట్ అడ్మినిస్ట్రేటర్. అందులో రెండో ముచ్చటే లేదు. ఇవీ.. ఏపీ సీఎం,టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుగురించి జనసామాన్యంలో వినిపించే మాట.

పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అనే పదానికి అసలైన ఆచరణాత్మక నిర్వచనాన్ని గత 5 రోజులుగా చూస్తున్నారు ఆంధ్రప్రదేశ్ ప్రజలు.

పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విత్ ప్లాన్డ్ కోర్డినేషన్ !?

డిజాస్టర్ మ్యానేజ్మెంట్ అంటే ఏంటి ?

క్రైసిస్ హ్యాండ్లింగ్ ఎలా చేస్తారు ?

అనేవి మన రాష్ట్రంలో అమలౌతున్న విధానాన్ని దేశం మొత్తం ఆసక్తిగా చూస్తోంది.








భారతదేశ చరిత్రలో మొదటిసారిగా... కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో..

వరద విపత్తుల సమయాల్లో డ్రోన్లను ఉపయోగించి ఆహారం అందించడం. ఫైరింజన్లతో వరద బాధితుల ఇళ్లు, పరిసరాలు శుభ్రం చేయడం. వరదల్లో మునిగి పాడైన వాహనాల భీమా క్లైమ్‌లు చెల్లించే విధంగా ఐఆర్డీఏ ద్వారా చర్యలు తీసుకోవడం. వరదల్లో చిక్కుకున్న ప్రజలను రక్షించడానికి రోబోటిక్ లైఫ్ బోట్‌ని ప్రయోగాత్మకంగా పరిశీలించడం.

ఇవి కాక... కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా, డిజాస్టర్ మ్యానేజ్మెంట్ సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, వివిధ మాధ్యమాల ద్వారా వస్తున్న ఫిర్యాదులు, విజ్ఞప్తులను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసుకుంటూ పరిష్కారిస్తూ,

180కి పైగా వాటర్ ట్యాంకర్లను ఒకేసారి సిద్ధం చేసి, మొత్తం అధికార యంత్రాంగాన్ని నీరు, ఆహారం, మందులు అందించే సహాయక చర్యల్లో వినియోగిం చడం.

బుడమేరు వాగుకి పడిన గండ్లు పూడ్చే పనులు 24 గంటలూ కొనసాగించి...వరద బాధితుల సహాయక చర్యలను ఒక యజ్ఞంలా కొనసాగిస్తున్నారు.సంక్షోభాలను సవాలు చేసే నాయుడి నాయకత్వంలో !

ఈ 5 ఏళ్లలో దేశానికి దిక్సూచిలా మన రాష్ట్రం నిలిచేలా.. మరెన్నో ఘనతలు సాధించాలని మనఃస్ఫూర్తిగా కోరుకుంటూ..

- తీగల రవీంద్ర





# రెండ్రోజుల్లో అంతా శుభ్రం చేస్తాం..

- బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత
- 54, 56 డివిజన్లలో మాజీ ఎంపీ కొనకళ్లతో కలిసి వరద బాధితులకు మంత్రి పరామర్శ
- ఎస్వీఆర్ స్కూల్లో ఫైరింజన్‌తో శుభ్రం చేసిన మంత్రి సవిత

**అమరావతి,మహానాడు:**



రెండ్రోజుల్లో ఇళ్లు, వీధులు, షాపులు...అన్నీ శుభ్రం చేస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆదివారం విజయ వాడ నగరంలో 54, 56 డివిజన్లలో మాజీ ఎంపీ కొనకళ్ల సత్యనారాయణతో కలిసి పర్యటించారు. ముందుగా ఆమె 54 వ డివిజన్ పాత రాజరాజేశ్వరిపేటలో ఇంటింటికీ వెళ్లి వరద బాధితులను పరామర్శించారు.

ఆర్ఆర్ పేట మెయిన్ రోడ్డు, రెడ్డికొట్టు స్ట్రీట్, కొత్త మసీద్ రోడ్డు, పాత మసీదు రోడ్డు, సాయిబాబా గుడి వీధి, బీరువాల కంపెనీ రోడ్డు, అమరావతి నగర్ ప్రాంతాల్లో మంత్రి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందజేసిన ఆహార పొట్లాలు, పాలు, నీరు పంపిణీ చేశారు. ఆర్ ఆర్ పేట రెండో లైన్ లో ట్యాంకర్ ద్వారా తాగునీటిని మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బాధితులతో మాట్లాడారు. ప్రభుత్వం అందజేస్తున్న ఆహార పానీయాలు అందుతున్నాయా..? అని అడిగి తెలుసుకున్నారు. కొంతమంది బాధితుల ఇళ్లల్లోకి వెళ్లి మంత్రి సవిత పరిశీలించారు. బాధితులే స్వయంగా ఇళ్లు శుభ్రంగా చేసుకోవడాన్ని గమనించారు.

దీనిపై మంత్రి స్పందిస్తూ... బాధితులెవరూ ఆందోళ చెందాల్సిన అవసరంలేదని, ప్రభుత్వమే ఇళ్లు, వీధులు కూడా శుభ్రం చేస్తుందని తెలిపారు. రెండ్రోజుల్లో వీధుల్లో చెత్త చెదారం తొలగించడంతో పాటు ఫైరింజన్ల సాయంతో రోడ్లను శుభ్రం చేయనున్నామని తెలిపారు.

ఇదే విషయమై ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రకటించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. అనంతరం మార్క్ ఫెడ్ ఎండీ మనజీర్ జిలానీ సమూన్, ఆ డివిజన్ స్పెషలాఫీసర్ రామసుందర్ రెడ్డితో మాట్లాడారు. వరద బాధితులకు అందుతున్న సాయంపై అడిగి తెలుసుకున్నారు. ఒకవైపు ఆహార పదార్థాలు అందిస్తూనే మరోవైపు పారిశుధ్యం పనులు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు.

పాత ఆర్ఆర్ పేటలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మంత్రి సవిత పరిశీలించారు. ఏయే మందులు పంపిణీ చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా, మెరుగైన వైద్య సేవలు అందించాలని అక్కడి వైద్య సిబ్బందిని ఆదేశించారు.

### చంద్రబాబుపై ప్రశంసల వెల్లువ

రేయింబవళ్లు కష్టపడుతూ, తమకోసం సీఎం చంద్ర బాబు పడుతున్న కష్టాన్ని చూసి పాత ఆర్ఆర్ పేట వాసులు తమ దు:ఖాన్ని సైతం పక్కనపెట్టి, ఆయనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇంటింటికీ వచ్చి... అన్నీ అందు తున్నాయా...? అని ఆరా తీస్తున్న మంత్రి సవితతో వరద బాధితులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. తమ కోసం 70 ఏళ్ల వయస్సులోనూ సీఎం చంద్రబాబు పడుతున్న కష్టాన్ని వారు కొనియారు.

తమ కష్టం కన్నా చంద్రబాబు పడుతున్న కష్టమే ఎక్కువన్నారు. ఆహారం, పాలు, నీరు...అన్నీ సమయానికి అందిస్తున్నారన్నారు. కొంతమంది ముస్లిం సోదరులు మంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. తక్కువ సమయంలో భారీ విపత్తు నుంచి రక్షించిన చంద్రబాబుకు వారు కృతజ్ఞతలు. ఇదే మాట ప్రతి ఇంటా... ప్రతి వారి నోటా, ప్రతి వీధిలోనూ వినిపించడంపై మంత్రి సవిత సహా సాయానికి వెళ్లిన అందరూ సంతృప్తి వ్యక్తంచేశారు.

### స్కూల్‌ను శుభ్రం చేసిన మంత్రి

54వ డివిజన్ వించిపేట, నిజాంపేట సెంటర్, పంజా సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్ లో మాజీ ఎంపీ కొనకళ్ల సత్యనారాయణతో కలిసి మంత్రి సవిత పర్యటించారు. ముందుగా విద్యాంజలి స్కూల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఎస్వీఆర్ మెమోరియల్ స్కూల్ ను సందర్శించారు. ఫైరింజన్ సాయంతో మట్టితో నిండిన స్కూల్ ను మంత్రి సవిత శుభ్రం చేశారు.

ఈ సందర్భంగా ఆ స్కూల్ యాజమాన్యం మంత్రికి ధన్యవాదాలు తెలిపింది. తాము సొంతంగా అయితే స్కూల్ ను ఇప్పట్లో శుభ్రం చేయడం సాధ్యం కాదన్నారు. ప్రభుత్వం సాయం వల్లే తక్కువ సమయంలో పాఠశాలను శుభ్రం చేసుకోగలిగామన్నారు. అనంతరం మాజీ ఎంపీ కొనకళ్ల సత్యనారాయణతో కలిసి పలు షాపుల యజమానులు, తోపుడు బండ్ల వ్యాపారులను మంత్రి కలిశారు.

ప్రభుత్వం తీసుకున్న తక్షణ చర్యలతో వరద ముంపు నుంచి త్వరగా బయటపడ్డామని, వ్యాపారాలు కూడా చేసుకుంటున్నామని వ్యాపారులు ఆనందం వ్యక్తంచేశారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఫతుల్లా అహ్మద్ , ఎంఎస్.బేగ్, అజీర్, షేక్ ఆషా తదితరులు పాల్గొన్నారు.

# నష్ట నివారణకు చర్యలు

- ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తెగిపోయిన చెరువు కట్ట ప్రాంతాన్ని పరిశీలించిన ఉపముఖ్య మంత్రి మట్టి విక్రమార్క

**మధిర,మహానాడు:**

చెరువు కట్ట తెగిపోవడంతో మునిగిపోయిన పంట పొలాలను, జరిగిన నష్టాన్ని ఉపముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి మట్టి విక్రమార్కకి గ్రామ ప్రజలు వివరించారు.

చెరువు కట్ట తెగిపోవడంతో బాణాపురం - వల్లభి గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనపై వెంటనే స్పందించిన అధికారులు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు.



భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని ఇప్పటికే అంచనాలు వేయాలని అధికారులు ఆదేశించిన విషయాన్ని మరోసారి ప్రజలకు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వివరించారు. జరిగిన నష్టంపై అధికారులు నివేదికలు పంపగానే ప్రభుత్వం నష్ట నివారణకు చర్యలు చేపడుతుందని ఉప ముఖ్యమంత్రి ప్రజలకు భరిసా కల్పించారు.



## సాయం కోసం కొత్తూరు, తాడేపల్లి
# వాసుల ఎదురుచూపులు

**విజయవాడ,మహానాడు:**

రూరల్ కొత్తూరు తాడేపల్లిలో వరద బాధితులు, బుడమేరు వరదతో వందలాది మంది నిరాశ్రయులయ్యారు. St. బెనెడిక్ట్ స్కూల్లో కొత్తూరు టీడీపీ నాయకులు వారం రోజులుగా ఆహారం అందిస్తున్నారు. వారి వద్ద నిల్వలు లేవని ప్రభుత్వం సాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వాహనాలు, ట్రాక్టర్లు తమ వద్ద ఉన్నాయని, రెవిన్యూ అధికారులు ఇంత వరకు గ్రామాలకు రాలేదని చెబుతున్నారు.





# వరద నష్టం రూ.6,800 కోట్లు

◆ **నష్టంపై ప్రాథమిక నివేదిక రూపొందించిన సర్కారు**


జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

6

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 09, సెప్టెంబర్ 2024


**విజయవాడ,మహానాడు:** ప్రభుత్వం వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టంపై ప్రాథమిక నివేదిక రూపొందించింది. ఈ ప్రకృతి విపత్తు వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టం రూ.6,800 కోట్లు అని పేర్కొంది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం 32 మంది మృతి చెందగా, పెద్ద సంఖ్యలో ప్రజలు ఇళ్లు కోల్పోయారు. 1.69 లక్షల ఎకరాల్లో సాధారణ పంటలు... 18 వేల ఎకరాల్లో ఉద్యానవన పంటలకు నష్టం జరిగింది. 2.34 లక్షల మంది రైతులు నష్టపోయారు.



ఇందులో రోడ్లు భవనాల శాఖకు సంబంధించి రూ.2,164.5 కోట్లు, జలవనరుల శాఖకు సంబంధించి రూ.1,568.6 కోట్లు, మున్సిపల్ శాఖకు రూ.1,160 కోట్లు, రెవెన్యూ శాఖకు రూ.750 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.481 కోట్లు, వ్యవసాయ శాఖకు రూ.301 కోట్లు, పంచాయతీరోడ్లకు రూ.167.5 కోట్లు, మత్స్యశాఖకు రూ.157.86 కోట్లు, గ్రామీణ నీటి సరఫరాకు 75.5 కోట్లు, ఉద్యానవన శాఖకు రూ.39.9 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.11.5 కోట్లు, అగ్నిమాపకశాఖకు రూ.2 కోట్లు నష్టం జరిగినట్టు ప్రభుత్వం వివరించింది.

## హైడ్రా: 'రేపటి కోసం'..

**కాంగ్రెస్ స్పెషల్ వీడియో**

**హైదరాబాద్,మహానాడు:** నగరంలో హైడ్రా విరుచుకుపడుతోంది. చెరువు FTLలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను నేలకూలుస్తోంది. అపార్ట్మెంట్లు, విల్లాలను సైతం వదలట్లేదు. ఇందుకోసం హైడ్రా కమిషనర్ రంగనాథ్ 25 స్పెషల్ టీంలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో హైడ్రా, సీఎం రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ అభిమానులు కల్కి సినిమాలోని 'రేపటి కోసం' అనే థీమ్తో ఓ వీడియోను ఎడిట్ చేసి, సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు.

## కాలువల్లో మురుగు, రోడ్లపై చెత్త తొలగించాలి

◆ **ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ**

**విజయవాడ, మహానాడు:** విజయవాడ 15వ డివిజన్ పరిధిలో సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు కన్నా లక్ష్మి నారాయణ పర్యటించారు. వరద నీటిని మోటార్ల సహాయంతో



దగ్గరుండి తోడిస్తున్నారు. అలాగే అక్కడ జరుగుతున్న పారిశుద్ధ్య పనులు పర్యవేక్షిస్తున్నారు. కాలువల్లో మురుగు, రోడ్లపై చెత్త తొలగించాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. బ్లీచింగ్ చల్లాలని, ఫాగింగ్ నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.



నగరంలో పది వేల మందితో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే ప్రతి వార్డు, సచివాలయాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

## వాగులోకి దూసుకెళ్ళిన ఆర్టీసీ బస్సు

**రాజమహేంద్రవరం, మహానాడు:** తూర్పు గోదావరి జిల్లా, బోరన్నగూడెం సమీపంలో అదుపు తప్పి వాగులోకి ఆర్టీసీ బస్సు దూసుకువెళ్ళింది. రాజమహేంద్రవరం నుంచి నర్సీపట్నం వెళు న్నఆర్టీసీ బస్సు బోరన్నగూడెం సమీపంలోకి రాగానే అదుపుతప్పి వాగులో పడిపోయింది. ప్రమాద సమయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు ఉండగా 20 మందికి గాయలైనట్టు సమాచారం. బ్రేక్ ఫెయిల్ అవ్వడంతోనే ప్రమాదం జరిగిందని ఆర్టీసీ డ్రైవర్ తెలిపారు.



## కూరగాయలు, నిత్యావసరాల పంపిణీ

**గుంటూరు, మహానాడు:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 29వ డివిజన్ కమిటీ సహకారంతో తెలుగుదేశం పార్టీ(టీడీపీ) బీసీ సెల్ ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడలోని వరద బాధితులకు కూరగాయలు, నిత్యావసర సరుకులతో వెళ్ళే వాహనాలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ... ఆపద సమయంలో చిన్నా,పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ



ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మహబూబ్ సుభాని, మల్లె ఈశ్వరావు, అడక శ్రీనివాసరావు, వేముల కొండశ్రీను, ముత్తినేని రాజేష్, దామంచర్ల శ్రీనివాస్ రావు, మేళం సైదయ్య, తమ్మిశెట్టి రాంప్రసాద్, రాము, ఒర్సు శ్రీనివాసరావు, గుర్రం ప్రసాద్, మొవ్వ వేణుబాబు, తదితరులు పాల్గొన్నారు.



## సేవకులకు రెయిన్ కోటులు, శానిటైజర్లు

**విజయవాడ,మహానాడు:** చిట్టినగర్లో గత వారం రోజులుగా స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు, సహాయక చర్యల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, స్వచ్ఛంద సేవకులకు, వివిధ సంస్థల వాలంటీర్లకు మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి, 46వ డివిజన్ ప్రత్యేక అధికారి రాజబాబు 46 వ డివిజన్లో రెయిన్ కోటులు, శానిటైజర్లు పంపిణీ చేశారు.


వర్షం, వరద నీరు, మురుగు వంటి ప్రతికూల వాతావరణంలో సైతం వరద బాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్న యువత వర్షంలో తడుస్తూ కూడా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.ఈ నేపథ్యంలో వారి సేవలను అభినందించి వారికి రెయిన్ కోటులు, శానిటైజర్లు పంపిణీ చేశారు ప్రజల కోసం కష్టపడుతున్న యువతను మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

### రెండు లక్షల రుణమాఫీపై

## వెంటనే స్పష్టత ఇవ్వాలి

◆ **సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకల్ జగదీశ్వర్ రెడ్డి**

**సూర్యాపేట, మహానాడు:** రెండు లక్షల రుణమాఫీపై వెంటనే స్పష్టత ఇవ్వాలని శాసన సభ్యుడు గుంటకల్ జగదీశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన



విలేకరుల సమావేశంలో రైతు రుణమాఫీ వరద సాయం విషయమై కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడారు. ఆయన ఏమన్నారంటే.. ఇచ్చిన హామీలు నెరవేర్చక వచ్చిన సమస్యలను పరిష్కరించక ప్రజలను గందరగోలంలోకి నెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. 9 నెలల పరిపాలనలో రైతు రుణమాఫీ పై అర్ధం లేని స్పష్టతలేని నిర్ణయాలతో రైతన్నని గందరగోళంలోకి నేడుతున్నారు. రుణమాఫీ 49 వేల కోట్లు చేస్తామని చెప్పి చివరికి 31,000 అని చెప్పి బడ్జెట్లో 26 వేల కోట్లు కేటాయించి 18 వేల కోట్లు విడుదల చేసి రైతులకు పదివేల కోట్లు మాత్రమే చేరవేశారు. ముఖ్యమంత్రి మంత్రుల మాటలకు పొంతన లేదని రైతు రుణమాఫీ పై వెంటనే స్పష్టత ఇవ్వాలి.

రెండు లక్షల పైన రుణం ఉంటే బ్యాంకులో కట్టాలని చెబితే రైతులు అప్పు చేసి, రెండు లక్షల పైన ఉన్న రుణం కట్టారని ఇప్పటికి రెండు లక్షల రుణమాఫీ కాలేదు. ఇప్పుడు వ్యవసాయ శాఖ మంత్రి రుణం కట్టొద్దని అనడం విడ్డూరంగా ఉంది.... ఇది తప్పించుకునే ప్రయత్నం. బ్యాంకర్లు రైతులను ఇబ్బందులు పెట్టి రెండు లక్షల పైన కడితేనే మాఫీ వస్తుందని చెప్పి రుణం కట్టించుకున్నారు. ఎన్నికల ముందు అడ్డగోలు హామీలు ఇచ్చి మోసం చేయడమే కాకుండా ప్రస్తుతం కూడా అధికారంలోకి వచ్చి మోసం చేయడం దేశ చరిత్రలో తెలంగాణలోనే ఇది ప్రథమం.. కరెంటు విషయానికి వస్తే ఇటీవల మా మిత్రుడు ఒకరు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఇంటికి వెళితే అరగంటలో ఐదు ఆరుసార్లు పోయిందని మళ్ళీ పాత పద్ధతిలో ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం ఇంట్లో టీవీలు, ఫ్రిజ్లు కాలిపోవడం ఆటోమేటిక్ జనరేటర్ల సైతం కాలిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యక్తిగత అవసరాలకు మంత్రులు ముఖ్యమంత్రి ఆరాటపడుతున్నారు తప్ప ప్రజల సమస్యలను పరిష్కరించడంలో దృష్టి పెట్టడం లేదు.


కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించింది రైతులేనని రైతులు రుణమాఫీ రైతు భరోసా ఇస్తారని గ్రామాల్లో ఎక్కువగా రైతులు ఓట్లు వేసి నమ్మి గెలిపించారు. రకరకాల మాటలతో రైతులను గందరగోళంలో పెడుతూ మోసం చేస్తుందని ఇప్పటికైనా రైతు రుణమాఫీ స్పష్టత ఇవ్వాలని ఎగ్గొట్టే ఆలోచన ఉంటే అది కూడా చెప్పాలి.

వానకాలం పెట్టుబడికి రైతులు అప్పుసప్పు చేసి పెట్టుబడి పెట్టారని, వానాకాలం పంట చేతికి వచ్చే సమయం వస్తున్న నేటి వరకు రైతుభరోసా ఇవ్వలేదు. సూర్యాపేట, ఖమ్మం, భద్రాచలం, కొత్తగూడెం, ఆదిలాబాద్, ములుగు ప్రాంతాల్లో రైతులు పంట నష్టపోయారని వారికి వెంటనే రైతు భరోసా ఇవ్వాలి. వరద బాధితులకు సాయం చేస్తున్నామని చెబుతున్న ఇప్పటివరకు ఎలాంటి సాయం చేయలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హెచ్చరికలు చేయకపోగా వరద ప్రాంతాలను ఆదుకోవడంలో బురద నిలిచిన ప్రాంతాల్లో బురదను తొలగించేందుకు చర్యలు తీసుకోలేదు. ఎవరికి కావాలి పది వేలు మా ఇంట్లో వచ్చి అరగంట ఉంటే మా బాధ తెలుస్తుందని ప్రజలు ఆవేదన చేస్తూరు. మంత్రులకు వెళ్లి ఆ ఇండ్లలో అరగంట నిలబడే దమ్ము ఉందా? రైతుకు బ్యాంకులో అప్పు ఎంతైనా ఉండొచ్చని ప్రభుత్వం ఇస్తామన్న రెండు లక్షల రుణమాఫీ వెంటనే బ్యాంకులో జమ చేయాలి.

## కాంగ్రెస్ 2 నెలల జీతం విరాళం

**హైదరాబాద్, మహానాడు:** రాష్ట్రంలో వరద సహాయం కోసం రెండు నెలల జీతాన్ని కాంగ్రెస్ శాసనసభ పక్షం విరాళంగా ప్రకటించింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రభుత్వ సలహాదారుల రెండు నెలల జీతం ఇవ్వాలని నిర్ణయించారు. సీఎం రేవంత్ రెడ్డి, కొత్త పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ సూచన మేరకు ఈ సహాయాన్ని శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు.





## 'హైడ్రా' అవసరం లేదు.. మేమే కూల్చేస్తాం...

◆ **నోటీసుపై మురళీమోహన్**

**హైదరాబాద్, మహానాడు:** 'హైడ్రా' అధికారుల నోటీసుపై సినీ నటుడు మురళీమోహన్ స్పందించారు. 33 ఏళ్ళుగా తాను రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నానన్న మురళీమోహన్.. తాను ఎలాంటి అక్రమణలకు పాల్పడలేదని తెలిపారు. బఫర్ జోన్ లో మూడు అడుగుల మేరకు రేకుల షెడ్ ఉన్నట్టు గుర్తించామని అధికారులు అంటున్నారని.. అందుకు హైడ్రా అధికారులు రావాల్సిన అవసరం ఏమీ లేదని.. ఆ షెడ్డును తామే కూలుస్తామని స్పష్టం చేశారు. కాగా, గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని రంగలాల్ కుంట చెరువులో ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్టీఎల్), బఫర్ జోన్ లో నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని జయభేరి నిర్మాణ సంస్థకు హైడ్రా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో మురళీమోహన్ స్పందించారు.

నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతల పై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఏ మాత్రం తగ్గటం లేదు. దీంతో హెచ్ఎండీఏ పరిధిలోని ఏడు జిల్లాల్లో చెరువుల పరిరక్షణ కోసం లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఛైర్మన్ బాధ్యతలను సైతం హైడ్రాకు అప్పగించడంపై ప్రభుత్వ యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఇదే కాని జరిగితే.. హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, గజ్వేల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో చెరువుల ఆక్రమణలకు చెక్ పడనుంది.

### దక్షిణ చిరువోలు లంక బాధితులకు

## టీడీపీ ఎన్నారైల సహాయం

**అవనిగడ్డ, మహానాడు:** అవనిగడ్డ మండలం, దక్షిణ చిరువోలు లంక ఎస్సీ కాలనీలో ఆదివారం వరద బాధితులకు తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఎన్నారైలు సహాయం చేశారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మత్తి వెంకటేశ్వరరావు,



నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి గ్రామంలోని 466 కుటుంబాలకు ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలో రెండు దుప్పట్లు, ఒక చీర, ఒక లుంగీ చొప్పున పంపిణీ చేశారు.

కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గుడివాక శేషుబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు యాసం చిట్టిబాబు, చల్లపల్లి వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, టీడీపీ, జనసేన నాయకుడు బండే రాఘవ, నిడమానూరి దిలీప్, ముమ్మనేని రాజకుమార్(నాని), కోనేరు బలరాం, గుడివాక శివరావు, యలవర్తి చిన్నా, యలవర్తి ఆది, సర్పంచ్ సనకా సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ బొప్పన భాను, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## లంక గ్రామాల్లో చావు కష్టాలు!

◆ **మృతదేహాన్ని పీకల్లోతు నదిపాయను దాటించి అంత్యక్రియలు**

**అంబేద్కర్ కోనసీమ, మహానాడు:** పి.గన్నవరంలో వరద ముంచెత్తడంతో లంక గ్రామాల్లో చావు కష్టాలు పుడుతున్నాయి. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో చనిపోయిన వ్యక్తిని చేతులతో ఎత్తుకొని గోదావరి నది పాయను బంధువులు దాటించారు. దాటిన బందువులు. పి.గన్నవరం మండలం కత్తుల వారి పేటకు చెందిన మట్ట లక్ష్మి అనారోగ్యంతో



మృతి చెందారు. కత్తుల వారి పేట నుండి జిల్లేడు లంకలో ఉన్న శ్మశాన వాటికకు తీసుకెళ్ళేందుకు గోదావరి నది పాయలో దిగి, మృతదేహాన్ని మోసుకెళ్ళారు. గోదావరి వరద మరోసారి లంక గ్రామాలను ముంచెట్టడంతో నది పాయలో దిగి చేతులు పైకి ఎత్తి పీకల్లోతు నీటిలో తీసుకువెళ్ళారు. అవతల అంత్యక్రియలు నిర్వహించారు. వరదల వచ్చిన సమయంలో ఎవరైనా చనిపోతే లంక గ్రామాల ప్రజలకు ఇవే కష్టాలు ఎదురవుతాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 09, సెప్టెంబర్ 2024




## వరద బాధితులను ఆదుకునేందుకు
# స్వచ్ఛందంగా కదలొస్తున్న దాతలు

### - ముఖ్యమంత్రిని కలిసి పలువురు విరాళాలు అందజేత

**అమరావతి,మహానాడు:**
వరద బాధితులను ఆదుకునేందుకు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. పారిశ్రామిక వేత్తలు, డాక్టర్లు, చలన చిత్ర ప్రముఖులు, విద్యారంగ ప్రముఖులు, ప్రవాస భారతీయులు పెద్దఎత్తున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి విరాళాలు అందజేస్తున్నారు. ఆపన్న హస్తం అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న దాతలకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో సీఎం చంద్రబాబును కలిసి ఆదివారం పెద్ద ఎత్తన విరాళాలు అందించారు. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రతిఒక్కరూ తమకు తోచిన విధంగా సాయం అందిస్తున్న దాతలకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు.

1. ఏపీ పోలీస్ అధికారుల సంఘం రూ.11 కోట్ల 12 లక్షల 50 వేలు
2. దీపక్ నెక్స్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ఏవీ సుబ్రహ్మణ్యం రూ.1 కోటి
3. వాటర్ సప్లై కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రూ.50 లక్షలు
4. వై.రాజారావు రూ.10 లక్షలు
5. కె.సాంబశివరావు రూ.5 లక్షలు
6. సీహెచ్.పూర్ణ బ్రహ్మయ్య రూ.5 లక్షలు
7. డాక్టర్ శరత్ బాబు రూ.5 లక్షలు
8. సి.టీ.చౌదరి రూ.2 లక్షల 55 వేలు
9. శ్రీ కోవిల్ ఫ్లాట్స్ ఒనర్స్ రెసిడెంట్ అసోసియేషన్ రూ.2 లక్షల 21 వేల 116
10. వెలగపూడి సత్యనారాయణ రూ.2 లక్షల 116 లు
11. ఎమ్.శ్రీనివాసరావు రూ.2 లక్షలు
12. పువ్వాడ రామకృష్ణ రూ.2 లక్షలు
13. సీహెచ్.శివరామ్ కృష్ణ రూ.1 లక్షా 32 వేలు
14. బి.నవీన్ బాబు రూ.1 లక్షా 116లు
15. జాస్తి శైలజారాణి రూ.1 లక్ష
16. జె.శాంభవి రూ.1 లక్ష
17. జె.శశాంక్ చౌదరి రూ.1 లక్ష
18. ఎస్.సాంబశివరావు రూ.1 లక్ష
19. ధూలిపాళ్ల రామకృష్ణ రూ.1 లక్ష
20. డాక్టర్ యు.గంగాధర్ రెడ్డి రూ.1 లక్ష
21. చెరుకూరి వెంకటరావు రూ.1 లక్ష
22. జె.సత్యనారాయణ మూర్తి రూ.1 లక్ష
23. ఏపీ ప్రదేశిక్ మార్వాడి సమ్మేలం రూ.1 లక్ష
24. ఎన్.నాగేశ్వరరావు రూ.70 వేలు
25. రాణి శారదా రూ.50 వేలు
26. పమిడి భానుచందర్ రూ.50 వేలు
27. నూతక్కి వాణి రూ.50 వేలు
28. గుత్తికొండ వెంకటేశ్వరరావు రూ.50 వేలు
29. కె.భవానీ రూ.35 వేలు
30. దేవినేని సుధారాణి రూ.30 వేలు
31. వి.రామకృష్ణ రూ.25 వేలు
32. ఎమ్.అరుణ కుమారి రూ.25 వేలు
33. యలమంచిలి నలిని కుమారి రూ.25 వేలు
34. మోహిత్ చక్రి తరుష్ రూ.20 వేలు
35. గద్దె ఝాన్సీరాణి రూ.10 వేలు
































# ఆపన్నులకు దాతల అండ

### వరద బాధితుల కోసం సీఎం సహాయ నిధికి పలువురు విరాళాలు

**విజయవాడ,మహానాడు:**
కృష్ణా నది చరిత్రలో కనీవినీ ఎరుగని వరద కారణంగా నిరాశ్రయులైన వారికి ఆపన్న హస్తం అందించేందుకు దాతల నుంచి పెద్దఎత్తున స్పందన లభిస్తోంది. వరద బాధితులకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. విరాళాలు అందజేస్తున్న దాతలకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. విరాళాలు అందించిన వారు...



1. వల్లూరుపల్లి లక్ష్మీకిషోర్(వరుణ్ గ్రూప్ డైరెక్టర్), వల్లూరుపల్లి వరుణ్ దేవ్(ఎండీ) రూ.2 కోట్లు.
2. ఆర్.వీ.ఆర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున డైరెక్టర్ శర్నాల గణేష్ రూ.1 కోటి
3. ఏపీ సబ్ రిజిస్ట్రార్స్ అసోసియేషన్ రూ.25 లక్షలు.
4. డాక్టర్ ఎల్.కృష్ణప్రసాద్, సిబార్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ రూ.10 లక్షలు
5. ఎస్.ఎన్.పూర్ణిమ రూ.5 లక్షలు(ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా, విజయవాడ చాప్టర్)
6. బి.శాంతి వరలక్ష్మీ రూ.1 లక్షా 25 వేలు
7. టీడీపీ నేత గోనుగుండ్ల కోటేశ్వరరావు రూ.1 లక్షా 16 వేలు
8. సూరెడ్డి శ్రీధర్ రూ.1 లక్ష
9. పెమ్మనబోయిన సమాదానం రూ.50 వేలు
10. అబాజ్ అలీ బాషా రూ.50 వేలు
11. గోల్డెన్ ట్రీ ఎంటర్ ప్రైజెస్ రూ.10 వేలు
12. పోరెడ్డి రాజశేఖర్ రెడ్డి రూ.10 వేలు చెక్కును ముఖ్య మంత్రికి అందజేశారు



## వరద బాధితులకు
# వెల్లువెత్తిన విరాళాలు

**విజయవాడ,మహానాడు:**
సీఎం చంద్రబాబు నాయుడుని కలిసి వరద బాధితులకు పలువురు విరాళం అందించారు. విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో ఆదివారం పలువురు విరాళానికి సంబంధించిన చెక్కులను సీఎంకు అందజేశారు. విశ్వసముద్ర ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.2 కోట్లు, శిద్ధా రాఘవరావు రూ.25 లక్షలు, శిద్ధా సూర్యప్రకాష్ రావు, శిద్ధా హనుమంతురావు రూ.25 లక్షలు, ఒంగోలుకు చెందిన హర్షిణి కాలేజ్ ఛైర్మన్ గోరంట్ల రవికుమార్ రూ.10 లక్షలు, సుదనగుంట వెంకటనరసింహారావు, భగీరథ కెమికల్స్ ఎండీ సింగవరపు చంద్రశేఖర్ రూ.10 లక్షలు, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ నిడమానూరి నాగేశ్వరరావు రూ.2 లక్షలు, కాకతీయ సేవా సమితి రూ.2 లక్షలు, పులి వెంకటేశ్వర్లు రూ.1 లక్ష, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రూ.50 వేలు, కరుసుల శైలజ రూ.50 వేలు, పీఎల్ఆర్ స్టోన్ క్రషర్ రూ.50 వేలు, ప్రకాశం జిల్లా సూర్య బలిజ సంఘం సమాఖ్య రూ.25 వేలు అందించారు. వీరిని సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు.





జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | సోమవారం 09, సెప్టెంబర్ 2024

# విజయవాడపై వైసీపీ కుట్ర?

(మొదటిపేజీ తరువాయి..)

నానుతున్నారు. సీఎం నుంచి మంత్రులు, టీడీపీ కార్యకర్తల వరకూ వారికి ప్రత్యక్షంగా సహాయ కార్యక్రమాలు చేపడుతున్నారు. దేశంలోనే తొలిసారి డ్రోన్ల ద్వారా బాధితులకు ఆహారం అందిస్తున్నారు. డ్రోన్ల ద్వారానే బ్లీచింగ్ చల్లుతున్నారు. ఫైరింజన్లతో ఇళ్లకు వెళ్లి మురికినీటిని శుద్ధి చేస్తున్నారు. ఇళ్లలో పాడైపోయిన వస్తువులు, వాహనాలను రిపేరు చేయించేందుకు ఎక్కడెక్కడి నిపుణులను పిలిపిస్తు న్నారు. ఈ యజ్ఞంలో సీఎం నుంచి మంత్రులు, అధికారులు, టీడీపీ నేతలెవరూ ఇళ్లకూ వెళ్లడం లేదు. ముఖ్యంగా నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడయితే, ఇంటికి వెళ్లకుండా బుడమేరు గండ్లు పూడ్చే పనిలో అక్కడే ఉండిపోయారు.

ఈ క్రమంలో కూటమి సర్కారు సహాయ చర్యల్లో విఫలమయిదంటూ బురద రాజకీయం చేస్తున్న వైసీపీ.. తాజాగా తెరలేపిన కుట్ర కోణంతో, బెజవాడ ఉలిక్కిపడింది. ప్రకాశం బ్యారేజీని వైసీపీ గుర్తులున్న మూడు భారీపడవలు ఢీకొట్టడంతో, బెజవాడవాసులు ఉలిక్కిపడ్డారు.

తీరా దానిని పోలీసులు, టీడీపీ నేతలు ఆరా తీస్తే.. ఆ పడవలన్నీ మాజీ ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం అనుచరులవని తేలడంతో, వైసీపీ కుట్ర విజయవాడ వాసులకు అర్ధమయిపోయింది.

బ్యారేజీకి జరిగిన నష్టానికి కూటమి సర్కారే కారణమన్న ఆరోపణలతో.. రాజకీయలబ్ధి పొందవచ్చన్నదే వైసీపీ వ్యూహమని గ్రహించారు. దీనిని తొలుత కనిపెట్టిన మంత్రి కొల్లు రవీంద్ర, అందులోని కుట్రకోణాన్ని విశ్లేషిస్తున్నారు. రంగంలోకి దిగిన వన్‌టౌన్ పోలీసులు కూడా కేసు నమోదు చేసి, కుట్రను ఛేదించే పనిలో ఉన్నారు.

వరద ఉధృతికి ప్రకాశం బ్యారేజీ గేట్లకు భారీ పడవలు అడ్డుతగిలాయి. అందులో ఒకటి కౌంటర్ వెయిట్‌ను ఢీకొనడంతో విరిగిపోయింది. 67,68,69 గేట్లకు రెండు బోట్లు అడ్డుపడటంతో నీటి ప్రవాహం నెమ్మదించింది. 64వ గేటు దగ్గర ఉండేది స్వల్పంగా దెబ్బతినగా, 69వ గేటు దగ్గర ఉండేది పూర్తిగా మధ్యకు విరిగిపోయింది.

కాంక్రీట్ సిమెంట్ దిమ్మకు లోపల ఉండే ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తున్నాయి. అది ఇరుక్కుపోగా, ఓటును మరో రెండు బోట్లు ఢీకొని ఆగకిపోయాయి. విచిత్రంగా ఈ మూడు పడవలూ.. ఒకదానికి మరొకటి కట్టేసి ఉండటంతో, కుట్ర కోణం తెరపైకి వచ్చేందుకు కారణమయింది. ఈ మూడు పడవలూ వైసీపీ నేతలవేనన్న ఆరోపణలు వెల్లువెత్తడంతో, సహజంగా ఈ వ్యవహారంలో కుట్ర కోణం ఉందన్న అనుమానాలు తెరపైకొస్తున్నాయి.

ఆ మేరకు ఆ భారీ పడవలన్నీ వైసీపీకి చెందిన నాయకులవేనని, అవి ఇసుక రవాణా చేసే భారీ ఇనుప పడవలని తేలింది. ముఖ్యంగా అందులో రెండు పడవలు.. మాజీ ఎంపి, ఇటీవలే అరెస్టయిన మాజీ ఎంపి నందిగం సురేష్ అనుచరులేవని పోలీసు, టీడీపీ వర్గాలు చెబుతున్నాయి.

కాగా వైసీపీ ఎమ్మెల్సీ, ఆ పార్టీ అధినేత జగన్‌కు కుడిభుజంగా వ్యవహరించే తలశిల రఘురాం బంధువు పడవ కూడా అందులో ఒకటని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఆ మేరకు తలశిల రఘురాంతో ఆ బోటు యజమాని కలసి ఉన్న ఫొటో ఒకటి సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. తలశిల మేనల్లుడు కోమటి రామ్మోహన్‌కు చెందిన బోట్లను, మూడూ ఒకేసారి ప్రకాశం బ్యారేజీ మీదకు వదిలేశారంటున్నారు.

బ్యారేజీకి 12 లక్షల క్యూసెక్కుల వరద వస్తున్న సమయంలోనే ఈవిధంగా చేయడం ద్వారా, బ్యారేజీని కూల్చాలన్నదే అసలు కుట్ర అని సోషల్‌మీడియాలో కథనాలు రావడంతో కృష్ణా, గుంటూరు జిల్లా ప్రజలు వణికిపోతున్నారు. అసలు వీటికి ఎలాంటి అనుమతులు లేవని, మంత్రి కొల్లు రవీంద్ర చెబుతున్నారు.

దీనివెనుక కచ్చితంగా వైసీపీ కుట్ర ఉందంటున్నారు. అటు సీఎం చంద్రబాబునాయుడు సైతం, దీని వెనుక కుట్ర ఉన్నట్లు తేలితే ఎవరినీ విడిచిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

## బుడమేరు గట్ల పటిష్ఠతపై లోకేష్ పర్యవేక్షణ!

◆ మంత్రికి పలువురు విరాళాల అందజేత

విజయవాడ, మహానాడు: బుడమేరు గట్ల పటిష్ఠతపై డ్రోన్ లైవ్ ద్వారా మంత్రి లోకేష్ పర్యవేక్షిస్తున్నారు. భారీ వర్షం కురుస్తున్నా క్షేత్ర స్థాయిలో మంత్రి నిమ్మల రామానాయుడు ఉండి పనులు చేయిస్తున్నారు. ఇదిలావుండగా, వరద బాధితులను ఆదుకునేందుకు భారీగా



దాతలు స్పందిస్తున్నారు. మంత్రి లోకేష్‌ను కలిసి చెక్కులు అందజేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గుత్తా బాలాజీ రూ. 15 లక్షలు, విజయవాడకు చెందిన పారిశ్రామిక వేత్త మైనేని శ్రీనివాస్



రూ. 10 లక్షలు, నిమ్మకూరుకు చెందిన వజ్ర ట్రాన్స్ పవర్ అధినేత డాక్టర్ యోనిత్య, అశ్వంత్ రూ.5 లక్షలు విరాళం ఇచ్చారు. వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన దాతలకు మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.



## జగన్ వల్లే ఉపద్రవం!

◆ ఐదేళ్ళ పాలనలో బుడమేరును గాలికొదిలేశారు

◆ ఎమ్మెల్యే చదలవాడ ఆరోపణ

విజయవాడ, మహానాడు: విజయవాడకు వరదలపై కేసులు నమోదు చేయాల్సి వస్తే ఏ 1 నుండి చివరి నిందితుడి వరకు జగన్ రెడ్డే ఉంటారని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ఈ మేరకు 45వ డివిజన్లో వరద సహాయక చర్యల్లో మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావులతో పాల్గొన్నారు. సితార కూడలి, జోజినగర్, కబేళా సెంటర్ తదితర ప్రాంతాల్లో నిత్యావసర వస్తువుల్ని సరఫరా చేశారు. ఆహారం, మంచినీరు, పాలు, బిస్కెట్లు, కూరగాయలు, బియ్యం నిత్యావసర సరకులు, వైద్య సేవలు సకాలంలో అందేలా అధికారులు, సిబ్బంది చొరవ తీసుకోవాలని కోరారు. ముంపు బాధితులతో నేరుగా మాట్లాడి అందుతున్న సాయం, దాని పై వారి సంతృప్త స్థాయిని అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

తెలుగుదేశం ప్రభుత్వ హయంలో రూ.400 కోట్లతో బుడమేరు విస్తరణ, కృష్ణా నదితో అనుసంధాన పనుల్ని చేపడితే...రివర్స్ టెండరింగ్ పేరుతో జగన్ రెడ్డి ఆ పనుల్ని నిలిపివేశారన్నారు. వైసీపీ ల్యాండ్ మాఫియా మొత్తం రంగంలోకి దిగి బుడమేరు మొత్తాన్ని ఆక్రమించుకుని, కట్టల్ని గాలికొదిలేశారన్నారు. మరోవైపు వల్లభనేని వంశీ లాంటి వారు.. బుడమేరు కట్టల మట్టిని కూడా తవ్వుకుని అమ్ముకున్నారన్నారు. వరదలు వచ్చిన ప్రతి సారీ హెలికాప్టర్లో వెళ్ళి లోపల సెల్ఫీలు తీసుకునే జగన్ రెడ్డి.. ప్రజాక్షేత్రంలో నిలిచి పని చేస్తున్న చంద్రబాబును విమర్శిస్తే సహించమని ఆయన హెచ్చరించారు.

### మహిళల భద్రతపై మొసలికన్నీరు కాదు..

# కళ్లు తెరిచి చూడు రాహుల్

◆ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రోజుకో అఘాయిత్యం, వేధింపుల పర్వం

◆ తెలంగాణ జైనూరులో ఆదివాసి మహిళపై జరిగిన అఘాయిత్యం కనిపించలేదా..ఇదేనా మార్పు..?

◆ మహిళలకు రక్షణ కల్పించలేని కాంగ్రెస్ సర్కారు మహిళల భద్రతపై మాట్లాడడం హాస్యాస్పదం

◆ మహిళల భద్రతపై కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీ వివక్ష తగదు

◆ భద్రతకు అభయమివ్వని హస్తానికి అధికారమెందుకు?

◆ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,మహానాడు: మహిళ భద్రతపై మాట్లాడే రాహుల్ గాంధీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, అవినీతి విషయంలో కళ్ళు తెరిచి చూడాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీజేపీ పాలిత రాష్ట్రంలో జరిగిన ఓ ఘటన గుర్తుకు రాగానే.. నిద్రలోంచి లేచి మహిళలపై అఘాయిత్యాలు దారుణం అని ప్రకటనలు గుప్పించే రాహుల్ గాంధీకి తెలంగాణలోని ఆసిఫాబాద్ జిల్లా జైనూర్‌లో ఆదివాసీ మహిళపై.. అమానవీయంగా జరిగిన అత్యాచార ఘటన గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు

మైనారిటీ సంతుష్టికరణ విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి జైనూర్ ఆదివాసీ మహిళకు న్యాయం చేయాలనే ఆలోచన ఎందుకు రావడం లేదు..? అత్యాచారానికి పాల్పడిన ఆటో డ్రైవర్ మైనార్టీ కావడంతోనే రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ ఈ ఘటనను దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ ఏ ఘటన జరిగినా, తక్షణమే విచారణ జరిపి, నిందితులకు చట్టపరంగా శిక్షపడేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. కాని రాహుల్ గాంధీలా, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మహిళలపై దాడులు నివారిండంలో వివక్ష చూపించడం లేదని కిషన్ రెడ్డి దుయ్యబట్టారు

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్య విద్యార్థినిపై అత్యాచార ఘటన, జైనూర్‌లో జరిగిన ఘటనను ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ దాచిపెట్టేందుకు చేసిన ప్రయత్నాన్ని ప్రజలంతా గమనిస్తున్నారన్నారు .

ఇలాంటి సున్నితమైన అంశాలతో పాటు మహిళలపై జరిగే అత్యాచారాల ఘటనలపై రాజకీయాలకతీతంగా ముక్తకంఠంతో ఖండించాల్సింది పోయి ఇలా సెలక్టివ్‌గా, ఉద్దేశపూర్వకమైన కేసులపై మాత్రమే మాట్లాడడం రాహుల్ గాంధీ కి తగదని అన్నారు.

ఇప్పటికైనా రాహుల్ గాంధీ మహిళల్ని గౌరవించడం నేర్చుకోవాలని మహిళలపై జరుగుతున్న దాడులు ఘటనల పట్ల వివక్ష చూపరాదని అన్నారు.

### తెలంగాణలో గత మూడు నెలల్లో మహిళలపై జరిగిన అఘాయిత్యాలు

1) 13-జూన్-24 - పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలోని రైస్ మిల్లులో ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య చేశారు.
2) 22-జూన్-24 - నాగర్‌కర్నూల్ జిల్లాలో ఒక గిరిజన మహిళను వారం రోజుల పాటు చిత్రహింసలకు గురిచేసి, ఆమెను కాల్చి, కొట్టి, ఆమె కళ్లకు, ప్రైవేట్ భాగాలలో కారం పొడి చల్లారు.
3) 21-జూలై-24 - నాగర్‌కర్నూల్ జిల్లా హాజీపూర్‌లో ఇద్దరు మహిళా కూలీలపై షాపు యజమానులు కారులో లైంగిక వేధింపులకు పాల్పడ్డారు.
4) 24-జూలై-24 - మలక్‌పేట అంధుల పాఠశాలలో 8 ఏళ్ల చూపులేని బాలికపై దాడి జరిగింది.
5) 30-జూలై-24 - నిర్మల్‌కు చెందిన 26 ఏళ్ల మహిళ ప్రయాణీకురాలు కదులుతున్న బస్సులో అత్యాచారానికి గురైంది.
6) 30-జూలై-24 - వనస్థలిపురంలో 24 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిపై ఇద్దరు వ్యక్తులు లైంగిక వేధింపులకు పాల్పడ్డారు.
7) 4-ఆగస్టు-24 - దొంగతనం ఆరోపణతో దళిత మహిళ సునీతనుషాద్‌నగర్ పోలీసులు దారుణంగా హింసించారు.
8) 22-ఆగస్టు-24- నాగర్ కర్నూల్ జిల్లా కొండారెడ్డిపల్లిలో ఇద్దరు మహిళా జర్నలిస్టులపై INC మద్దతుదారులు దాడి చేశారు.

## జగన్ మేడ్ డిజాస్టర్

◆ మంత్రి లోకేష్ ఘాటు విమర్శ

అమరావతి, మహానాడు: బుడమేరు పొంగడానికి ప్రధాన కారణం జగన్.. ఇది జగన్ మేడ్ డిజాస్టర్ అని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఘాటుగా విమర్శించారు. ప్రతిపక్ష హెూదా డిమాండ్ చేస్తున్న మీకు ఆ హుందాతనం ఉందా జగన్? బురద రాజకీయానికి బ్రాండ్ అంబాసిడర్ గా మారి అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మంత్రి దుమ్మెత్తిపోశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాస్ పోర్ట్ సమస్య లేకపోతే ఎప్పుడో లండన్ ఎగిరిపోవాల్సిన మీరు బెంగుళూరు ప్యాలస్ లో రిలాక్స్ అవుతూ 74 ఏళ్ల వయస్సులో క్షణం తీరిక లేకుండా వరద బాధితులకు సాయం అందిస్తున్న చంద్రబాబుపై విమర్శలు చేయడానికి మనస్సు ఎలా వచ్చింది?...

విపత్తులు వచ్చి ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సొంత డబ్బుతో కనీసం పులిహోర ప్యాకెట్ అందజేసిన చరిత్ర మీకు లేదు..పైగా మీరు ప్రకటించే సెల్ఫ్ చెక్స్ కథ అందరికీ తెలిసిందే! నాడు చంద్రబాబు బుడమేరు ఆధునీకరణకు రూ.464 కోట్లు కేటాయించి పనులు ప్రారంభిస్తే మీ రివర్స్ పాలనలో



పనులు నిలిపి విపత్తుకు ప్రధాన కారణం అయ్యారని విమర్శించారు.

ఆధునీకరణ, మరమ్మతుల పనులు ఆపేశారు. సుమారుగా రూ.500 కోట్లు విలువైన 600 ఎకరాలు వైసీపీ నాయకులు కబ్జా చేశారు. 2022 లోనే గండి పడినా పట్టించుకోలేదు. అయిదేళ్ళలో సరైన నిర్వహణ లేదు. విజయవాడ నగరంలో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ పనులు ఆపేశారు. మీ పాలన వైఫల్యాలే నేడు ప్రజల కష్టాలు! అన్ని సమస్యలను అధిగమిస్తాం... చివరి వరద బాధితుడికి సాయం అందించే వరకూ విశ్రమించం.. అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## తెలంగాణలో వర్షాలు.. అప్రమత్తంగా ఉండాలి

◆ సహాయక చర్యలపై మంత్రులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సీఎం టెలీకాన్ఫరెన్స్

విజయవాడ, మహానాడు: వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏడో రోజు సహాయక చర్యలపై మంత్రులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే..

◆ వరద బాధితుల కష్టాలను దృష్టిలో ఉంచుకునే పండుగ పూటా కూడా అవిశ్రాంతంగా పని చేస్తున్నాం.



◆ నిత్యావసరాల పంపిణీ, పారిశుద్ధ్య పనులు కొనసాగుతున్నాయి.

◆ బాధిత ప్రజలకు త్వరితగతిన రిలీఫ్ ఇచ్చేందుకు పండుగ నాడు కూడా పని చేయాలని కోరా.

◆ బుడమేరుకు పడిన మూడో గండి పూడ్చే పనులు కొలిక్కి వచ్చాయి. మరి కొద్దిసేపట్లో ఆ పనులు పూర్తి అవుతాయి.

◆ దీంతో విజయవాడలోకి నీళ్ళు రావు.. భవిష్యత్తులో కూడా వరదలు వచ్చినా నీళ్ళు రాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నాం.

◆ బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ కూడా శర



వేగంగా జరుగుతోంది... పంపిణీ త్వరగా పూర్తి చేయాలి.

◆ వరద ప్రభావం వల్ల ఆరో డివిజన్ లో నిత్యావసర సరుకులు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కోరుతున్నారు...వారికి కూడా సరుకుల కిట్‌ను అందించాలి.

◆ ఇళ్ళల్లో జరిగిన నష్టంపై ఎన్యుమరేషన్ కూడా సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి.

◆ శానిటైజేషన్ కూడా సాధ్యమైనంతగా పూర్తి చేయాలి.

◆ తెలంగాణ ప్రాంతంలో అధిక వర్షాల కారణంగా మనకు కొంత వరద వచ్చే అవకాశం ఉందని సమాచారం

◆ దీనికి అనుగుణంగా అధికారులు సిద్ధంగా ఉండాలి... ప్రజలను అప్రమత్తం చేయాలి... అవసరమైన సహాయం అందించాలి.

◆ టెలికాన్ఫరెన్స్ తరువాత విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ముఖ్యమంత్రి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎంతో పాటు మంత్రులు, అధికారులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

09

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | సోమవారం 09, సెప్టెంబర్ 2024


### వారం రోజుల పాటు

## 'ప్రజా వేదిక' రద్దు

**మంగళగిరి, మహానాడు:** ఇక్కడి ఎన్టీఆర్ భవన్‌లో జరగాల్సిన 'ప్రజా వేదిక' కార్యక్రమాన్ని వారం రోజుల పాటు రద్దు అయింది. అకాల వర్షాలు, వరదలు కారణంగా అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నారు.. ఈ దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని నేటి నుంచి 15వ తేదీ వరకు రద్దు చేశాం.. ఆ రోజుల్లో ఎటువంటి గ్రీవెన్స్ ఉండదని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయం కార్యదర్శి, శాసనమండలి సభ్యుడు పర్చూరి అశోక్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.



## మన్యంలో లోయలో పడ్డ ఆర్టీసీ బస్సు



**అల్లూరి, మహానాడు:** అల్లూరి సీతా రామరాజు జిల్లా, రాజవొమ్మంగి మండలం బోర్నగూడెం వద్ద ఆర్టీసీ బస్సు లోయలో పడిపోయింది. బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారు. 11 మందికి గాయాలయ్యాయి.










# మనకు తెలియని గోవా మారణకాండ

### ◆ గోవా భయంకరమైన చరిత్ర

గోవా ఈ పేరు వినగానే మనకి గుర్తొచ్చేది, అందమైన సముద్ర తీరాలు, విహార యాత్రలు, హనీమూన్ లు.

కానీ ఆ అందమైన సముద్రాల వెనుక
మనకి తెలియని,
మనకి చెప్పని
ఒక భయంకరమైన చరిత్ర ఉంది.

మరణ భయంతో వేలాది మంది యొక్క చావు కేకలు, తమ ధర్మం కోసం చివరిదాకా నిలబడి మరణ శిక్షలు విధించబడి, శవాలుగా మారిన వేలాది ప్రాణాలు, వేల మంది జైళ్లలో చీకటిలో మగ్గిన జీవితాలు ఉన్నాయి. ఆ వేలాది మంది ఎవరో కాదు, గోవాలో స్థానిక హిందువులు.

గోవాలో వేలాది హిందువుల జీవితాలు నాశనం కావటానికి కారణం ౨ ఒక మతం, అదే క్రైస్తవమతం !

భారతదేశానికి వ్యాపారం పేరుతో వచ్చిన వచ్చిన క్రైస్తవులు (పోర్చుగీసు, dutch, బ్రిటిష్ etc). వీళ్లంతా వ్యాపారం పేరుతో వచ్చి ఇక్కడ స్థావరాలు ఏర్పరచుకొని, స్థానిక రాజుల మధ్య గొడవలు పెట్టి అధికారం చేజిక్కించుకునే భారతదేశాన్ని ఆక్రమించారు.

అలా పోర్చుగీసు వాళ్లు గోవాని ఆక్రమించుకున్నాక, అక్కడి గోవా ప్రజల్ని తమ క్రైస్తవ మతంలోకి మార్చాలని పోర్చుగీసు వాళ్ళు ఒక్క కొత్త చట్టాన్ని తీసుకొచ్చారు దాని పేరు గోవా ఇంక్విజిషన్. 1542 లో ఫ్రాన్సిస్ జేవియర్ అనే పాస్టర్, ఈ గోవా ఇంక్విజిషన్ అనే చట్టం రావడానికి ముఖ్య కారకుడు.

ఈ ఫ్రాన్సిస్ జేవియర్ పోర్చుగీసు రాజు అయిన జాన్ – 3 ఇలా అడిగాడు..

గోవాలో ఉన్న కొంతమంది క్రైస్తవులు సరిగ్గా క్రైస్తవ మత ఆచారాలు పాటించడంలేదని.. వారిని దారిలో పెట్టాలంటే, గోవాలో క్రైస్తవ మత నిలబడాలంటే, కఠినమైన చట్టం కావాలని, అందుకు గోవా ఇంక్విజిషన్ తప్పనిసరి అని, దాన్ని గోవాలో అమలుచేయాలని ఆ రాజును కోరాడు. ఆ తర్వాత ఫ్రాన్సిస్ జేవియర్ చనిపోయిన 8 సంవత్సరాల తర్వాత గోవాలో ఆ భయంకరమైన చట్టం అమలులోకి వచ్చింది.

ఆ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యం, గోవాలో ఉన్న హిందువుల్ని భయపెట్టి, ప్రలోభ పెట్టి, హింసించి వాళ్లందరిని క్రైస్తవ మతంలోకి మార్చాలి.

1560 – 1820 వరకు గోవాలో గోవా ఇంకవిజిషన్ అమలు అయ్యింది. అంటే దాదాపు 300 సంవత్సరాలు అని మాట !

**గోవా ఇంకివిజిషన్‌లోని ముఖ్యమైన విషయాలు ఇవి..**

గోవాలో సంస్కృతం, మరాఠి, కొంకణి భాషలో ఉన్న సాహి త్యాన్ని, హిందూ మత గ్రంధాలని అగ్గిలో వేసి తగలబెట్టడం !

హిందువుల కుటుంబాల్లో బిడ్డ యొక్క తల్లి కానీ తండ్రి కానీ ఎవరైనా ఒకళ్ళు చనిపోతే చాలు, ఆ పిల్లల్ని చర్చి, పాస్టర్ వాళ్ళు తీసుకొని వాళ్లని క్రైస్తవ మతంలోకి మారుస్తారు. కొన్నిసార్లు వాళ్ళ కుటుంబ ఆస్తిని కూడా చర్చ్ వాళ్ళు జప్తు చేసుకునేవారు.!

గ్రామంలో ఉండే అధికారులు అందరూ క్రైస్తవులే ఉండాలి, హిందువులు గ్రామ అధికారులుగా ఉండడానికి అనర్హులు !

గ్రామ సభలలో నిర్ణయాలు తీసుకునే అధికారం హిందువులకు లేదు. నిర్ణయాలు తీసుకునే అధికారం కేవలం క్రైస్తవులకు, క్రైస్తవ మతంలో వారికి మాత్రమే ఉండేది.

కోర్టులో హిందువులు చెప్పే సాక్ష్యం చెల్లదు. క్రైస్తవులకు మాత్రమే సాక్ష్యం చెప్పే అధికారం ఉంది, వాళ్ళు చెప్పిన సాక్ష్యము చెల్లుతుంది.

ఎక్కడైనా సరే హిందువుల గుడి, మందిరాలు ఉంటే వాటిని వెంటనే కూల్చేయాలి ! గుడిని కూల్చి వాటి స్థానంలో చర్చిలు కట్టుకునేవారు.

హిందువులు హిందు దేవతా విగ్రహాలను కలిగి ఉండడం పెద్ద నేరం. హిందువులు ఇంట్లో విగ్రహాలు పెట్టుకుంటే వాళ్ల ఆస్తి, డబ్బు అంతా చర్చి వాళ్ళు వచ్చి తీసుకెళ్లిపోతారు. హిందువులు వారి పండగలు, శుభకార్యాలు జరుపుకోకూడదు.

గోవా ప్రజలు అందరూ వాళ్ళ మాతృభాష అయిన కొంకణి మాట్లాకూడదు, అందరూ ఖచ్చితంగా పోర్చిగీసు భాష మాత్రమే మాట్లాడాలి.

ఫ్రాన్సిస్ జీవియర్ హిందువుల్ని ఉద్దేశించి ఇలా అన్నాడు "హిందువులు జాతి అపవిత్రమైన జాతి. వారు నల్లగా ఉంటారు, అసహ్యంగా ఉంటారు. హిందువులు పూజించే విగ్రహాలు దెయ్యాలు. వాటినుండి నూనెతో కూడిన అసహ్యమైన వాసన వస్తుంది"

పోర్చుగీసువారు చెప్పినట్టు క్రైస్తవ మతంలోకి మారకపోతే హిందువుల్ని రకరకాల చిత్రహింసలు పెట్టేవారు. వాటిలో ముఖ్యంగా హిందువుల్ని బతికి ఉండగానే మంటల్లో వేసి కాల్చేయడం. బతికుండగానే చర్మము వలిచేయటం. మర్మాంగాలలోకి పదునైన వస్తువులతో గాయాలు చేయటం. ఈటెలతో గుచ్చి చిత్రవధ చేయడం, హిందువుల్ని తాళ్లతో కట్టి వారి నాలుక కోసేయటం. కళ్ళలో కాల్చిన ఇనుప చువ్వలు పెట్టి కంటిచూపు పోగొట్టడం. మతం మారని హిందువుల యొక్క పసిపిల్లల కాళ్లు చేతులు విరిచేయడం.

హిందువులు ఇంట్లో దేవుని విగ్రహాలు కలిగి ఉంటే కలిగి ఉంటే హిందువులకి పది సంవత్సరాల వరకు జైలు శిక్ష.

హిందువుల ఇంట్లో తులసి మొక్క కలిగి ఉండటం నేరం. జంధ్యం వేసుకోవడం, బొట్టు పెట్టుకోవడం లాంటివి కూడా నేరం వాటిక్కూడా జైలు శిక్షలు ఉన్నాయి.

విసరి ఆంటీనియో డి నోరహ అనే పాస్టర్ గోవా ఇంక్విజిషన్ లో భాగంగా ఓ కొత్త చట్టం చేశాడు. ఆ చట్టం ప్రకారం హిందువుల దేవాలయాలను మూసివేయాలి. కొత్త దేవాలయాలు కట్టకూడదు. పాత దేవాలయాలకి మరమ్మతులు చేయకూడదు. అలాగే హిందు దేవాలయాల్లో వుండే బంగారం మరియు డబ్బు చర్చ్ ఆధీనంలోకి రావాలి.

1620 లో అదే పాస్టర్, హిందువులు పెళ్లి చేసుకోవడం నేరం, వాళ్లు క్రైస్తవం స్వీకరిస్తే పెళ్లి చేసుకోవాలి లేదంటే వాళు జీవితాంతం ఒంటరిగా మిగిలి పోవాలి అనే చట్టం చేశాడు. దానివల్ల మతం మారని హిందువులు పిల్లలు లేక అంతరించిపోతారు అని అతడి ప్లాన్.

ఈ గోవా ఇంక్విజిషన్ చట్టంలో పైన చెప్పబడిన ఘోరాలు దాదాపు 300 సంవత్సరాల పాటు హిందువుల మీద జరిగాయి. ఈ క్రూరమైన చట్టము వల్ల వేలాదిమంది హిందువులు బలవంతంగా క్రైస్తవ మతంలోకి మార్చి వేయబడ్డారు.

వేలాదిమంది హిందువులు సజీవదహనానికి, మరణశిక్షకు గురయ్యారు.

మరికొంతమంది తమ ఇల్లు ఆస్తి కోల్పోయారు. వేలాది హిందూ మందిరాలు గుడిలు కూల్చబడ్డాయి !

మరికొంతమంది హిందువులు ఈ క్రైస్తవ మతోన్మాదులు పెడుతున్న ఈ హింస తట్టుకోలేక గోవా వదిలిపెట్టి, గర్భగుడిలోని దేవుని విగ్రహం పట్టుకుని
వేరే ప్రాంతానికి వలస వెళ్ళిపోయేవాళ్లు.

ఇప్పటికి మనం గోవా లో గమనిస్తే ఆ చర్చ్ ల పునాదుల హిందువుల సమాదులు మీద, దేవాలయాలని కూల్చి కట్టిన చర్చ్ లు ఎన్నో కనిపిస్తాయి.

ఇప్పటికి గోవా వెళ్లిన కొంతమంది అమాయకులు ఈ భయంకరమైన చరిత్ర తెలియక, ఈ దుర్మార్గానికి కారకుడు అయిన ఫ్రాన్సిస్ జీవియర్ యొక్క సమాధికి, శరీరానికి ప్రార్థన చేస్తారు.

**సేకరణ: విశ్వేశ్వర ప్రసాద్**

# ఛీఛీ – జగన్!



### ◆ మనిషి లక్షణాలు కూడా లేవు
### ◆ 8 ప్రశ్నలకు టీడీపీ ఎదురుదాడి

విజయవాడలో వరద బాధితులకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల విషయంలో వైఎస్ జగన్ సుదీర్ఘ సోషల్ మీడియా పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై టీడీపీ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది.

మీరు ఈ ట్వీట్ బెంగళూరులో ఉండి వేసారా? లండన్ లో ఉండి వేసారా? అని ఎద్దేవా చేస్తూ కౌంటర్ పోస్ట్ చేసింది. గత ఏడు రోజులుగా వరదలో కూడా బురద రాజకీయం చేస్తున్న నీ రోత రాజకీయానికి సమాధానాలు.. ఇవే అంటూ కౌంటర్ ఇచ్చింది. ముందుగా.. తమరు ఇస్తానన్న కోటి వరద బాధిత ప్రజలకు ఎప్పుడు ఇస్తున్నారు? అని ప్రశ్నించింది.

**8 లక్షల మంది ఆహారం**

చంద్రబాబు సమర్థతతో, ఈ ఒక్క రోజులో మూడు పూటలా కలిపి 8 లక్షల మందికి ఆహారం అందించాం. మంచి నీళ్ళు, పాలు వీటికి అదనం. ఇప్పటికే 66,454 కుటుంబాలకి నిత్యావసర వస్తువుల కిట్ పంపించాం. నీకు నిజంగా ఒక ప్రతిపక్ష నాయకుడి లక్షణం ఉంటే, పలానా ప్రాంతంలో, పలానా చోట ఆహారం అందలేదు అని సద్విమర్శ చేసే వాడివి. నీకు బురద చల్లటమే తెలుసు కాబట్టి, రోత ట్వీట్ వేశావ్.. ఇలాంటి నీచ రాజకీయం చేయటం, నీ ఒక్కడికే సాధ్యం జగన్.

**మతిమరుపు రోగం ఉంది కదా?**

మూడు రోజుల్లో కాదు, రెండు గంటల్లో 40 సెం.మీ వర్షం పడింది. ఫ్లాష్ ఫ్లడ్ వచ్చింది. ప్రజలు చక్కగా సహాయక శిబిరాల్లో ఉన్నారు. అన్ని సౌకర్యాలు వారికి అందుతున్నాయి. బెంగుళూరులో ఉండే నీకు ఇలాంటివి తెలిసే అవకాశం లేదు. నీ ఇసుక మాఫియా కోసం, అన్నమ్మయ్య డ్యాం కొట్టుకుపోయేలా చేసి, రాత్రికి రాత్రి 50 మందిని చంపేసావ్ గుర్తుందా? మతిమరుపు రోగం ఉంది కదా, గుర్తు ఉండదులే

**నీ డబ్బు పిచ్చ వల్లే ఈ ఘోరం!**

అసలు ఇదంతా ఎందుకు జరిగింది? నీ 5 ఏళ్ళ చేతకాని తనం, నీ డబ్బు పిచ్చ వల్ల జరిగింది. ఏడాది క్రితం బుడమేరుకి గండి పడితే నిద్ర పోయావ్. బుడమేరు గట్టు పై మట్టి అమ్ముకుని సొమ్ము చేసుకున్నావ్. బుడమేరు ఆక్రమించి, ఫ్లాట్లు చేసుకుని అమ్ముకున్నావ్. టిడిపి ప్రభుత్వం చేపట్టిన బుడమేరు ఆధునీకరణ పనులు ఆపేసావ్. బుడమేరు పేరుతో రూ.500 కోట్లు వెనకేసావ్.

**ఫ్లడ్ కుషన్ మైంటైన్ అవుతూనే ఉంది**

బెంగుళూరులో ఉండే నీకు తెలియదు అనుకుంటా, శ్రీశైలం, సాగర్, పులిచింతల గేట్లు ఎప్పటి నుంచో తెరిచే ఉన్నాయి. ఫ్లడ్ కుషన్ మైంటైన్ చేస్తూనే ఉన్నారు. నీ మొఖానికి ఫ్లడ్ కుషన్ అంటే కూడా తెలిసే అవకాశం లేదులే. నీ చేతకాని పాలన లాగా అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయేలా చేసి, 50 మందిని చంపలేదు. 17 రోజుల్లో పడాల్సిన వర్షం ఒక్క రోజులో పడటం వల్ల వచ్చిన ఉపద్రవం, దానికి తోడు నీ చేతకాని పాలనలో బుడమేరుకు గండి పడినా పట్టించుకోక పోవటం వల్ల వచ్చిన ఉపద్రవం ఇది. శుక్రవారం రాత్రి వర్షం పడితే, శనివారం ఉదయానికి అధికారులు ఫీల్డ్‌లో ఉన్నారు. NDRF, ఆర్మీ లాంటి వాళ్ళే ఆ వరదలో వెళ్ళలేని ప్రతికూల పరిస్థితి ఉంటే, వాలంటీర్లు ఎలా వెళ్తారు ? నీకు, నీ బులుగు మందకి ఎగురుకుంటూ వెళ్ళే విద్య ఏమైనా తెలుసా? బురద చల్లటం ఆపి, వాస్తవిక ప్రపంచంలో బ్రతుకు.

**వేల మంది ఉద్యోగులు గ్రౌండ్‌లోనే..**

నీకు బుర్ర లేదు, బుద్ధి లేదు. ప్రజలకు సత్వర సేవ చేయటం కోసం, అటు ముఖ్యమంత్రి కాని, ఇటు మంత్రి నాదెండ్లతో పాటు, ఇతర మంత్రులు కానీ పని చేస్తున్నారు. లోటు పాట్లు సరి చేసుకుంటున్నారు. ఇంట్లో తల్లి, చెల్లి పొడ కూడా గిట్టని నీకు, ఇలాంటివి అర్థం కాదులే. వేల మంది ఉద్యోగులు గ్రౌండ్ లో ఏడు రోజులుగా పని చేస్తుంటే, నీకు, నీ సాక్షికి కనిపించటం లేదు.

**నువ్వు ఎలాంటి సరుకులు ఇచ్చావ్?**

ప్రతి దానికి ఉక్రోషం చూపించకు.. అసహ్యంగా ఉంటుంది.. ఒక మాజీ ముఖ్యమంత్రిలా ప్రవర్తించు.. హుందాగా ఉంటుంది. మేము ఎలాంటి సరుకులు ఇస్తున్నామో, నువ్వు ఎలాంటి సరుకులు ఇచ్చావో ప్రజలు గమనిస్తున్నారు. నీ లాగా ఒక టమాటా, ఒక బంగాళదుంప ఇచ్చి చేతులు దులుపుకునే ప్రభుత్వం కాదు మాది. నీ ఘనకార్యాలు గత 5 ఏళ్ళు చూసాం కదా.

బీద అరుపులా? నీ కళ్ళు, చెవులు సరిగ్గా పని చేస్తున్నాయా ? ప్రజలకు ఏ కష్టం రాకుండా ప్రతి చిన్న విషయం చంద్రబాబు గారు పట్టించుకుని మరీ ఆ కష్టం తీరుస్తున్నారు. నీలాగా అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 50 మంది చనిపోతే, హైదరాబాద్ లో విందులు వినోదాలు, పెళ్ళిళ్ళు పేరంటాలకు వెళ్ళలేదు. డ్వాక్రా అక్కచెల్లెమ్మెల దగ్గర బలవంతపు విరాళాలా? ఇలాంటి గాలి ఆరోపణలు ఆపి, మనిషిలా బ్రతుకు. బెంగుళూరులో ఉండే నువ్వు ఆదుకునేది ఏంటి? నువ్వు ఆదుకోవు.. నిన్ను అడ్రెస్ లేకుండా చేసిన ప్రజల పై కక్ష తీర్చుకుంటున్నావ్. అయినా లండన్ లో స్థిరపడే నీకు, మా రాష్ట్రం గురించి, మా ప్రజల గురించి , ఆలోచించే గుణం ఎక్కడ ఉంటుంది? నీది కుళ్ళు రాజకీయం, శవ రాజకీయం.. కుతంత్రాలు చేసే రాజకీయం.. గత నాలుగు రోజులుగా శవాలు లేవట్లేదని అల్లాడి పోతున్నావు.. నీకు రాజకీయ నాయకుడి లక్షణాలే కాదు.. మనిషి లక్షణాలు కూడా లేవు. ఛీ.. ఛీ.." అని టీడీపీ కౌంటర్ ఇచ్చింది.

**– శివ శంకర్ చలువాది**
**జర్నలిస్ట్**



## కలిసుందామని లైంగికంగా దగ్గరై..

### ◆ మరో పెళ్ళికి సిద్ధపడ్డ వైసీపీ నేత!
### ◆ వినుకొండ యువతి పోలీసులకు ఫిర్యాదు



**వినుకొండ, మహానాడు:** వైసీపీ నాయకుడు అత్తర్ నాగూర్ వలి తనను లైంగికంగా దగ్గరై, రెండుసార్లు గర్భం తీయించి ఇప్పుడు వేరే అమ్మాయిని పెళ్ళి చేసుకునేందుకు సిద్ధమయ్యారని తనకు న్యాయం చేయాలని వినుకొండ పట్టణానికి చెందిన యువతి(27) శనివారం పోలీసులను ఆశ్రయించింది. పోలీసుల సూచనల మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం బాధితురాలు మీడియా ముందు తనకు జరిగిన అన్యాయాన్ని వివరించింది.

తనను నగ్నంగా వీడియో చిత్రీకరించి బెదిరించి, తనపై పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడ్డారని, ఎవరికైనా విషయం చెప్తే వీడియోలు బయటకు పంపుతానని తనని, తన తల్లిని బెదిరించి, వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు అండతో తనను లొంగదీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయమై తనకు న్యాయం కోసం గతంలో పోలీసులను ఆశ్రయించినా వారు అప్పటి ఎమ్మెల్యేకి భయపడి కేసు నమోదు చేయలేదని బాధితురాలు తెలిపింది. తనను తనపై, తన తల్లి పై ఇటీవల నాగూర్ వలి తన అనుచరులతో వచ్చి దారుణంగా కొట్టి చంపేస్తామని బెదిరించారని వెల్లడించింది. కాగా అత్తర్ నాగూర్ తనను కాదని, బాపట్ల జిల్లా, కొమ్మాలపాడుకి చెందిన మరో యూవతిని పెళ్లిచేసుకునేందుకు నిశ్చితార్థం చేసుకున్నారని, తనలా మరో అమ్మాయి జీవితం నాశనం కాకూడదనే తాను పోలీసులను ఆశ్రయించినట్టు తెలిపింది.

మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్‌లపై నమ్మకంతో కేసు నమోదు చేసి తనకి న్యాయం చేస్తారనే ఆశతో వచ్చానని రోదించింది. కాగా బాధితురాలి ఫిర్యాదును స్వీకరించి విచారణ చేపట్టినట్టు వినుకొండ పట్టణ సీఐ శోభన్ బాబు వెల్లడించారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | సోమవారం 09, సెప్టెంబర్ 2024

# కృష్ణా నది వరద ముంపు బాధితులకు ఆహారం

## - దాతృత్వాన్ని చాటుకున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేంద్రప్రసాద్

**తోట్లవల్లూరు, మహానాడు:**

పామర్రు నియోజకవర్గం, తోట్లవల్లూరు దగ్గర గల కృష్ణా నది వరద ముంపు బాధితులు 400 మందికి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ భోజనాలు పెట్టారు. అలాగే పాము లంక గ్రామ ప్రజలకు కూడా ఆటోలో భోజనాలు పంపించారు. తోట్ల వల్లూరు లోని జడ్పీహెచ్ స్కూల్లో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రంలో లంక గ్రామాల ప్రజలు ఉంటున్నారు. భోజనాలను బాధితులకు ఎమ్మెల్యే కుమార్ రాజా వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా రాజేంద్రప్రసాద్ కు ధన్యవాదాలు తెలిపారు. రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ... అకాల వరదతో కృష్ణానది లంక గ్రామాల ప్రజలు ఐదు రోజులుగా పునరావస కేంద్రాల్లో ఉంటున్నారని, వారికి ఏ లోటు లేకుండా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్ని రకాలుగా అండదండలుగా ఉంటూ మానవసేవే - మాధవ సేవగా భావిస్తున్నారని, పూర్తిగా పరిస్థితులు చక్కదిద్దుకునే వరకు ఈ ప్రజలను ఏ ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని రాజేంద్రప్రసాద్ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ల ప్రధాన కార్యదర్శి



వీరంకి గురుమూర్తి, రాష్ట్ర సగర సాధికార కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా, డి.పి.ఓ నాయక్, కొండాలమ్మ తల్లి గుడి మాజీ చైర్మన్ కొండ, నెక్కలపూడి మురళీ, కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ జక్క శ్రీనివాసరావు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





# కౌలు రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం

- అధికారుల నిర్లక్ష్యంతో ముందుకు సాగని ఈ క్రాప్ బుకింగ్
- పెమ్మసాని ముందు ఏ కరువు పెట్టిన కౌలు రైతులు
- వారంలోగా ఈ క్రాప్ పూర్తి కావాలని అధికారులకు పెమ్మసాని ఆదేశాలు

**గుంటూరు, మహానాడు:**

కౌలు రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం. ఈ క్రాప్ బుకింగ్ పూర్తికానిచోట్ల వారంలోగా పనులు పూర్తి కావాలి. రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదు అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలైన పొన్నూరు, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లోని వెంకటకృష్ణాపురం హాఫ్ పేట, అనుమర్లపూడి, తంగెళ్ళమూడి, శేకూరు, వీరనాయకునిపాలెం, సుందరయ్య కాలనీ, ముట్లూరు ప్రాంతాలలో పెమ్మసాని స్థానిక ప్రజా ప్రతినిధులు ధూళిపాల నరేంద్ర, బూర్ల రామాంజనేయులుతో కలిసి ఆదివారం పర్యటించారు.

ఈ సందర్భంగా నీట మునిగిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి పెట్టుబడి, నష్టం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వరద కారణంగా ఖరీఫ్ సీజన్ మొత్తం వృథాగా పోయిందని, కొన్ని సీజన్లలో సాగు నీరు అందక ఇబ్బందులు పడుతున్నామని పొన్నూరు నియోజక వర్గ రైతులు పెమ్మసానికి వివరించారు. కాగా, గతంలో పనులు ప్రారంభమై ఆగిపోయిన లిఫ్ట్ ఇరిగేషన్ తో పాటు మరో నూతన ఎత్తిపోతల పథకం ప్రతిపాదనాలపై ఇరిగేషన్ అగ్రికల్చర్ అధికారులతో రైతుల సమక్షంలోనే పెమ్మసాని మాట్లాడారు. త్వరలోనే ఆ ఎత్తిపోతల పథకాల అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తామని ఈ సందర్భంగా రైతులతో పెమ్మసాని చెప్పారు.

### ఈ క్రాప్ బుకింగ్ చేయలేదు

జగన్ ప్రభుత్వంలో కేవలం వైసీపీ నాయకులకు చెందిన పంటలను మాత్రమే ఈ క్రాప్ బుకింగ్ చేశారని, స్థానికంగా కొన్ని వేల ఎకరాలను ఈ క్రాప్ లోకి పొందుపరచలేదని పర్యటనలో భాగంగా పెమ్మసానికి పలువురు రైతులు విన్నవించుకున్నారు. దీంతో కేంద్ర సహాయ మంత్రి, ధూళిపాళ్ల అధికారులను పిలిచి వారంలోగా ఈక్రాప్ బుకింగ్ మొత్తం పూర్తి చేయాలని రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. రాబోయే సోమవారం ఒక అధికారిని పంచాయతీ కార్యాలయంలో నియమించి ఈక్రాప్ బుకింగ్ మొత్తం పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు కవులు రైతులకు సమస్య రాకుండా చూసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. అనంతరం ప్రతిపాడు నియోజకవర్గంలోని ముట్లూరు గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులుతో కలిసి పెమ్మసాని పరిశీలించారు. రైతులతో మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

### 330 మందికి కిట్లు అందజేత

సీఎస్ఆర్ నిధుల కింద పెమ్మసాని నేతృత్వంలో ముందుకొచ్చిన ఇండస్ టవర్స్ లిమిటెడ్ సంస్థ, వరద ప్రభావిత ప్రాంతమైన సుందరయ్య కాలనీలో దుప్పట్లు చీరలు లుంగీలు టవల్స్ తో కూడిన ఒక్కో కిట్ చొప్పున 330 మందికి కేంద్ర సహాయ మంత్రి చంద్రశేఖర్, ఎమ్మెల్యే ధూళిపాల్ల నరేంద్ర, ఇండస్ టవర్స్ లిమిటెడ్ సీఈవో గంటా దిలీప్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో తాను 4-5 రోజులుగా పర్యటిస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిద్రాహారాలు మాని మరీ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని వివరించారు. వరద బాధితులకు సమయానికి పాలు అందుతున్నాయి అంటే అది ధూళిపాళ్ల వంటి నాయకుడు అందుబాటులో ఉండబట్టే సాధ్యమైందని అన్నారు. వరద బాధితులకు అవసరమైన దుస్తులు తదితర సంబంధిత కిడ్స్ అందజేస్తున్న ఇండస్ట్ టవర్స్ నిర్వాహకులకు ఈ సందర్భంగా పెమ్మసాని ధన్యవాదాలు తెలిపారు. అలాగే, పెదకాకాని మండలం సుందరయ్య కాలనీలో సి ఎస్ ఆర్ నిధుల కింద ఇండస్ టవర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో దుస్తులు, దుప్పట్లు మంత్రి పెమ్మసాని పంపిణీ చేశారు.

# ఏపీలో మరో 4 రోజులు భారీ వర్షాలు!

**విజయవాడ, మహానాడు:**

మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా బలపడింది. ఇది ఉత్తర దిశగా కదులుతూ ఒడిశా, పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీరాల్లో సోమవారం నాటికి వాయుగుండంగా మారనుంది. ఆ తర్వాత మూడు రోజుల్లో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ ఉత్తర ఒడిశా, ఝార?ండ్, ఉత్తర ఛత్తీస్ గఢ్ మీదుగా ప్రయాణించే అవకాశముంది. దీని ప్రభావంతో ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు, ఆది, సోమవారాల్లో కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. రాయల సీమలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని భావిస్తున్నారు. ఇటు ఏలూరు, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆదివారం



విజయవాడ నగరంలో మరోసారి భారీవర్షం కురిసింది. సహాయ కార్యక్రమాలకు అంతరాయం ఏర్పడింది. జక్కంపూడి కాలనీ, అంబాపురం వెళ్లే రూట్లో ఇంకా నీళ్లున్నాయి. కృష్ణా జిల్లాలో విస్తారంగా వానలు పడుతున్నాయి.






# వరద బాధితులకు ఐఎంఏ అండ

- 40 వాటర్ ప్రెషర్ పంపులు పంపిణీ

**గుంటూరు, మహానాడు:**

విజయవాడ వరద ప్రభావిత బాధితులకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు బ్రాంచ్ అండగా నిలిచింది. ఇటీవల ముఖ్యమంత్రి సహాయ నిధికి దాదాపుగా 13 లక్షల రూపాయలు అందించారు. తాజాగా ఇళ్ళలో పేరుకుపోయిన బురద తొలగించేందుకు అవసరమైన 40 వాటర్ ప్రెషర్ మెషీన్లను అగ్నిమాపక శాఖకు అందించి, మేము సైతం అంటూ గుంటూరు వైద్యులు అండగా నిలిచారు. స్థానిక గుంటూరు మెడికల్ హాలు నుంచి మెషిన్ లను లారీలలో విజయవాడ లోని అగ్నిమాపక శాఖ ప్రధాన కార్యాలయానికి తరలించారు. అక్కడ అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్‌కు స్వయంగా ఐఎంఏ గుంటూరు బ్రాంచ్ సెక్రటరీ డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా గుంటూరు మెడికల్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో

ఐఎంఏ ఏపి అధ్యక్షులు( ఎలక్ట్ )డాక్టర్ నంద కిషోర్ మాట్లాడుతూ విజయవాడ కు ఊహించనంత వరద వచ్చింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు మావంతు సాయం అందించేందుకు ముందుకొచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి కె. కృష్ణారెడ్డి ఐఎంఏ గుంటూరు బ్రాంచ్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు డాక్టర్ నూతక్కి శ్రీనివాస్, డాక్టర్ వెలాగా మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి మల్లన్న ఆలయానికి అఘోరీ

**సిద్దిపేట,మహానాడు:**

అఘోరాల గురించి చాలా మందికి తెలుసు. గురించి చాలా మందికి తెలుసు. బంధాలు, అనుబంధాలను విడిచిపెట్టి హిమాలయాల్లో శివుడి కోసం తపస్సులు చేస్తూ జీవనం సాగిస్తుంటారు. అయితే అఘోరాల మాదిరిగానే అఘోరీలు కూడా ఉంటారని చాలా తక్కువ మందికి తెలుసు. అందుకే తాజాగా కొమురవెల్లి మల్లన్న ఆలయంలో అఘోరీ ప్రత్యక్షం కాగానే అందరూ ఆశ్చర్యంగా తిలకించారు.

తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట జిల్లా కొమురవెల్లి గ్రామంలోని కొండపై ఈ ఆలయం ఉన్నది. కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంగా, కొమురవెల్లి మల్లన్న దేవాలయంగా ఈ ఆలయం ప్రసిద్ది చెందింది. ఇక్కడకు భక్తులు వేల సంఖ్యలో వస్తుంటారు. కొమురవెల్లి మల్లన్న స్వామిని బండ సొరికలో వెలసిన దేవునిగా కీర్తిస్తారు. సుతిమాను గుండు మీద త్రిశూలం ఉంటుంది. దాని ప్రక్కనే రేణుకా ఎల్లమ్మ దేవాలయం ఉంటుంది.

ఈ ఆలయానికి 15 కిలోమీటర్ల దూరంలో పోచమ్మ దేవి ఆలయం ఉంది. మల్లన్న ఆలయానికి వచ్చిన వాళ్ళు ఇక్కడికి కూడా వచ్చి దర్శనం చేసుకుంటారు. తాజాగా మహిళా అఘోరీ కొమురవెల్లి దేవాలయానికి వచ్చింది. ఆమెను భక్తులు ఆశ్చర్యంగా చూశారు.




# వరద బాధితుల మధ్య నేటి చంద్రబాబు

- విలాసవంతమైన ప్యాలెస్‌లో నాటి సీఎం జగన్
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**మంగళగిరి, మహానాడు:**

జగన్ రెడ్డి రాష్ట్రంలో బురద రాజకీయం చేస్తున్నారు... జగన్ బెంగళూరు ప్యాలస్‌లో ఉంటూ పంచభక్ష్య పరమాన్నాలు తింటూ.. విజయవాడలో వరద బాధితుల మధ్య మోకాళ్ళ లోతులో పర్యటిస్తూ.. బాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్న చంద్రబాబును విమర్శించడం జగన్ దగుల్బాజీ తనానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. ఈ మేరకు ఆయన టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బుడమేరు వరదలు రావడానికి కారణం జగనే అని రాష్ట్ర ప్రజలు అంటున్నారు.. దానికి సమాధానం చెప్పే దమ్ముందా.. చంద్రబాబు నాయుడు రోజుకు 22 గంటలు పని చేస్తూ.. గంట, రెండు గంటలు మాత్రమే నిద్రపోతున్న దార్శకుని చంద్రబాబును జగన్ విమర్శిస్తున్నారు... అది నోరా-తాటి మట్టా అని అన్నారు. పాస్పోర్ట్ అనుమతి రాలేదు గనుక తప్పనిసరి పరిస్థితులల్లో గంటా, రెండు గంటలు జగన్ బాధితులను పరామర్శించారు.

లండన్ వెళ్ళి కూతురుని పలకరించటానికి ఐదు సంవత్సరాల పాస్ పోర్ట్ కావాలని ఒత్తిడి చేయడానికి అసలు కారణం ఏంటి? పాస్ పోర్టు అనుమతిపై జగన్ వ్యవహరిస్తున్న తీరును చూస్తే అనుమానం కలుగుతోంది. జగన్ లండన్ వెళ్లితే తిరిగి వస్తారని గ్యారెంటీ లేదు. విజయ మాల్యా, నీరజ్ మోడీ తరహాలో లండన్‌లోనే జగన్ స్థిరపడిపోవాలని అనుకుంటున్నావా..? నిన్న (శనివారం) బెంగళూరు తన రాజమహల్‌లో స్థానిక కాంగ్రెస్ నాయకులకు విందు ఇచ్చి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నం చేసిన విషయం వాస్తవం కాదా..! మీకు ధైర్యం ఉంటే కాంగ్రెస్ నాయకులతో ఏమి మాట్లాడారో చెప్పండి.. జగన్ "ఇండియా కూటమి"లో చేరడానికే బెంగుళూరులో కాంగ్రెస్ నేతలతో సమావేశం అయ్యారు.



అన్నమయ్య డ్యాం కొట్టుకుపోవడానికి కారణం జగనే.. ఇసుక మాఫియా లబ్ధి కోసమే 33 మంది చనిపోవడానికి జగన్ కారకుడైయ్యాడు. అన్నమయ్య వరదలల్లో గిరి ప్రసాద్ అనే పూజారి కుటుంబానికి చెందిన 9 మంది చనిపోవడానికి జగన్ అసమర్ధతే కారణం. ప్రకాశం బ్యారేజీ గేట్లు దెబ్బతినడానికి కారణం మీరు కాదా..? బ్యారేజీ గేట్లను 4 పడవలు ఢీ కొట్టడంలో జగన్, సజ్జల కుట్ర ఉంది. ఆ పడవలు వైసీపీ నాయకులు మాజీ ఎంపీ, సురేష్, తలశిల రఘురాం అనుచరులవే అని బయట పడింది. దీనిపై పోలీసులు దర్యాప్తు చేసి కుట్ర వెలికి తీయాలి.

విజయవాడలో వచ్చిన వరదలకు అనేక మంది నాయకులు, హీరోలు, సామాన్య ప్రజలు విరాళాలు అందించారు. వరదల్లో ఇంత నష్టం జరిగిన రూ.లక్షల కోట్లు సంపాదించిన జగన్ కోటి రూపాయలు విరాళం ఇవ్వటం.. అది కార్యకర్తల ద్వారా పంపిణీ చేయడం హాస్యాస్పదం. అనేక కంపెనీలు కలిగిన జగన్.. ఒక్కొక్క కంపెనీ చొప్పున రూ.కోటి ఇవ్వలేరా..? బురద రాజకీయం చేస్తున్న జగన్ కు రాష్ట్ర ప్రజలు సరైన సమాధానం చెప్పారు. చంద్రబాబు 9 రోజుల నుండి కలెక్టర్ కార్యాలయంలోనే ఉండి ఆయన చేస్తున్న పని తీరును కేంద్ర మంత్రులతో సహా అభినందిస్తున్నారు. వైసీపీ నాయకులకు ధైర్యం ఉంటే ప్రజా క్షేత్రంలోకి రావాలని వర్ల రామయ్య సవాల్ చేశారు.





# నిత్యావసరాల సరఫరా కొనసాగుతోంది...

- ముంపు ప్రాంతాల్లో మంత్రి నారాయణ పర్యటన

**విజయవాడ, మహానాడు:**

ఓల్డ్ రాజరాజేశ్వరి పేట లో వరద మంపులో ఉన్న ప్రాంతాల్లో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పర్యటించారు.
మున్సిపల్ శాఖ డైరెక్టర్ హరి నారాయణన్, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి బాధితుల ఇంటికి వెళ్ళి మంత్రి సమస్యలు తెలుసుకున్నారు. ఇళ్ళల్లోకి నీరు ఎక్కడివరకూ ప్రవేశించిందో స్వయంగా పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సుమారు రెండు గంటల పాటు వరద నీటిలో పలు ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే.. వరద ముంపు ప్రాంతాల ప్రజలకు ఆహారం, మంచినీరు, నిత్యావసరాలు సరఫరా చేస్తున్నాం. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో వరద నీరు ఉంది. రేపు సాయంత్రానికి ఓల్డ్ ఆర్.ఆర్ పేట లో నీరు మొత్తం బయటికి వెళ్ళిపోతుంది.

ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉన్న చోట్ల మోటార్ల తో తోడి వేస్తున్నాం. వరద తగ్గిన ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయి.

11

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | సోమవారం 09, సెప్టెంబర్ 2024

## సాగర్ కుడి కాలువలో గల్లంతైన యువకుడు మృతి!







వినుకొండ, మహానాడు:
బొల్లాపల్లి మండలం, సంగం బ్రిడ్జి తండా వద్ద సాగర్ కుడి కాల్వలో రామవాత్ రవినాయక్ అనే యువకుడు గల్లంతయ్యాడు. శుక్రవారం రాత్రి వినుకొండ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో విధులు ముగించుకుని స్వగ్రామానికి బైక్‌పై బయలుదేరాడు. సమీప గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అతనిని కాలువలోకి తోసేసినట్టు కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ బండ్లమోటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన పై పోలీసులు విచారణ చేపట్టారు. రవి నాయక్ మృతదేహాన్ని ఆదివారం ఉదయం ప్రకాశం జిల్లా పుల్లల చెరువు మండలం సిద్ధన పాలెం వద్ద కాలువ లాకుల వద్ద గుర్తించి బయటకు తీశారు.




ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం తిమ్మినేనిపాలెం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు వాగుని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం తిమ్మినేనిపాలెం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు వాగుని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



విజయవాడ నగరం ఫ్రూట్ మార్కెట్ సమీపంలో 8 ట్రాక్టర్లతో వరద బాధితుల కోసం ఆహారం పొట్లాలను తరలిస్తున్నారు. ఈ సందర్భంగా అక్కడికి వెళ్లి వరద బాధితులకు అందిస్తున్న ఆహారంను పరిశీలించిన మంత్రి సవిత



చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ.లక్ష చెక్కులను పంపిణీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.కోటి విరాళం అందజేసిన CREDAI ప్రతినిధులు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చెక్కును అందజేసిన ప్రతినిధులు.



మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాముతో కలిసి బుడమేరు ముంపు ప్రాంతాలైన నందివాడ మండలంలోని చేగుర్తిపాడు, పుట్టగుంట తదితర గ్రామాల్లో మర పడవలు, ట్రాక్టర్లలో ప్రయాణం చేస్తూ పర్యటించారు.




## వరద బాధితులకు రైల్వే ఉద్యోగి రూ.లక్ష విరాళం

గుంటూరు, మహానాడు:
వరద బాధితులను ఆదుకోవడంలో పెమ్మసాని చంద్రశేఖర్ స్ఫూర్తితో పలువురు దాతలు స్పందిస్తున్నారు. బాధితులకు అండగా నిలిచేందుకు ముందుకొస్తున్నారు. గుంటూరుకు చెందిన రైల్వే రిటైర్డ్ ఉద్యోగి సత్యనారాయణ మూర్తి, ఆయన కుటుంబీకులు కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ. లక్ష ప్రకటించారు. దీనికి సంబంధించిన చెక్కును గుంటూరులోని ఎంపీ కార్యాలయంలో గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కి ఆదివారం అందించారు. వరద బాధితులకు సహకారం అందించిన సత్యనారాయణ మూర్తి కుటుంబాన్ని పెమ్మసాని అభినందించారు.

## మానవత్వం చాటుకున్న శ్రీ హర్షిని విద్యాసంస్థల చైర్మన్

- గోరంట్ల రవి కుమార్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు

విజయవాడ, మహానాడు:
వాయుగుండం ప్రభావంతో విజయవాడలో కురిసిన భారీ వర్షాలకు అనేక ప్రాంతాలు నీట మునిగాయి. వరద నీరు పోటెత్తడంతో విజయవాడలోని పలు ప్రాంతాల్లో సాయం కోసం ప్రజలు ఎదురుచూపులు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో వరద బాధితులకు సాయం అందించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు ఒంగోలులోని శ్రీ హర్షిని విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ స్పందించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సమక్షంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును గోరంట్ల రవికుమార్ కలిశారు. వరద బాధితుల సహాయార్థం శ్రీ హర్షిని విద్యాసంస్థల తరపున 10 లక్షల విరాళాన్ని ముఖ్యమంత్రికి అందించారు.



వరద బాధితులకు సాయం అందించేందుకు ముందుకు వచ్చిన గోరంట్ల రవికుమార్ ను సీఎం, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అభినందించారు.

## వెగటు పుట్టిస్తున్న జగన్ బురద రాజకీయం!

- వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు

వేమూరు, మహానాడు:
బెంగుళూరు ప్యాలెస్‌లో కూర్చుని వరదలపై జగన్ చేస్తున్న బురద రాజకీయం వెగటు పుట్టిస్తోంది... వైసీపీ తీరు మారకపోతే జగన్, ఆయన పార్టీ కూడా బుడమేరు బురదలో కొట్టుకుపోవడం ఖాయం. ఎనిమిది రోజులుగా ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలకు అండగా నిలబడ్డారు. ప్రభుత్వ సహాయ చర్యలతో ప్రజలు సాంత్వన పొందుతున్నారు. ప్రజలు ప్రభుత్వ చర్యలను మెచ్చుకోవడాన్ని చూడలేని జగన్... విషపు ఆలోచనలతో వికృత ప్రచారం



చేస్తున్నారని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఆదివారం విలేఖర్లతో మాట్లాడారు. ప్రజల్లో ఆకలి మంటలు కాదు... ప్రభుత్వ చర్యలతో పరిస్థితులు చక్కబడుతున్నాయనే నీ కడుపుమంట మీ ప్రకటనల్లో కనిపిస్తోంది. పార్టీ ఉనికి కోసం ట్విట్టర్ లో రెట్టలు మాని.... నువ్వు పార్టీ నుంచి విరాళంగా ప్రకటించిన రూ.1 కోటి సాయం ఏమయ్యిందో చెప్పు? ఇంకా ఎందుకు ప్రభుత్వానికి జమచేయలేదో చెప్పు? ఒక వేళ బాధితులకు ఇచ్చి ఉంటే ఆ వివరాలు ప్రకటించు. లేదంటే అది కూడా ఫేక్ అని ఒప్పుకుని క్షమాపణ చెప్పు. చేతనైతే ప్రజలకు సాయం చేయాలి తప్ప ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు సరికాదు.

# వరద నష్టంపై కేంద్రానికి ప్రాథమిక నివేదిక

(మొదటిపేజీ తరువాయి..)
ఈ రోజు ఏడో రోజు చాలా బాధేస్తోంది. చాలా ప్రాంతాల్లోని ప్రజలను చూస్తే గుండె తరుక్కుపోతోంది. ఈరోజు న్యూ రాజరాజేశ్వరిపేటకు వెళ్ళాను. ఆ ప్రాంతంలో ఇప్పటికీ నాలుగు అడుగుల నీరు ఉంది. ఆవేశం ఉంది.. బాధ ఉంది.. వారికి మాపై నమ్మకముంది. ఆ నమ్మకమే మా బాధ్యతను పెంచే పరిస్థితికి వచ్చింది.

### బుడమేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం

బుడమేరు గండ్లు పూడ్చినప్పటికీ 1.01 టీఎంసీ నీళ్ళు విజయవాడలో ఉన్నాయి. మళ్ళీ వర్షం పడింది. దీంతో నీళ్ళు పెరిగాయి. ఇన్‌ఫ్లో ఆగింది. అవుట్‌ఫ్లోను పెంచాం. అయితే వర్షంవల్ల పెరిగింది. రేపటికి సంబంధించి ఈసీఎండబ్ల్యూఎఫ్ లెక్క ప్రకారం బుడమేరు ప్రాంతంలో 0.38 టీఎంసీల నీళ్ళు వస్తాయని.. అదేవిధంగా విజయవాడకు 0.09 టీఎంసీల నీళ్ళు వస్తాయని అంచనా ఉంది. ఈ పరిస్థితులే తలెత్తితే మనం మేనేజ్‌చేసుకోవచ్చు. ఐఎండీ ప్రకాం బుడమేరు ప్రాంతంలో 1.86 టీఎంసీల నీళ్ళు వస్తాయని అంటున్నారు. ఈ పరిస్థితి తలెత్తితే ఎలా ఎదుర్కొవాలనేదానిపై ఇప్పటి నుంచే పనిచేస్తున్నారు. బ్రీచ్ క్లోజ్ చేశారు. ఎత్తు పెంచుతున్నారు. ఇందుకు రాత్రింబవళ్లు పనిచేస్తున్నారు. సిటీకి కూడా 0.37 టీఎంసీల నీళ్ళు వచ్చే అవకాశముందని ఐఎండీ చెబుతోంది. నేను ఎక్కడికెళ్ళినా అక్కడి ప్రజలు ఒకటే అడిగారు. మేం నిద్రలేని రాత్రుళ్లు గడిపాం. మీరు ఎలాగైనా బుడమేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపమని అడిగారు. ఎట్టి పరిస్థితిల్లోనూ ఇలాంటి సమస్య రాకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక రూపొందిస్తాం.

### 66,454 మందికి రేషన్‌ను చేర్చగలిగాం...

కేంద్రానికి వరద నష్టంపై మొదటి నివేదికను పంపాం. దీనిప్రకారం రూ. 6,880 కోట్లు అడిగాం. ఆదివారం బ్రేక్‌ఫాస్ట్‌ను 4,17,080 మందికి పంపాం. లంచ్‌ను 2,95,970 మందికి, డిన్నర్ 1,47,300 మందికి పంపించాం. అదే విధంగా నీటి బాటిళ్లను, పాలను, బిస్కట్ ప్యాకెట్లు, క్యాండిళ్ళు, అగ్గిపెట్టెలు కూడా పంపించాం. ఆదివారం 46,454 మందికి రేషన్ ఇచ్చారు. మొత్తం 66,454 మందికి రేషన్ ను చేర్చగలిగాం. నిత్యావసర సరుకులు పొందేందుకు ఆధార్ కూడా అవసరం లేదు. ఫింగర్ ప్రింట్, ఐరిస్ చాలు. మేము చాలాకష్టపడి మీకు పంపిస్తున్నాం. ఎవరైనా మోసం చేస్తే చొక్కా పట్టుకొని తీసుకోండి. మా అధికారులు ఎక్కడా ఇలాంటి పనిచేయరు. కానీ.. మెకానిజంలో చివరి మైలులో ఎవరైనా కక్కుర్తిపడినా డిమాండ్ చేసి తీసుకోవాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. డ్రై ఫుడ్ కూడా పంపిస్తున్నాం. ఇదికూడా డిమాండ్ చేసి తీసుకోవాలి. కూరగాయలైతే మొత్తంమీద 61 వేల కిలోల కూరగాయలు, ఆకుకూరలు అమ్మారు. ఇప్పటికి ఫైర్ ఇంజిన్లతో 15,470 ఇళ్ళను క్లీన్ చేశాం. 110 ఫైర్ ఇంజిన్లు పనిచేస్తున్నాయి. రోడ్లను కూడా క్లీన్ చేస్తున్నారు. పెద్దఎత్తున పారిశుద్ధ్య కార్యక్రమాలు జరుగుతున్నాయి. 184 వైద్య శిబిరాలు పనిచేస్తున్నాయి. ఈ శిబిరాల ద్వారా ఇప్పటికి 67,706 మందికి సేవలందించారు.

### ఇంటింటికీ నిత్యావసర సరుకులు చేర్చుతాం

104 ఎన్‌డీఆర్ఎఫ్, 15 ఎస్‌డీఆర్ఎఫ్, 39 ఫిషరీస్ బోట్లు ఆదివారం కూడా పనిచేస్తున్నాయి. 42 డ్రోన్లు పనిచేస్తున్నాయి. ఈ డ్రోన్లను ఆహార పంపిణీకి, సర్వైలెన్స్‌కి, స్ప్రేయింగ్‌కి పనిచేస్తున్నాయి. 834 వాహనాలు రోజూ పనిచేస్తున్నాయి. వీటికి తోడు నిత్యావసర సరుకులను ప్రజలకు చేరవేసేందుకు ప్రత్యేకంగా 1200 వాహనాలు పనిచేస్తున్నాయి. ప్రజాభిప్రాయం మేరకు వ్యయప్రయాసలకోర్చి ఇంటింటికీ నిత్యావసర సరుకులను చేరవేస్తాం. మరోవైపు 28 మంది మరణించారు. 26 మందికి సంబంధించి సెటిల్‌మెంట్ కూడా చేశాం. ఇప్పటివరకు 71 పశువుల కళేబరాలను డిస్పోజ్ చేశాం. వివిధ మార్గాల ద్వారా ప్రజాభిప్రాయం తీసుకుంటున్నాం. ఆహార నాణ్యతకు సంబంధించి 71 శాతం మంది బాగుం దన్నారు.

శానిటేషన్ వర్క్‌లు అయితే 61 శాతం మంది బాగుందన్నారు. విద్యుత్ సరఫరా బాగుందని 83.5 మంది బాగుందన్నారు. నీటి సరఫరా 84 శాతం మంది బాగుందన్నారు. శానిటేషన్‌ను ఇంప్రూవ్ చేయాల్సి ఉంది. అంటువ్యాధులు ప్రబలకుండా ఎక్కువ శ్రద్ధపెడుతున్నాం. ఎంత డబ్బయినా ఫర్వాలేదు.. ప్రజలు ఎక్కడా ఇబ్బందిపడకూడదనేది మా ఆలోచన. ప్రజలకు అవసరమైన ప్లంబర్, మెకానిక్, ఎలక్ట్రీషియన్ తదితరుల సేవలను అందించేందుకు కృషిచేస్తున్నాం. పేదవారిపై భారం పడకుండా సేవలందించేలా చూస్తున్నాం.

అయితే అర్బన్ కంపెనీ పరిధిలో విజయవాడలో తక్కువమంది ఉన్నారు. మనం ట్రైన్ చేసిన వారు 500 మందివరకు ఉన్నారు. వీరిని కూడా పిలిపించి.. అర్బన్ కంపెనీతో అనుసంధానించాం. ఇంకా అవసరమైతే మరికొందరు అందుబాటులో ఉండేలా చూస్తాం. ఉచితంగా భోజన, వసతి సౌకర్యాలు కల్పించి వారిద్వారా సేవలందేలా చేస్తాం. అవసరమైతే కొంత సబ్సిడీ ఇచ్చయినా సరే పేదవారిపై భారం పడకుండా సేవలందించేలా చూస్తాం. ఇదో వినూత్న కార్యక్రమం. దీనివల్ల చాలా సమస్యలు పరిష్కారమవుతాయి. రెండు లక్షల ఇళ్ళలో 1,40,000 డౌన్ ఫ్లోర్‌లో ఉన్నాయి. ఇవన్నీ తడిసిపోవడం, వస్తువులు, ఫర్నిచర్ వంటివన్నీ పాడయ్యాయి. ఈ ఇళ్ళకు చాలా మంది అవసరమవుతారు. ఉపాధి కల్పించేందుకు వర్చువల్ వర్కింగ్‌ను కూడా ప్రోత్సహిస్తాం. అదే విధంగా డిజిటల్ సాధికారత శిక్షణ ఇస్తాం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మెరుగైన నిర్ణయాలు తీసుకొని, అమలుచేసేందుకు కృషి చేస్తాం.

### నేటి నుంచి నష్ట గణన

వరద ప్రభావిత ప్రాంతాల్లో సోమవారం నుంచి నష్ట గణన ప్రక్రియను ప్రారంభమవుతుంది. ఇందు కోసం బయటినుంచి ఎన్యూమరేటర్స్‌ను పిలిపించాం. వారందరికీ ఆదివారం శిక్షణ ఇస్తాం. ఇళ్ళు, దుకాణాలు.. ఇలా అన్నింటినీ ఎన్యూమరేట్ చేసి నష్టాన్ని అంచనా వేసి, బాధితులకు వీలైనంత వరకు న్యాయం చేస్తాం. వారం రోజుల్లో ఇన్సూరెన్స్ సెటిల్‌మెంట్స్ పూర్తయ్యేలా చేస్తాం. ఏ మాత్రం అశ్రద్ధ చేయకుండా ఈ ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడానికి కార్యక్రమాలు చేపడుతోంది. చాలామంది బురదలో ఉండి ఉండి మానసికంగా ఆందోళన చెందే పరిస్థితి వచ్చింది. వీరు బయటకు వెళ్ళడం వల్ల ఆందోళన కొంత తగ్గుందని భావించి ఉచితంగా బస్సు సర్వీసులు కూడా నడుపుతున్నాం.

ఎన్నివిధాలా ప్రయత్నించాలో అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాం. బాధితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. ఇంకా ఏవైనా సలహాలు వస్తే వాటిని కూడా తీసుకొని ముందుకెళ్తాం.

ఆదివారం వార్డు నెం.45లోని కోవెల్ అపార్ట్‌మెంట్ అసోసియనేషన్ వారు రెండు లక్షల 21 వేల 116 రూపాయలు విరాళం అందించారు. బాధితులు కూడా ముందుకొచ్చి సహాయమందిస్తున్నారు. బాధితులకు అందరూ సమష్టిగా అండగా నిలవాల్సిన ఈ పరిస్థితిలో ప్రజా విద్వేష చర్యలకు పాల్పడిన ఎవరైనా సరే ప్రజాజీవితంలో, రాజకీయాల్లో ఉండటానికి వీల్లేదు.

జనం గుండె చప్పుడు

మహానాడు


www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | సోమవారం 09, సెప్టెంబర్ 2024

# ప్రతి బాధితునికీ న్యాయం జరగాలి

- నిబద్ధతతో వాస్తవ గణాంకాలను నమోదుచేసి సహాయమందిద్దాం.
- ముంపు నష్టగణన ఎన్యూమరేషన్ బృందాలకు
- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్‌పీ సిసోడియా దిశానిర్దేశం

**విజయవాడ,మహానాడు:**
భారీ వర్షాలు, వరద ముంపుతో నష్టపోయిన ప్రతిఒక్కరికీ న్యాయం జరగాల్సిన అవసరముందని.. ప్రభుత్వం కూడా ఇదే ఆలోచనతో ముందుకెళ్తోందని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, భూపరిపాలన, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్) ఆర్‌పీ సిసోడియా అన్నారు.



వరద ముంపు నష్టాలను నమోదు చేసేందుకు ఏర్పాటుచేసిన బృంద సభ్యులకు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, భూపరిపాలన, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్) ఆర్‌పీ సిసోడియా నేతృత్వంలో స్థానిక తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సిసోడియా మట్లాడుతూ విజయవాడ నగరం, గ్రామీణ ప్రాంతాల్లో 170 సచివాలయాల పరిధిలో రెండు లక్షల 30 వేలకు పైగా నివాసాల్లో నష్టాన్ని గణించనున్నట్లు తెలిపారు. విజయవాడ రూరల్ మండలంలోని ఐదు గ్రామాలు సైతం నష్ట పోయాయన్నారు. అపారమైన వరద నష్టం అంచనాలో 149 మంది తహశీల్దార్లతో సహా పలువురి సేవలు వినియోగించుకుంటున్నామని, వీరందరినీ వివిధ జిల్లాల నుండి తీసుకోవడం జరిగిందన్నారు. గణనలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ప్రతి వార్డుకు ఒక ఐఏఎస్ అధికారి పర్యవేక్షిస్తారన్నారు. ఒక వార్డు లేదా గ్రామ సచివాలయం పరిధిలో 10 గణన బృందాలు ఉంటాయని.. ఈ బృందాలు ఇంటింటి సర్వే నిర్వహించి అవసరమైన సమాచారాన్ని ఇళ్లు, వాణిజ్య వ్యాపార సంస్థల నుంచి తీసుకుంటారని సిసోడియా స్పష్టం చేశారు. కమర్షియల్ ఎస్టాబ్లిష్ మెంట్ల నష్టం గణన కోసం





200 బృందాలను ఏర్పాటు చేశామన్నారు.

నష్టపోయిన వారందరికీ పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా గణన పూర్తిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు ఆదేశించారని, ప్రభుత్వపరంగా నిర్వహించే కార్యక్రమానికి బాధితులు పూర్తిసహకారం అందించాలని కోరారు. మొత్తం సమాచారాన్ని బాధితుల సమక్షంలోనే ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో నిక్షిప్తం చేస్తారని సిసోడియా పేర్కొన్నారు.
బాధితులు ఎంతో ఆవేదనతో ఉంటారని.. వారి బాధను అర్థంచేసుకొని మనస్ఫూర్తిగా సహాయసహకారాలు అందించి, కష్టం నుంచి గట్టెక్కేలా చేయడంలో ఎన్యూమరేషన్ బృంద సభ్యులు కీలకంగా వ్యవహరించాలని సిసోడియా సూచించారు. అదనపు సిసిఎల్ ఎ.ప్రభాకర్ రెడ్డి మూడు రోజుల కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారన్నారు.
శిక్షణ కార్యక్రమంలో మహిళాభి వృద్ధి, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి ఎ.సూర్య కుమారి, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, ఎన్యూమరేషన్ బృందాలు పాల్గొన్నాయి.

## వరద బాధిత ప్రాంతాల్లో
# వ్యాధులపై నేటి నుండి ఇంటింటి సర్వే

- నాలుగు రోజుల సర్వే కోసం 150 వైద్య బృందాల ఏర్పాటు
- సర్వే సిబ్బందికి శిక్షణ అందించిన వైద్య ఆరోగ్య శాఖ
- వరద పీడిత ప్రజలకు మానసిక స్థైర్యాన్ని కూడా కల్పించాలన్న మంత్రి సత్యకుమార్ యాదవ్
- మానవతా ధృక్పథం, ఉద్యోగ బాధ్యతతో సర్వే నిర్వహించాలన్న మంత్రి




**విజయవాడ,మహానాడు:**
విజయవాడలో భారీ వర్షాలతో వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో వ్యాధుల వ్యాప్తిపై రాష్ట్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సోమవారం నుండి ఇంటింటి సర్వే చేపట్టనుంది. నాలుగు రోజుల పాటు సాగే ఈ సర్వేను నిర్వహించేందుకు 150 వైద్య బృందాల్ని నియమించారు. ప్రతి బృందంలో ముగ్గురు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఒక ఎఎన్ ఎం ఉంటారు.వరద ముంపు పూర్తిగా తొలగిన 32 మునిసిపల్ వార్డుల్లో ఈ సర్వే జరుగనుంది.

ఈ 32 వార్డుల్లో మొత్తం 149 వార్డు సచివాలయ కేంద్రాలు ఉన్నాయి. ఈ మేరకు ప్రతి సిహెచ్‌వో ఈ నాలుగు రోజుల్లో 300 నుండి 400 కుటుంబాల్లోని సభ్యుల ఆరోగ్య వివరాల్ని సేకరిస్తారు. దగ్గు, జలుబు, జ్వరం, బీపీ, మధుమేహం, చర్మ వ్యాధులు, పాము మరియు తేలు కాట్లు, గాయాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తారు. ఇప్పటి వరకు ఆరోగ్య శాఖ అందజేసిన లక్షకు పైగా అత్యవసర మందుల కిట్లు లభ్యత, మందుల అవసరాలకు సంబంధించిన సమాచారాన్ని సిహెచ్వోలు ఈ సర్వేకోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో పొందుపరుస్తారు.

కుటుంబ సభ్యులు అందించిన సమాచారం మేరకు వ్యాధి తీవ్రతను బట్టి సమీపంలోని అర్బన్ పిహెచ్ సీకి కానీ, మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలకు, ప్రభుత్వాసుపత్రులకు పంపిస్తారు. కిట్లు అందని వారికి వెంటనే సిహెచ్వోలు అందిస్తారు. కిట్లలో లేని ప్రత్యేక మందులు ఏమైనా అవసరమైతే వాటిని మరుసటి రోజు ఆయా సచివాలయాలకు సంబంధించిన ఎఎన్ ఎంలు ఆయా కుటుంబాలకు అందజేస్తారు.

ఈ ఇంటింటి సర్వే ద్వారా విజయవాడను అతలాకుతలం చేసిన భారీ వర్షాలు, వరదల వలన ఎటువంటి వ్యాధులు, ఏయే ప్రాంతాల్లో అధికంగా ప్రబలుతున్నాయో తెలుసుకుని ఆ మేరకు వైద్య సహాయం అందించడానికి వీలవుతుందని వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

గత యాభై సంవత్సరాలుగా చూడని విపత్తును విజయవాడ ప్రజలు ఎదుర్కొంటున్నారని, ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్న సందేశాన్ని ప్రజలకు అందించడానికి ఈ సర్వే చేపట్టి, ఆమేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు.

ఇంటింటి సర్వే చేపట్టనున్న సిహెచ్వోలకు మంత్రిత్వ శాఖ నేడు విజయవాడలో నిర్వహించిన శిక్షణా శిబిరంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ సర్వే లక్ష్యాల్ని వివరించారు. విపత్తుకు గురైన సాటి ప్రజల్ని ఆదుకోవడం మానవతా వాదమని, దీంతోపాటు వైద్య సిబ్బందికి అవసర సమయాల్లో ప్రజలకు తగు సేవలు అందించాల్సిన బాధ్యత కూడా ఉందని....ఈ మేరకు ఈ నాలుగు రోజుల సర్వేను చిత్తశుద్ధితో నిర్వహించి ప్రజల మన్నల్ని పొందాలని మంత్రి ఉద్భోదించారు.

వరదకు గురై పలు విధాలుగా నష్టపోయిన ప్రజలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని, వారికి తగు సలహాలిచ్చి మానసిక ఒత్తిడిని తగ్గించాలని మంత్రి సత్యకుమార్ సూచించారు. ఈ మేరకు కష్టాలకు గురై ఆందోళనతో ఉన్న బాధితులతో ఏ విధంగా మాట్లాడాలి, వారిలో ఒత్తిడిని తగ్గించడానికి ఎటువంటి సలహాలు ఇవ్వాలన్న అంశంపై కూడా మానసిక వైద్య నిపుణులతో సలహాలిప్పించారు. మానసిక ఒత్తిడితో పాటు వచ్చే నిద్రలేమి, అసహనం, అభద్రత వంటి లక్షణాల్ని తగ్గించేందుకు అవసరాల మేరకు తగు మందుల్ని అందించేలా చూడాలని మానసిక వైద్యులు సూచించారు.

ఈ సర్వే సమయంలో వివిధ రకాల వ్యాధుల వ్యాప్తిని అరికట్టడానికి ప్రజలు తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు చేయాలని శిక్షణా శిబిరంలో ప్రసంగించిన మంత్రిత్వ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు కోరారు. వరద బాధిత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని, ఆ మేరకు వైద్య బృందాలు ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలన్నారు.

ఆరోగ్య , కుటుంబ సంక్షేమ కమీషనర్ హరికిరణ్ ఈ సర్వే కోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ను సర్వే బృందాల సభ్యులకు వివరించారు. వరద బాధిత ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖ 181 వైద్య శిబిరాల్ని నిర్వహిస్తోందని, వివిధ వార్డు సచివాలయాల కేంద్రాల పరిధిల్లోని ఆ శిబిరాలకు అవసరాల మేరకు బాధితుల్ని పంపాలని ఆయన కోరారు.సర్వే ఫలితాల మేరకు ఎప్పటికప్పుడు అవసరమైన మందుల్ని అందిస్తామని ఆయన తెలిపారు.

# ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై గవర్నర్ సంతృప్తి

- కొత్తగా కురిసే వర్షాలపై శ్రీకాకుళం నుంచి బాపట్ల వరకు అప్రమత్తం చేశాం
- ఎక్కడా చెరువులు, కాలువలు, డ్రెయిన్లకు గండ్లు పడకుండా చూడాల్సిన అవసరముంది
- వాసర్ ల్యాబ్స్ డేటాతో ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నాం
- ఇప్పటికే 1,10,000 కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశాం
- టెక్నాలజీతో బాధితులకు అండగా నిలుస్తున్నాం
- శానిటైజేషన్‌ను సైతం ఆడిటింగ్ చేసే పరిస్థితికి వచ్చాం.
- మాపై ప్రజలకున్న విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాం
- గత అయిదేళ్లలో డ్రెయిన్లను గాలికొదిలేశారు
- కొందరి స్వార్థపూరిత చర్యల వల్ల ఈరోజు ఎంతోమంది బాధపడాల్సి వస్తోంది
- ఆపరేషన్ బుడమేరుతో విజయవాడకు మళ్లీ ఇలాంటి పరిస్థితి రాకుండా చూస్తాం
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**విజయవాడ,మహానాడు:**
ఉదయం గవర్నర్‌ని కలిసి ప్రస్తుత పరిస్థితిని వివరించాను. వరదకు కారణాలను, ప్రకాశం బ్యారేజీకి గతంలో ఎప్పుడూ రాని నీళ్లు వచ్చిన పరిస్థితిని, పైన అనేక ప్రాజెక్టులు వచ్చినా ఇంత పెద్దఎత్తున ఇన్‌ఫ్లోస్ రావడానికి ప్రధాన కారణం వాతావరణ మార్పులు, క్లౌడ్ బరెస్ట్ కావడాన్ని వివరించడం జరిగింది. ఏ విధంగా బుడమేరుకు గండ్లు పడ్డాయి? ఏ విధంగా కబ్జాలు జరిగాయి? 2 లక్షల 2 వేలు కుటుంబాలు, ఆరులక్షల మంది ప్రజలు ఏవిధంగా ఇబ్బందిపడ్డారు? 8వ రోజు కూడా నీటిలో ఉండే పరిస్థితి ఎందుకు వచ్చింది? ఈ అంశాలన్నింటినీ వారికి వివరించడం జరిగింది.

అదే సమయంలో అధికార యంత్రాంగం మొత్తం రాత్రింబవళ్లు ఎక్కడా ఒక్క నిమిషం కూడా విశ్రాంతి తీసుకోకుండా పునరావాస కార్యక్రమాల్లో ఎలా పాల్గొంటున్నారో వివరించడం జరిగింది. సీనియర్ ఆఫీసర్లు కూడా బురదలో తిరిగి ఉత్తమ సేవలు అందించినట్లు చెప్పడం జరిగింది. వీటిపై గవర్నర్ గారు కూడా పాజిటివ్‌గా స్పందించారు. చాలా బాగా చేస్తున్నారంటూ సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలోనే సాధారణ పరిస్థితులు వస్తాయని తెలపగా.. వారు కూడా ఆశాభావం వ్యక్తం చేశారు.

మళ్లీ డిప్రెషన్ వచ్చింది. దీనివల్ల ఎక్కువ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో టెలీకాన్ఫరెన్స్ తీసుకొని శ్రీకాకుళం నుంచి గుంటూరు, ప్రకాశం, బాపట్ల వరకు అందరినీ అప్రమత్తం చేశాం. ఎక్కడికక్కడ వర్షపాతంపై వారికి సమాచారమిచ్చాం. ఉత్తరాంధ్రలో ఎక్కువగా వర్షంపడే అవకాశముంది. ఏలేరు రిజర్వాయర్‌కు ఏఎస్ఆర్ జిల్లా నుంచి ఎక్కువ నీళ్లు వచ్చే అవకాశముంది.

దానివల్ల పిఠాపురం ప్రాంతంలో ముంపు వచ్చే అవకాశమున్నందున ముందు జాగ్రత్తలు తీసుకోమని చెప్పాం. ఏలేరు సామర్థ్యం 24 టీఎంసీలు కాగా ఇప్పటికే మధ్యాహ్నానికి 21 టీఎంసీలు ఉన్నాయి. ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో ముంపునకు




గురికాకుండా ప్రాజెక్టుకు ఇబ్బంది కాకుండా తగిన చర్యలు తీసుకోమని చెప్పాం.

రాష్ట్రంలో ఎక్కడైనా చెరువులు, కాలువలు, డ్రెయిన్లకు గండ్లు పడకుండా జాగ్రత్తపడాల్సిన అవసరముంది. ఏజెన్సీ ఏరియాలో కొండలపై నుంచి కొండచరియలు విరిగిపడే ప్రమాదమున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోమని చెప్పడం జరిగింది. ఏఎస్ఆర్ జిల్లాలో ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే అవకాశముంది. దానిపైనా అప్రమత్తం చేశాం. ఈ పరిస్థితిలో కావాల్సిన నీరు, ఆహార ధాన్యాలు, ఆహారం తయారీ, వైద్య శిబిరాల ఏర్పాటుపైనా సూచనలిచ్చాం.

కొల్లేరులో నీళ్లు వస్తున్నాయి. ఇవన్నీ డ్రెయిన్ కావాల్సిన అవసరముంది. ఈ నేపథ్యంలో అందరికీ స్పష్టమైన సూచనలిచ్చి అప్రమత్తం చేశాం. ఎక్కడికక్కడ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి.. కలెక్టర్, ఎస్పీ, మిగిలిన అధికారులకు సూచనలిచ్చాం. వాసార్ ల్యాబ్స్‌లో మాకు కొంత డేటా వచ్చింది. ఈ డేటాను కూడా వాడుకోమని స్పష్టంగా చెప్పాం.

విజయవాడలో అల్పాహారాన్ని 3,97,866 మందికి ఇచ్చాం. లంచ్ 4,33,400 మందికి ఇచ్చాం. డిన్నర్ కూడా 4,26,280 మందికి ఇచ్చాం. ఇప్పటివరకు ఎనిమిది రోజుల్లో 97,70,000 ప్యాకెట్లు అందించాం. 94 లక్షల నీటి బాటిళ్లను పంపిణీ చేశాం. పాలు అయితే 28 లక్షల లీటర్లు అందించాం. 41 లక్షల బిస్కట్ ప్యాకెట్లు ఇచ్చాం. 3,33,000 క్యాండిళ్లు ఇచ్చాం. లక్షా 97 వేల అగ్గిపెట్టెలు పంపిణీ చేశాం.

ఈరోజు 62 మెట్రిక్ టన్నులు కూరగాయలు తెచ్చి పంపిణీ చేశాం. మొత్తంమీద 163 టన్నుల మేర కూరగాయలు పంపిణీ చేశాం. మొత్తం 236 మంచినీటి ట్యాంకర్లు పనిచేస్తున్నాయి. 417 ట్రిప్పులు తిరిగాయి. మొత్తంమీద 2,090 ట్రిప్పులతో నీటిని అందించడం జరిగింది.

1200 వాహనాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ

నిత్యావసర సరుకులను 1,200 వాహనాల ద్వారా అందిస్తున్నాం. 2,32,000 కుటుంబాలకు గాను 1,10,000 కుటుంబాలకు అందజేశాం. మిగిలిన కుటుంబాలకు మంగళవారంలోగా పూర్తిచేస్తాం. ఫైర్ ఇంజిన్ల ద్వారా 27 వేల ఇళ్లను శుభ్రపరిచాం. అవసరమైన ప్రతిఒక్కరికీ ఈ సేవలను విస్తరిస్తాం. 7,100 మంది శానిటేషన్ కోసం పనిచేస్తున్నారు. ఎక్కడా ఇసుక, దుమ్ము అనే మాటలేకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది.

రహదారులను రెండుమూడుసార్లు కూడా శుభ్రం చేస్తున్నారు. ఈ చర్యల వల్ల అంటువ్యాధులు రాకుండా చేసే అవకాశం ఉంటుంది. 122 బోట్లు, 37 డ్రోన్లు పనిచేస్తున్నాయి. పారిశుద్ధ్యానికి సంబంధించి ఎంతవరకు మెరుగ్గా చేశారనేదాన్ని డ్రోన్లను ఉపయోగించి విశ్లేషించడం జరుగుతోంది. ప్రతి టీమ్‌నూ జవాబుదారీతనం చేస్తున్నాం. డ్రోన్ల సహాయంతో ఆహార పొట్లాలను కలుషితం అనే మాట లేకుండా సురక్షితంగా ఇచ్చే పరిస్థితికి వచ్చాం.

అదే విధంగా శానిటైజేషన్‌ను ఆడిటింగ్ చేసే పరిస్థితికి వచ్చాం. ఎక్కడికక్కడ తక్కువ ఖర్చుతో స్ప్రేయింగ్ చేస్తున్నాయి. 15 మంది చేసే పని ఒక డ్రోన్ చేయగలుగుతోంది. 870 వాహనాలు ట్రాన్స్‌పోర్టుకు పనిచేస్తున్నాయి. ఉచిత బస్సులు నడుస్తున్నాయి. 8 ఆటోలు కూడా పెట్టాం. 13 జేసీబీలు, 14 క్రేన్లు, లారీలు 171 పనిచేస్తున్నాయి. 29 మంది మరణించగా.. వారికి పరిహారం అందించాం.

## టెక్నాలజీని ఉపయోగించుకుంటూ ముందుకెళ్తున్నాం:

ఈరోజు చాలావరకు నీళ్లు తగ్గాయి. బుడమేరు నుంచి సీపేజ్ ద్వారా 500 క్యూసెక్కుల నీళ్లు వస్తున్నాయి. ఈ నీళ్లకు వర్షంద్వారా వచ్చే నీళ్లు కలుస్తున్నాయి. ఈ నీళ్లన్నీ పోవడానికి ఎంత సమయం పడుతుందనే లెక్కలు వేస్తున్నాం. ఇవన్నీ మంచి ఫలితాలిస్తున్నాయి. ఆరు గంటలకు 0.51 టీఎంసీల నీళ్లు ఇంకా ఇక్కడ ఉన్నాయి. ఇప్పుడురఫ్‌గా 1 మీటరు, అరమీటరు తగ్గింది. ఇకపై వర్షంపడకపోతే రేపు సాయంత్రం నాటికి చాలావరకు నీళ్లు వెళ్లిపోతాయి. మళ్లీ వర్షంపడితే ఆ నీటిని కూడా డ్రెయిన్ చేయాలి.

అన్ని డ్రెయిన్లలోని నీటిని పుష్ చేయడానికి మెకానిజంను ఏర్పాటుచేశాం. ప్రొక్లెయిన్లను తీసుకొచ్చి డ్రెయిన్లలో చెత్తాచెదారాన్నీ తీసేస్తున్నాం. 10, 15 వేల క్యూసెక్కుల నీరుకృష్ణాలోకి పోవడానికి బుడమేరు బండ్‌ను పెంచుతున్నాం. ఈ పనికొనసాగుతోంది. కాలువలు పొంగకుండా ఏం చేయాలో చూస్తున్నాం. దీనిపై దృష్టిపెట్టాం. టెక్నాలజీని పూర్తిగా వాడి.. డేటాను క్షుణ్ణంగా విశ్లేషించి సమస్య రాకుండా ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నాం. ఈ విషయం ప్రజలకు అర్థం కావాలి.

డ్రోన్లు, ఫోన్లు, సీసీటీవీ కెమెరాలను పెద్దఎత్తున వాడు తున్నాం. వర్షం, వరదల వల్ల నష్టపోయిన వాహనాలకు ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఒకవేళ ఇన్సూరెన్స్ లేకపోతే ఏమిచేయాలనేదానిపై ఆలోచి స్తున్నాం. ఇళ్లలోని ఎలక్ట్రానిక్ వాహనాలు రిపేర్ చేయాల్సిన అవసరముంది. దీనికి సంబంధించి ఆయా ఉత్పత్తుల తయారీ కంపెనీలతో మాట్లాడుతున్నాం. ఇళ్లలో పాడైన వస్తువులను తక్కువ ఖర్చుతో రిపేర్ చేయించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం.

చాలా వ్యవస్థీకృతంగా ఈ పనులు చేయడానికి శ్రీకారంచుట్టాం. రేపటిలోగా దీనిపై స్పష్టత వస్తుంది. ఎవరైతే తమ వస్తువులను రిపేర్ చేయించుకోలేరో అలాంటి వారికి ప్రభుత్వమే చేయిస్తే ఎలాఉంటుందో ఆలోచిస్తున్నాం. కష్టకాలంలో ఉన్న ప్రతిఒక్కరినీ ఆదుకోవాలనేది మా ఉద్దేశం.

## మాపై ప్రజల్లో విశ్వాసం ఉంది.. దాన్ని నిలబెట్టుకుంటాం

నష్టాన్ని బేరీజు వేసుకొని ఏ విధంగా ఆర్థిక సహాయం అందించాలో ఎన్యూమరేషన్ చేసి అందిస్తాం. నష్టపోయిన వ్యాపారులకు కూడా ఏ విధంగా సహాయం చేయాలో చూస్తున్నాం. భారత ప్రభుత్వంతో కూడా మాట్లాడుతున్నాం. ప్రతిఒక్కరికీ న్యాయం చేసే దిశగా ముందుకెళ్తున్నాం. ప్రజల్లో ఓ విశ్వాసం ఉంది.

ఆహార నాణ్యత, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, నీటి సరఫరాపై ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకొని ఆ డేటాను విశ్లేషించుకుంటున్నాం. మరోవైపు ప్రభుత్వ పనితీరుపైనా ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నాం. 88 శాతం మంది అధికారులు బ్రహ్మాండంగా పనిచేశారని ప్రశంసించారు. ఇది మంచి పరిణామం. మొత్తంమీద చూస్తే అధికారులకు మంచి రేటింగ్ వచ్చింది.

## గత అయిదేళ్లో డ్రెయిన్లను గాలికొదలేశారు

గత అయిదేళ్లలో ఏ ఒక్క డ్రెయిన్‌నూ పట్టించుకోలేదు. స్టార్మ్ వాటర్ డ్రెయిన్లను సైతం శుభ్రం చేయకుండా నాశనం చేశారు. ఇళ్లలోంచి వచ్చే వ్యర్థ జలాలు పోయే డ్రెయిన్లన్నీకూడా చాలా దారుణంగా ఉన్నాయి. రేపటి నుంచి వాటిని శుభ్రంచేయించాల్సి ఉంది. వరద ప్రాంత ప్రజల కష్టాలను చూస్తే చాలా బాధేస్తోంది. ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండటం, అధికార యంత్రాంగం రాత్రింబవళ్లు నిద్రపోకుండా పనిచేయడం చేస్తోంది. పండగ రోజు కూడా పనిచేశారు.

మళ్లీ విజయవాడలో ఇలాంటి వరదలు పునరావృతం కాకుండా చూసుకుంటాం. బుడమేరు ఆపరేషన్ ప్రారంభ మవుతుంది. భవిష్యత్తులో ఏమాత్రం ఇబ్బంది లేకుండా చేస్తాం. కొంతమంది స్వార్థపరుల కోసం ఇన్ని త్యాగాలను ఇంతమంది ప్రజలు, ప్రభుత్వం చేయాల్సిన అవసరం లేదు. ప్రజల భద్రత కంటే ఈ ప్రభుత్వానికి ఏదీ ముఖ్యం కాదని.. ప్రజల భద్రతకోసం చేయాల్సిందంతా చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | సోమవారం 09, సెప్టెంబర్ 2024

## వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలియజేసిన శేఖర్ కమ్ముల 'కుబేర' టీం



సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, నేషనల్-అవార్డ్-విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల మోస్ట్-వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ కుబేర.

లీడ్ రోల్స్ తో సహా రష్మిక మందన్న పాత్రని పరిచయం చేసిన పోస్టర్లు, గ్లింప్స్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ధనుష్, నాగార్జున కనిపించిన ఆసక్తికరమైన పోస్టర్ ద్వారా యూనిట్ వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ పోస్టర్ ధనుష్, నాగార్జున పోషించిన పాత్రల మధ్య ఉన్న డిఫరెన్స్ చూపిస్తుంది. ధనుష్ పాత్ర మ్యాసీ హెయిర్, గుబురు గడ్డంతో కనిపించగా, నాగార్జున లుక్ మోడరన్ అవుట్ ఫిట్స్ లో స్టయిలీష్ అవతార్ లో కనిపించారు. ఈ పోస్టర్ సినిమా థీం కోర్ ని ప్రజెంట్ చేస్తోంది. ఈ సినిమా నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

## 'గేమ్ ఛేంజర్' సెకండ్ సింగిల్ అప్‌డేట్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్' మీదున్న అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్‌గా నటిస్తోన్న సంగతి తెలిసిందే. 2024 క్రిస్మస్ సందర్భంగా సినిమాను తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నారు. మూవీ నుంచి ఇప్పటికే వదిలిన పోస్టర్స్, 'జరగండి జరగండి..' సాంగ్, వస్తోన్న అప్డేట్లతో గేమ్ ఛేంజర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో వినాయక చవితి సందర్భంగా ఈ మూవీ నుంచి మరో క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సెప్టెంబర్ నెలలో సినిమా నుంచి మరో సాంగ్‌కి సంబంధించిన అప్డేట్ ఇవ్వబోతున్నట్లు మేకర్స్ తెలియజేశారు.

ఇప్పటికే 'గేమ్ చేంజర్' నుంచి తమన్ సంగీత సారథ్యంలో వచ్చిన 'జరగండి జరగండి..' పాట ఎంత సెన్సేషన్ అయ్యిందో అందరికీ తెలిసిందే. తాజాగా వినాయక చవితికి ఇచ్చిన అప్‌డేట్ పోస్టర్, అందులోని న్యూస్ అభిమానులు సహా అందరిలోనూ మరింత ఉత్సాహాన్ని నింపేలా ఉంది. పోస్టర్‌ను గమనిస్తే.. తలకు ఎర్రటి టవల్ చుట్టుకుని స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తున్నారు రామ్ చరణ్. ఆయన బ్యాగ్రౌండ్‌ను గమనిస్తే.. ఉత్సవంలో వేషధారణ చేసుకున్నట్లు ఉండేలా కొందరు ఉన్నారు. అందరూ సంతోషంగా డాన్స్ చేస్తూ కనిపిస్తున్నారు.




## 'మత్తు వదలరా 2' హైలీ ఎంటర్ టైనింగ్ ట్రైలర్

బ్లాక్‌బస్టర్ మత్తు వదలారకు సీక్వెల్ 'మత్తు వదలరా 2' హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. శ్రీ సింహా కోడూరి, సత్య లీడ్ రోల్స్ లో రితేష్ రానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్, టీజర్, ప్రమోషనల్ సాంగ్ ప్రతి ప్రమోషన్ మెటీరియల్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ రోజు రెబల్ స్టార్ ప్రభాస్ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. హెచ్‌ఈ టీమ్‌లో స్పెషల్ ఏజెంట్లుగా పనిచేస్తున్న శ్రీ సింహ, సత్య, వారు పట్టుకున్న కిడ్నాపర్‌ల నుండి డబ్బును గుంజుతుంటారు. అనుకోకుండా జరిగిన ఓ మర్డర్ తో వారి జీవితం మలుపు తిరుగుతుంది. , స్పెషల్ టీం వారిని కోల్డ్ బ్లడెడ్ మర్డర్స్ గా నమ్మి వెంటపడుతుంది. దర్శకుడు రితేష్ రానా సీక్వెల్ కోసం మరొక అద్భుతమైన నేపథ్యాన్ని ఎంచుకున్నాడు, ప్రతి పాత్ర కీ రోల్ ప్లే చేస్తుంది. నెరేటివ్ రేసీ అండ్ క్రేజీగా ఉంటుంది. స్లేవ్ డ్రగ్ కాన్సెప్ట్ యూనిక్ టర్న్ ని యాడ్ చేస్తోంది. ముఖ్యంగా, టీవీ సీరియల్ ఎపిసోడ్‌లు హిలేరియస్‌గా అలరించింది .





## '35-చిన్న కథ కాదు' సక్సెస్ చాలా తృప్తిని ఇచ్చింది: హీరో రానా దగ్గుబాటి

నివేద థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్ లో నటించిన ఫీల్ గుడ్, హోల్సమ్ ఎంటర్‌టైనర్."35-చిన్న కథ కాదు'. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మించిన ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. సెప్టెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా హార్ట్ టచ్చింగ్ ఎమోషన్స్, హోల్సమ్ ఎంటర్ టైన్ తో అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్యూటీఫుల్ బ్లాక్ బస్టర్ హిట్‌అందుకుంది. ఈ సందర్భంగా మూవీ టీం థాంక్స్ మీట్ ని నిర్వహించింది. రానా దగ్గుబాటి మాట్లాడుతూ.. 35-చిన్న కథ కాదు' సక్సెస్ చాలా తృప్తిని ఇచ్చింది. నివేద థామస్ అద్భుతంగా నటించింది. పెర్ఫార్మెన్స్ తో ఆశ్చర్యపరిచి తన భుజాలపై సినిమాని ముందుకు తీసుకెళ్ళింది. తనతో వర్క్ చేయడం హానర్ గా వుంది. సురేష్ ప్రొడక్షన్ పిట్టగోడ ద్వారానే విశ్వదేవ్ లాంచ్ అయ్యాడు. 35లో తన నటన సర్ ప్రైజ్ చేసింది. మంచి కథలు చేయాలనే తపన తనని ఇంకా ముందుకు తీసుకెళుతుంది. మీడియా కి థాంక్ యూ. ఈ సినిమాకి మీరు ఇచ్చిన స్టార్స్ నేనెప్పుడూ చూడలేదు. చాలా సంవత్సరాల తర్వాత కిడ్స్, ఫ్యామిలీస్ ని థియేటర్స్ లో హౌస్ ఫుల్ గా చూడటం చాలా ఆనందంగా వుంది. దర్శకుడు నందు వలనే ఇది సాధ్యమైయింది. తనలోని ప్యూర్ ఎనర్జీ ఈ సినిమాలో కనిపించింది. సినిమాని ఆదరిస్తున్న ఆడియన్స్ అందరికీ థాంక్ యూ. ఈ సక్సెస్ జర్నీ ఇక్కడ నుంచి స్టార్ట్ అవుతుంది. ఇలాంటి మంచి కథలు ఎప్పుడూ మీ ముందుకు తెస్తూనే వుంటాం' అన్నారు.

## 'చంద్రహాస్ "రామ్ నగర్ బన్నీ" ఫస్ట్ లుక్, గ్లింప్స్

ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ హీరోగా నటిస్తున్న సినిమా "రామ్ నగర్ బన్నీ". విస్మయ శ్రీ , రిచా జోషి, అంబికా వాణి, రితూ మంత్ర హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని దివిజ ప్రభాకర్ సమర్పణలో మలయజ ప్రభాకర్, ప్రభాకర్



పొడకండ నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మహత్ (వెలిగొండ శ్రీనివాస్) దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్ లో "రామ్ నగర్ బన్నీ" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

ఈ సినిమా ఫస్ట్ లుక్, గ్లింప్స్ రిలీజ్ గ్రాండ్ ఈవెంట్ హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వరద బాధితుల సహాయార్థం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి తన వంతు ఆర్థిక సహాయాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి అందజేశారు హీరో చంద్రహాస్. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ – ప్రభాకర్ నాకు సుపరిచితులు. ఆయన రామ్ నగర్ బన్నీ సినిమా గురించి చెప్పి నన్ను ఇన్వైట్ చేశారు. ఈ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉంది. చంద్రహాస్ మా అమ్మాయి క్లాస్ మేట్. తెలంగాణలో వరద బాధితులను ఆదుకునేందుకు చంద్రహాస్ తన వంతు సహాయాన్ని అందించడం సంతోషంగా ఉంది. మొదటి సినిమాకు హీరోలు అంతగా ఆకట్టుకోరు. కానీ చంద్రహాస్ బాగున్నాడు. ఫస్ట్ లుక్, గ్లింప్స్ తో ఆకట్టుకున్నాడు. అతన్ని రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నా. అలాగే కుటుంబ సభ్యులు ఆయన ఎలా ఎదగాలని కోరుకుంటున్నారో ఆ స్థాయికి చంద్రహాస్ చేరుకోవాలని బెస్ట్ విశెస్ అందిస్తున్నా అన్నారు.

## మోగ్లీ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విజనరీ ప్రొడ్యూసర్ టిజి విశ్వ ప్రసాద్ వినాయక చతుర్థి శుభ సందర్భంగా ఎక్సయిటింగ్ న్యూ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశారు. తన తొలి చిత్రం కలర్ ఫోటో తో జాతీయ అవార్డును గెలుచుకున్న దర్శకుడు సందీప్ రాజ్, ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో లవ్ స్టోరీ కోసం యంగ్ ట్యాలెంటెడ్ రోషన్ కనకాలతో కలిసి పని చేయబోతున్నారు. యంగ్ నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ సందీప్ రాజ్, ఈ సినిమా కోసం మరోక అద్భుతమైన కథను రెడీ చేశారు. రోషన్ కనకాల, తన పెర్ఫార్మెన్స్, డ్యాన్స్ లతో ప్రశంసలు అందుకున్నారు. మోగ్లీ పేరుతో రాబోతున్న ఈ చిత్రంలో యూనిక్ రోల్ లో కనిపించనున్నారు. రోషన్ కనకాల వెస్ట్ ధరించి, సాలిడ్ ఫిజిక్, దట్టమైన అడవిలో గుర్రంతో పాటు చిరునవ్వుతో కనిపించిన ఫస్ట్ లుక్ పోస్టర్ అదిరిపోయింది. విజువల్‌గా పోస్టర్ కట్టిపడేసింది.



సూపర్‌స్టార్ రజినీకాంత్ హీరోగా భారీ బడ్జెట్ చిత్రాలను రూపొందిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'వేట్టైయాన్'. ఈ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 10న భారీ ఎత్తున విడుదల చేస్తున్నారు. సామాజిక పరమైన సమస్యలను తెలియజేసేలా సినిమాలు చేస్తూ విమర్శకులు ప్రశంసలను అందుకున్న దర్శకుడు టి.జె.జ్ఞానవేల్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ కాంబోలో రాబోతున్న ఈ పాన్ ఇండియ మూవీ ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది. బ్లాక్ బస్టర్ చిత్రాలు 2.0, దర్బార్, లాల్ సలామ్ వంటి చిత్రాల తర్వాత రజినీకాంత్, లైకా ప్రొడక్షన్ష్ కలయికలో రాబోతున్న నాలుగో సినిమా 'వేట్టైయాన్'.

వేట్టైయాన్ ప్రమోషన్స్‌లో వేగం పుంజుకుంది. అందులో భాగంగా ఈ సినిమా నుంచి తొలి పాటను మేకర్స్ విడుదల చేయటానికి సిద్ధమయ్యారు. పేట, దర్బార్, జైలర్ చిత్రాల తర్వాత రజినీకాంత్, రాక్ స్టార్ అనిరుద్ రవిచందర్ కలయికలోనూ రానున్న నాలుగో సినిమా కూడా ఇదే కావటం విశేషం. సూపర్ స్టార్ ఇమేజ్‌కు తగ్గట్టు ఆయన అభిమానులు సహా అందరినీ దృష్టిలో పెట్టుకుని అనిరుధ్ మరోసారి తనదైన పంథాలో బాణీలను అందిస్తున్నారు. ఈ సినిమా నుంచి సెప్టెంబర్ 9న 'మనసిలాయో..' అనే పాటను విడుదల చేస్తున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. ప్రతీ అనౌన్స్‌మెంట్‌కి సినిమాపై భారీ అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి.




Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144